ఆంధ్రజ్యోతి
20
అమరావతి కృష్ణా
శుక్రవారం 11 ఆగస్టు 2017



అబ్బురపడేలా.. అమరావతి

- అమరావతి ఘన చరిత్రకు రైతులే నాంది
- వారే భూమి ఇవ్వకపోతే ఇన్ని సంస్థలు వచ్చేవి కావు
- నమ్మకంతో భూములిచ్చినందుకు ధన్యవాదాలు
- హెల్త్ హబ్‌గా రాజధానిని తీర్చిదిద్దుతాం..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- బీఆర్‌ఎస్ మెడిసిటీకి శంకుస్థాపన

అమరావతి రాజధాని అంతా అబ్బురపడేలా నిర్మితమవుతోందని సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. తుళ్లూరు మండలం దొండపాడులో గురువారం బీఆర్ ఎస్ మెడిసిటీకి ఆయన శంకుస్థాపన చేశారు. బీఆర్ షెట్టి మెడిసిటీ ఏర్పాటు, 13 మెడికల్ కాలేజీలు రాకతో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుందన్నారు.

7

కలెక్టర్ పల్లెబాట



- నెలకు రెండు కంటే ఎక్కువసార్లు అక్కడే నిద్ర
- పంచాయతీ కార్యాలయం, లేదా పాఠశాలల్లో రాత్రి బస
- సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధ్యయనం
- మండల స్థాయి అధికారులు సైతం గ్రామాల బాట
- పక్షం రోజులకు ఒకసారి ఆయా సమస్యలపై జిల్లా అధికారులతో సమావేశం

కలెక్టర్ లక్ష్మీకాంతం ఇక పల్లెబాట పడుతున్నారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండే మారుమూల పల్లెల్లో నెలకు కనీసం రెండు సార్లయినా నిద్రించాలని నిర్ణయించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ భవనం, పాఠశాల, లేదా హాస్టల్‌లోనే ఆయన నిద్రిస్తారు. మరుసటి రోజు ఆ గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారు. ఈ నెల నుంచే పల్లెనిద్రకు శ్రీకారం చుట్టడంతో పాటు మొత్తం జిల్లా యంత్రాంగాన్ని అంతటినీ కూడా గ్రామాల బాట పట్టించాలని నిర్ణయించారు.

8 లో

ఫోన్ కొట్టు మందు పట్టు



గ్రామాల్లో ఫోన్ చేస్తే ఇంటికే మద్యం

- అదనంగా రూ. 10 నుంచి రూ. 20 వసూలు
- బెల్టు షాపుల రద్దు లక్ష్యాన్ని నీరుగారుస్తున్న అక్రమార్కులు
- ఏ మాత్రం తగ్గని మద్యం అమ్మకాలు

పల్లెల్లో బెల్టు షాపులు కనుమరుగైనప్పటికీ ఫోన్ కొట్టు... మందు పట్టు అనే కొత్త విధానం నడుస్తున్నది. ఫోన్ కొడితే చాలు నిమిషాల్లో మద్యం ముంగిటకు వస్తున్నది. గ్రామాల్లో కొద్ది రోజుల నుంచి ఫోన్ ద్వారానే మద్యం సరఫరా అవుతోంది. గతంలో మాదిరిగా కూర్చుని తాగటానికి అవకాశం లేనందున కొంత మంది సీసాకు పది నుంచి ఇరవై రూపాయలు ఎక్కువ తీసుకుంటూ కావల్సిన వారికి క్షణాల్లో మద్యం సరఫరా చేస్తున్నారు. దీంతో బెల్టు షాపులు లేనప్పటికీ మద్యం అమ్మకాలు పెరుగుతున్నాయి తప్పితే ఏమాత్రం తగ్గటం లేదు.

9 లో



మొక్కతో బతుకు

- రోడ్ల వెంట పెంచే మొక్క పరిరక్షణ భారం మహిళలకు అప్పగింత
- వాటిపై వచ్చే ఫలసాయం కూడా వారికే..
- అధిక ఫలసాయం వచ్చే మొక్కల పెంపకానికి ప్రణాళిక

పచ్చదనంతోపాటు గ్రామీణ మహిళల ఉపాధికి ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. రోడ్ల వెంట నాటే మొక్కలను పరిరక్షించి పక్వానికి తెచ్చిన మహిళలకే వాటి ఫలాలు అందేలా చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలోని 970 కిలోమీటర్ల మేర పంచాయతీల్లో రోడ్ల వెంట పండ్ల మొక్కలను నాటి వాటిపై వచ్చే ఫలసాయం పెంచిన మహిళలకే దక్కేలా వెలుగు ప్రాజెక్టు పర్యవేక్షణలో అమలు చేయనున్నారు.

9 లో

చైనా ఫోన్‌లకు దీటుగా కొత్త ఫోన్‌లు





మొగల్రాజపురం : అత్యాధునిక ఫీచర్‌లతో అమెరికన్ కంపెనీలకు దీటుగా తక్కువ ధరలకు వచ్చే ఫోన్‌లేమయినా ఉన్నాయంటే అవి చైనా ఫోన్‌లని అందరికీ తెలిసిందే. కానీ ఇపుడు అదే చైనా ఫోన్‌లకు పోటీగా హాంగ్‌కాంగ్‌కు చెందిన ఇన్‌ఫినిక్స్ అనే కంపెనీ రెండు బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్‌లతో భారతీయ మార్కెట్‌లోకి తెచ్చింది. ఇన్‌ఫినిక్స్ హాట్ ప్రొ, నోట్ 4 మోడల్స్‌తో ఈ ఫోన్‌లు అందుబాటులో ఉన్నాయి.

హాట్ ప్రొ ఫీచర్స్ ఇవి..

హాట్ ప్రొ మోడల్ ధర రూ.7,499 వరకు ఉంది. 5.5 అంగుళాల టచ్ స్క్రీన్, 720 పిక్సల్స్ డిస్‌ప్లే, అండ్రాయడ్ 6.0 మార్ష్‌మల్లో ఆపరేటింగ్ సిస్టం, క్వాడ్‌కోర్ 64 బిట్ 1.3 గిగా హెడ్జ్ మీడియా టెక్ యంపి 6737 సోక్, 3జీబీ ర్యామ్, 16 ఇంటర్నల్ స్టోరేజ్, మైక్రొఎస్‌డీ స్లాట్ ద్వారా 128 జీబీ వరకు స్టోరేజి పెంచే అవకాశం, 13 మెగా పిక్సెల్ రియర్ కేమారా, 5 మెగా పిక్సల్ ఫ్రంట్ కేమారా, 4జీ వోల్ట్ సపోర్టు, 4.1 వర్షన్ బ్లూటూత్, యుఎస్‌బి ఆన్ ద గో సపోర్టు, 4000 మెగాయాంప్ బ్యాటరీ విత్ ఫాస్ట్ చార్జింగ్.

ఇన్‌ఫినిక్స్ నోట్ 4 ఫీచర్స్

హాట్ ప్రొ మోడల్ ధర తొమ్మిది వేల రూపాయల లోపు ఉండొచ్చు. 5.7 అంగుళాల టచ్‌స్క్రీన్, 1080 పిక్సల్స్ డిస్‌ప్లే, ఆండ్రాయడ్ 7.0 నౌగట్ ఆపరేటింగ్ సిస్టం, క్వాడ్‌కోర్ 64 బిట్ 1.3 గిగా హెడ్జ్ మీడియా టెక్ ఎంపి6737 సోక్, 3 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్, మైక్రొఎస్‌డీ స్లాట్ ద్వారా 128 జీబీ వరకు స్టోరేజి పెంచే అవకాశం, 13 మెగా పిక్సెల్ కెమెరా, 8 మెగా పిక్సల్ ఫ్రంట్ కెమెరా, 4జి వోల్ట్ సపోర్టు, 4.1 వర్షన్ బ్లూటూత్, యుఎస్‌బి ఆన్ ద గో సపోర్టు, 4300 మెగా యాంప్ బ్యాటరీ విత్ ఫాస్ట్ చార్జింగ్, డ్యూయల్ సిమ్.


● ఈ రెండు ఫోన్‌లు ఇప్పుడు ఫ్లిప్ కార్టులో ఎక్స్ క్లూజివ్‌గా లభ్యమవుతాయి. కలర్ వేరియంట్స్.. క్వార్జ్ బ్లాక్, మ్యాజిక్ గోల్డ్, బోర్డియాక్స్ రెడ్, మిలాన్ బ్లాక్, చాంపెన్ గోల్డ్, ఐస్ బ్లూ.

స్మార్ట్ ఫోన్‌కే ల్యాండ్ ఫోన్...



మొగల్రాజపురం : స్మార్ట్ ఫోన్‌కే ల్యాండ్ ఫోన్.. అవును మీరు చదివింది నిజమే. ఇపుడు ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్ వాడుతున్నవారే. ఎక్కువగా ఉద్యోగులు, కార్యాలయాల్లో పనులు చేసుకునే వారు కాల్ వచ్చినపుడల్లా స్మార్ట్ ఫోన్‌ను చెవి దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటే ఇబ్బందే. అక్కడి చెమటకు ఫోన్ పాడైపోవచ్చు. ఎక్కువ సేపు మాట్లాడాల్సి వస్తే ఫోన్ రేడియేషన్ తల మీద పడవచ్చు, లేదా చెయ్యి నొప్పిగా అనిపించొచ్చు. కాని ఈ ల్యాండ్ ఫోన్ రిసీవర్‌ను మీ స్మార్ట్ ఫోన్ ఇయర్ ఫోన్ హోల్డర్‌లోకి పిన్ ద్వారా అనుసందానిస్తే ఇక ల్యాండ్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లే కాల్ మాట్డాడుకోవచ్చు. పైన తెలిసిన ఇబ్బందులు ఉండవు. ఇంకో మోడల్‌లో అయితే బేస్ మీద స్మార్ట్ ఫోన్ పెట్టి బ్లూటూత్ అన్ చేయ్యాలి. బేస్‌కు అనుసంధానించి ఉన్న ల్యాండ్ ఫోన్ రిసీవర్‌తో కాల్ మాట్లాడుకోవచ్చు. ఆన్‌లైన్ మార్కెట్‌లో వీటి ధరలు రూ.900 నుంచి ప్రారంభం అవుతున్నాయి. మోడల్‌ను బట్టి ధర ఉంటుంది.

చైర్ లెస్ చైర్స్



మొగల్రాజపురం : కుర్చీలు.. మనకు తెలిసి నాలుగు కాళ్లు ఉంటాయి. కాకపోతే రకరకాల మోడళ్లు ఉంటాయి. వాటిలో వాలు కుర్చీలు, పడక కుర్చీలు, ఆఫీసు కుర్చీలు, హాలులో వాడే కుర్చీలు ఇలా రకరకాలన్నమాట. కానీ వీటికి భిన్నంగా ఇపుడు మార్కెట్‌లోకి కొత్త రకం కుర్చీలు వస్తున్నాయి. వీటికి సంప్రదాయబద్ధంగా ఉండే నాలుగు కాళ్లు ఉండవు. మనిషి కాళ్లతో అంటిపెట్టుకుని ఉంటాయి. అవసరం అయినపుడు ఎక్కడైనా కూర్చోవచ్చు. లేదా అలా నడుచుకుంటూ వెళ్లిపోవచ్చు. కుర్చీలు మోసుకెళ్లాల్సిన పని లేదు.

కార్మికుల కోసం ప్రత్యేకంగా..



స్విట్జర్‌ల్యాండ్‌కు చెందిన బయో ఇన్స్‌పైర్డ్ రోబోటిక్స్ లాబొరేటరీ ఆరోగ్య సమస్యలకు సంబంధించి పరిష్కారాలకు ఉపయోగించే పరికరాల తయారీలో భాగంగా ఒక సరికొత్త పరికరం తయారు చేసింది. దీని పేరు ఎక్సోస్కెలిటన్. స్కెలిటన్ అంటే అస్థిపంజరం. ఎక్సో స్కెలిటన్ అంటే శరీరానికి అతుక్కుని ఉండేది. ప్రపంచంతో చాలా ఫ్యాక్టరీలలో లక్షలాది మంది కార్మికులు ఆయా యంత్రాల వద్ద రోజులో ఎక్కువ మొత్తం సమయం నిలబడే పని చేస్తుంటారు. వారికి వెన్నెముక, కీళ్ల సమస్యలు వస్తాయి. ఈ కీళ్ళ సమస్యలు రాకుండా ఉండాలంటే ఏం చేయలనే దాని మీద ఈ లాబోరేటరీ చేసిన పరిశోధనల ఫలితమే ఈ ఎక్సోస్కెలిటన్. ఈ పరికరాన్ని పని చేసే కార్మికుడి నడుముకు, తొడలకు, మోకాళ్లకింద బెల్ట్‌తో అనుసుంధానిస్తారు. నడుము కింద, మోకాళ్లు, పాదాల వద్ద కీళ్లను ఫ్రీగా వదిలేస్తారు. నిలబడినపుడు మాములుగా ఉంటుంది. కుర్చోవాలనుకున్నపుడు అందుకు వీలుగా పట్టును కలిగి ఉంటాయి.

ఆన్‌లైన్‌లో మరో మోడల్



ప్రఖ్యాత ఆన్‌లైన్ కామర్స్ సంస్థ అమెజాన్‌లో మరో రకం మోడల్ లభిస్తోంది. ఇది కూడా ఇంచు మించు నడుముకు పైన, కింది భాగాల్లో, మోకాలు కింద బెల్ట్‌తో కట్టేయాలి. కూర్చునపుడు పిరుదుల కింద ఉన్న రాడ్డు, ఫ్లాట్ ఫాం మోకాలి కింద వెనుక భాగంలో ఉన్న రాడ్ మీద సిట్టింగ్ అవుతుంది. దీంతో కుర్చునేందుకు అనుకూలంగా మారుతుంది.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 10వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శుక్రవారం జారీ చేస్తారు. సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

వెంకన్న చెరువు త్వరితగతిన పూర్తిచేయండి

అధికారులను ఆదేశించిన కలెక్టర్

నూజివీడు రూరల్: నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలోని వెంకన్న చెరువును త్వరితగతిన పూర్తిచేసి రిజర్వాయర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఇరిగేషన్‌శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం మీర్జాపురం గ్రామంలోని వెంకన్నచెరువును నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య, తహసీల్దార్ డి.వనజాక్షితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులో 1,35,000 క్యూబిక్ మీటర్ల పూడికతీతతో పాటు 9వేలక్యూబిక్‌మీటర్ల మట్టిని చెరువుకట్టకు తీయాలన్నారు. చెరువులోని ఆ ఆక్రమణలపై ఆంధ్రజ్యోతి పలుకథనాలను ప్రచురించిన నేపథ్యంలో చెరువులో ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావుతో ఫోన్‌లో మాట్లాడి ఎప్పటికప్పుడు చెరువులో జరుగుతున్న పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా విజయడైరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు, వెంకన్నచెరువును పూర్తిచేసి అభివృద్ధి చేయటంవల్ల చుట్టుపక్కల 20 గ్రామాలు అభివృద్ధిచెందుతాయని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా నూజివీడు ఆర్డీవో, తహసీల్దార్‌లకు సర్వే త్వరితగతిన పూర్తిచేసి ఇరిగేషన్‌శాఖ అధికారులకు చెరువును అప్పగించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశించారు. జిల్లాలో 2015-16 సంవత్సరానికి సంబంధించి రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీ వచ్చి వెనక్కి వెళ్లిందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళటంతో సంబంధిత వ్యవసాయశాఖ కమిషనర్‌తో మాట్లాడి రెండు, మూడురోజుల్లో ఇన్‌పుట్‌సబ్సిడీని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పి.అనురాధ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో జె.రామారావు, మీర్జాపురం గ్రామసర్పంచ్ కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.



వెంకన్నచెరువు అభివృద్ధిపై కలెక్టర్‌కు వివరిస్తున్న విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు

16,500 యూనిట్‌లకు రూ.123కోట్ల రుణాలు

ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.వి.వి.సత్యనారాయణ



గుడ్లవల్లేరు : జిల్లాలో 16,500 యూనిట్‌లకు రూ. 123 కోట్ల సబ్సిడీ రుణాలు ప్రభుత్వం ఇవ్వనుందని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.వి.వి.సత్యనారాయణ అన్నారు. గురువారం సాయంత్రం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్లు, రుణమంజూరు కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సులో సత్యనారాయణ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలోను యూనిట్ పెట్టిన వారికే రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. పెట్టుబడి పెట్టుకోలేని ఆర్థిక స్థోమతలేనివారే రుణాల కోసం వస్తారని, వారిని బ్యాంకర్లు డిపాజిట్‌లు చేయమని అడిగి ఇబ్బంది పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. రుణం తీసుకుని యూనిట్ పెట్టని లబ్ధిదారునిపై క్రిమినల్ కేసులు, 420 కేసులు పెట్టండని ఆయన సూచించారు. కార్పోరేషన్ రుణాలకు ప్రతి యూనిట్‌కు జియోట్యాగింగ్ నిర్వహిస్తామన్నారు. మొండి ఖాతాల రికవరీకి బ్యాంకర్లతోపాటు మండలస్థాయిలో ప్రత్యేక కమిటీలు భాగస్వామ్యులవుతాయని చెప్పారు. రుణాలు మంజూరు కోసం వచ్చిన దరఖాస్తుల లిస్టును మండల సమన్వయ కమిటీకి, బ్యాంకర్లకు పంపుతామని, ఏయే బ్యాంక్‌లు ఎంతమందికి రుణం ఇవ్వదలుచుకుంటే వారికి 1:1.5 నిష్పత్తిలో లబ్దిదారుల ఎంపిక చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలకు బయోమెట్రిక్ తప్పనిసరిచేశామన్నారు. బ్యాంకర్లు, లబ్దిదారుడు, సమన్వయ కమిటీ సభ్యులు అందరికీ ఇంటర్వ్యూ సమయంలో బయోమెట్రిక్ తీసుకుంటామని, ఇంటర్వ్యూకు రాని వారిని ఎట్టి పరిస్థితులలోను బ్యాంకర్లు, కమిటీలు ఎంపిక చేయవద్దని సూచించారు. 2016-17కు సంబంధించిన రుణాలు తీసుకున్న వాటిని ఇంకా కొన్ని బ్యాంక్‌లు గ్రౌండింగ్ చేయలేదని, వాటిని గ్రౌండింగ్ చేయించాలని ఈడీ విజ్ఞప్తిచేశారు. ఎంపీపీ కొసరాజు విజయభారతి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శాయన పుష్పావతి, ఎంపీడీవో ఎ.వి. రమణ, ఎస్‌బీఐ, కార్పొరేషన్ బ్యాంక్, సిండికేట్‌బ్యాంక్, కేడీసీసీ బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్, ఇండియన్‌బ్యాంక్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆహార నియమాలు పాటించాలి

కలెక్టరేట్ ఉద్యోగుల ఉచిత వైద్యశిబిరంలో కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం-టౌన్ : ఆహార నియమాలు పాటించడం ద్వారా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా అధికారులకు ఆంధ్రా ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆంధ్రా ఆసుపత్రి వైద్యులు అచ్యుత్‌బాబు సహకారంతో జిల్లా అధికారులకు, కలెక్టరేట్ ఉద్యోగులకు బీపీ, షుగర్, రక్తపరీక్షలు, ఈసీజీ, ఎకో, లివర్, కిడ్నీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడు చక్కగా పనులు చేయగలుగుతారన్నారు. పోషకాహారాలు తీసుకోవాలని, మంచి అలవాట్లతో జీవనశైలిని మలచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య సూత్రాలు చెప్పారు. పోషకాహారం తీసుకోవాలన్నారు. యోగ, ప్రాణాయామం వంటి ప్రక్రియలు చేయాలన్నారు. రాత్రిపూట సకాలంలో భోజనం చేయాలన్నారు. స్వీట్లు, ఉప్పు వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో వేణుగోపాలరెడ్డి, జేసీ-2 మార్కండేయులు, డీఎంహెచ్‌వో శాస్త్రి, ఆర్డీవో సాయిబాబు, జడ్పీ సీఈవో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్, ఇతర అధికారులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు.



వైద్యపరీక్షలకు పేర్లు నమోదు చేసుకుంటున్న కలెక్టరేట్ ఉద్యోగులు

రోడ్డు భద్రతపై అవగాహనకు రక్షిత వాహనం

కంచికచర్ల: రోడ్డు భద్రతా నిబంధనలు గురించి వాహన చోదకులకు అవగాహన కల్పించేందుకు స్వర్ణటోల్‌వే సంస్థ ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటు చేసింది. రోడ్డు నిబంధనలు, డ్రైవింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఈ వాహనం ఎలక్ట్రానిక్ బోర్డుపై డిస్‌ప్లే అవుతుంటాయి. యుకే, యుఎస్‌ఏలలో ఇలాంటి రక్షిత వాహనాలు ఉండగా, మనదేశంలో ప్రవేశపెట్టటం ఇదే మొదటిసారి అని స్వర్ణటోల్‌వే సేఫ్టీ మేనేజర్ అంకమరాజు చెప్పారు. జాతీయ రహదారిపై ఏదైనా వాహనం ప్రమాదానికి గురయినపుడు, డ్రైవర్లు ఇంతకు ముందు రాళ్ళు, రప్పలు అడ్డుగా పెట్టేవారు. అది మరొక ప్రమాదానికి దారితీసేది. ఇప్పుడు ప్రమాదం స్థలంలో ఈ రక్షిత వాహనాన్ని ఉంచుతున్నారు. ముఖ్యంగా రాత్రిళ్లు రేడియం వెలుగు కిలోమీటర్ల దూరం వరకు కనపడుతున్నది. రోడ్డు మధ్యలో వాహనం నిలిచిపోయినప్పటికీ దీని వల్ల మరో ప్రమాదం జరగటానికి అస్కారం లేదు. రోడ్డు శుభ్రం చేస్తున్న సమయంలో కూలీలకు వాహనాల నుంచి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఈ రక్షిత వాహనాన్ని ఉంచుతున్నారు. ఈ రక్షిత వాహనం వల్ల చాలా వరకు ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని టోల్‌ప్లాజా అధికారులు చెపుతున్నారు. దీనిని పరిశీలించిన నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా హర్షం వెలిబుచ్చిందని చెప్పారు.



రక్షిత వాహనం

రాత్రిళ్లు రేడియం వెలుగుతో స్పష్టంగా కనిపిస్తున్న రక్షిత వాహనం

ప్రైవేట్ విద్యార్థులు అసూయ పడేలా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు

బాలుర హైస్కూల్‌లో డిజిటల్ క్లాస్ రూంను ప్రారంభించిన విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి

జగ్గయ్యపేట: ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అసూయ పడేలా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నట్టు విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి చెప్పారు. రూ.3.50 లక్షలతో జగ్గయ్యపేట జీవీజే బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూమ్‌ను గురువారం ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఎన్నారై సుబ్బారావు వితరణతో ఈ డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మరో మూడు డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటుకు పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు రావాలని కోరారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన ఎందరో ఉన్నత స్థానాలకు ఎదిగారని వారితో కలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌ల కోసం కావలసిన అధనపు తరగతి గదులకు నిధులు ఇవ్వాలని కోరారు. ఉత్తర ఆమెరికా ప్రత్యేక ప్రతినిధి చెన్నూరి వేంకట సుబ్బారావు మాట్లాడుతూ మరో మూడు డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎ.ఎస్. రామకృష్ణ, కోమటి జయరాం, నందిగామ డీవైఈవో చంద్రకళ, జడ్పీటీసీ రాణి, ఎంపీపీ పార్వతి, కౌన్సిలర్ కె.విజయలక్ష్మి, హెచ్‌ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తర ఆమెరికా ప్రతినిధి, దాత సుబ్బారావును సత్కరిస్తున్న విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి, ఎమ్మెల్యే తాతయ్య తదితరులు

సినిమాలు

చల్లపల్లి: సాగర్: లై, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 13 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 11న

(ఆగస్టు 10వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

రైతు చెంతకే రెవెన్యూ సేవలు

● 'మీ ఇంటికి మీ భూమి' గ్రామసభల్లో అర్జీల వెల్లువ

తలగడదీవిలో 40 అర్జీలు..

తలగడదీవి (నాగాయలంక): మండల పరిధిలోని తలగడదీవి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్.నరసింహారావు మాట్లాడుతూ, భూ సమస్యలను గ్రామసభలో పరిష్కరించుకోవాలని రైతులు, ప్రజలకు సూచించారు. 40 అర్జీలను రైతులు అందజేసినట్లు వీఆర్వో సిహెచ్. పాములు తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు వర్రే రాంబాబు, ఎమ్మార్వై పి.మంజూష, సర్పంచ్ భోగాది పద్మారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టేకుపల్లిలో 115..

టేకుపల్లి (మోపిదేవి): మండలంలోని మెరకనపల్లి పంచాయతీ శివారు టేకుపల్లిలో గురువారం జరిగిన మీఇంటికి మీభూమి సదస్సులో పలు సమస్యలపై 115 అర్జీలు వచ్చాయి. సర్పంచ్ శోభిల సీత అధ్యక్షతన జరిగిన మీ ఇంటికి మీభూమి రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ జే.విమలకుమారి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలు, భూములకు సంబంధించి అడంగల్‌లో పేర్ల మార్పు, పట్టాదారు పాసుపుస్తకాలు, భూముల కొలతల సమస్యలను అర్జీ రూపంలో అందజేయాలన్నారు. వివిధ సమస్యలపై వచ్చిన 115 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఎంపీడీవో జే.స్వర్ణభారతి, ఆర్ఐ పి.శ్రీనివాస్, సర్వేయర్ అప్పారావు పాల్గొన్నారు.

దేవరకోటలో 40..

దేవరకోట (ఘంటసాల): దేవరకోటలో తహసీల్దార్ కె.శివరామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ అందె సూర్యభవాని మాట్లాడుతూ, రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 40 మంది రైతులు అర్జీలను అందించారు. సర్పంచ్ పుట్టి సుమతి, ఎంపీటీసీ సభ్యుడు నలుకుర్తి రవిచంద్ర, వీఆర్వో దగాని గోపి పాల్గొన్నారు.



డీటీ శ్రీధర్‌బాబుకు అర్జీలు అందజేస్తున్న రైతులు

కండిషన్ పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించండి

కోడూరు: కండిషన్ పట్టాలకు (ప్రభుత్వం పేద రైతులకు ఇచ్చిన భూమి పట్టాలు) రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని పలువురు రైతులు మీ ఇంటికి మీభూమి గ్రామసభలో అర్జీలు అందజేశారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభలో కోడూరు 1, 2, 3 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 46 మంది రైతులు భూ సమస్యలను పరిష్కరించాలని అర్జీలు అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ బాబు, ఆర్ఐ నాగవల్లిక, సర్పంచ్ దాసరి విమల, కార్యదర్శి డేగల ఝాన్సీలక్ష్మి, వీఆర్వోలు వేణుగోపాలరావు, కె.వెంకటేశ్వరరావు, ఎం.ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఒరిగేదేమీ లేదు

నాగాయలంక: మీ ఇంటికి మీ భూమి గ్రామసభల వల్ల రైతులకు, ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యమని కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రీరాములు, టి.సూరిబాబులు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. రైతులు పనులు మాని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా వారి సమస్యలు పరిష్కారం కావటం లేదన్నారు. రైతులు భూమి శిస్తు కడుతున్నప్పుడు అడంగల్‌లో వారి పేర్లు ఎందుకు నమోదు చేయరని వారు ప్రశ్నించారు. అడంగల్ సమస్యలను పరిష్కరించకుండా ఏ కార్యక్రమం నిర్వహించినా శుద్ధదండగ అన్నారు. రైతులను మభ్యపెట్టడానికే ప్రభుత్వం ప్రచారానికి ఈ సదస్సులను నిర్వహిస్తుందని ఎద్దేవా చేశారు.

లక్ష్మీపురంలో 15..

లక్ష్మీపురం (చల్లపల్లి): స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు మాట్లాడుతూ, ప్రతి రైతు తన భూ రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో, తహసీల్దార్ కార్యాలయాల్లో సరిచేయించుకోవాలని సూచించారు. రైతు చెంతకు రెవెన్యూ సేవలు తెచ్చిన గ్రామసభను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 15 అర్జీలు అందాయి. వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, తహసీల్దార్ బి.భిక్షారావు, ఎంఈవో వేమూరి మురళీకృష్ణ, డీటీ సతీష్, ఆర్ఐ సౌజన్య కిరణ్మయి, సర్వేయర్ కిషోర్, వీఆర్వోలు గొల్లపూడి రాజేంద్రకుమార్, కిరణ్, కార్యదర్శి పి.సుకుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నాగాయలంక: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగం అభివృద్ధికి యూటీఎఫ్ అవిశ్రాంతంగా కృషి చేస్తుందని సంఘం జిల్లా కార్యదర్శి బి.జి.గోపాలకృష్ణ అన్నారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. యూటీఎఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త డి.ఎస్.ఎస్.భట్టార్ ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో గోపాలకృష్ణ మాట్లాడుతూ, విద్యారంగంలో పెనుమార్పులు తీసుకురావటంలో యూటీఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. మండల అధ్యక్షుడు బి.సాంబశివరావు, వర్రే రాధాకృష్ణ, డి.నవజీవన్, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.సురేష్‌బాబు, డి.నిరీక్షణరావు, రామకృష్ణ, లంకేశ్వరరావు, ఆర్.భాస్కరరావు పాల్గొన్నారు.

గురుకులంలో 408 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): పులిగడ్డ గురుకుల విద్యాలయంలో 408 మంది విద్యార్థులకు గురువారం ఎం.ఆర్ వ్యాక్సిన్లు వేశారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సుధారాణి, రాణితోపాటు హెల్త్ సూపర్‌వైజర్ అరజా సుబ్రహ్మణ్యం, భ్రమరాంబ, నిర్మలకుమారి, రఘు పర్యవేక్షించారు. పీఈటీ జి. వీరకుమార్ పాల్గొన్నారు.

కాగా, పులిగడ్డ శివారు పాతకోట సీబీసీఎన్‌సీ పాఠశాల విద్యార్థులకు తట్టు, పొంగు వ్యాధి నిరోధక టీకాలు గురువారం వేశారు. ప్రధానోపాధ్యాయుడు కె.జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఏఎన్ఎంలు సుధారాణి, రాణి తదితరులు చిన్నారులకు టీకాలు వేశారు.

అర్హులందరికీ రుణాలివ్వండి

నాగాయలంక: అర్హులైన వారందరికీ రుణాలు ఇవ్వాలని ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ బ్యాంకు అధికారులకు సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్‌ల రుణాల మంజూరుకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి ఎంపిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, బ్యాంకుల వారీగా లబ్ధిదారులు జాబితాను తయారు చేయాలని కమిటీ కన్వీనర్, ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్‌కు సూచించారు. ఇంటర్వ్యూ తేదీలను ఈ నెల 16 నుంచి 30లోగా నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించింది. కమిటీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, తుంగల కోటేశ్వరరావు, విశ్వనాథపల్లి భిక్షం, వివిధ బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించండి

మాజేరు(చల్లపల్లి): వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించాలని విజయవాడ రైతుశిక్షణా కేంద్రం ఉపసంచాలకులు జ్యోతిరమణి రైతులకు సూచించారు. మాజేరులో గురువారం వరిసాగు పద్ధతులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విత్తనశుద్ధి, ఎరువులు వేసే విధానం, తాడుతో వరుస నాట్ల పద్ధతి, యంత్రాలతో వరినాటే విధానాలతో కలిగే ప్రయోజనాల గురించి జ్యోతి రమణి వివరించారు. విజయవాడ రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ ఎం.రత్నశ్రీ, ఏవో కె.శ్రీనివాసరావు, మొవ్వ టెక్నికల్ ఏవో వి.ఉషారాణి, ఏఈవో మురారి కల్పన, సొసైటీ కార్యదర్శి చక్రపాణి, ఎంపీఈవోలు సరిత, అనూషలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

చల్లపల్లి : వ్యాపారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై దాడి చంద్రశేఖర్ కోరారు. స్థానిక గీతామందిరంలో గురువారం వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు తమ షాపులు, గోడౌన్‌ల్లో సీసీ కెమెరాలు పెట్టి నిర్వహించాలని సూచించారు. రహదారుల వెంట ఉన్న గోడౌన్‌లు, దుకాణాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు స్వీయ క్రమశిక్షణ పాటించాలని కోరారు. గ్రామ పరిశుభ్రతకు తప్పనిసరిగా చెత్తబుట్టలు నిర్వహించాలన్నారు. త్వరలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో వ్యాపారులు సహకరించాలని కార్యదర్శి బొల్లినేని ప్రసాద్ చెప్పారు. నూజెళ్ల బాబు, వి.హరినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్, వర్తక సంఘ నాయకులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై చంద్రశేఖర్

ప్రతి మొక్కను సంరక్షించాలి

ఘంటసాల: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, అందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆర్డీవో పి.సాయిబాబు పేర్కొన్నారు. రెవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మండల కార్యాలయ ప్రాంగణంలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెట్లను విరివిగా నరకటం వల్ల వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. వీటి నివారణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకుని మొక్కలు సంరక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీఎం శ్రీదేవి మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామాల్లో 22 కిలోమీటర్ల మేర మొక్కలు నాటుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం 5200 మొక్కలను నాటాల్సి ఉందన్నారు. 2100 మొక్కలను అందుబాటులో ఉంచామని, నేటివరకు 1000 మొక్కలు నాటినట్లు ఆమె వివరించారు. జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మీ, ఎంపీపీ అందె సూర్యభవాని, ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్, తహసీల్దార్ కె.శివరామకృష్ణ, గొర్రెపాటి సురేష్ పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఆర్డీవో సాయిబాబు



పప్పుకూరను పరిశీలిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి. కుళ్లిన కూరగాయలు చూపుతూ.. ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్న జయలక్ష్మి

దీనిని భోజనం అంటారా?

● ముద్దముద్దగా అన్నం
● సాంబారు కన్నా పలుచగా పప్పుకూర
● కుళ్లి, పురుగులు పట్టిన కూరగాయలు
● నిర్వాహకులు, ఉపాధ్యాయులపై ఎంపీపీ ఆగ్రహం
● బీసీ బాలుర గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

మోపిదేవి: స్థానిక బీసీ బాలుర గురుకుల పాఠశాలను ఎంపీపీ మోర్ల జయలక్ష్మి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆమె వంటగదిని పరిశీలించి భోజనం తయారీ సమయంలో వార్డెన్ గాని, ఉపాధ్యాయులు ఏ ఒక్కరూ లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో 414 మంది విద్యార్థులుండగా, వారికి మధ్యాహ్న భోజనం తయారు చేసే సమయంలో కనీస పర్యవేక్షణ ఉండాల్సిన బాధ్యత లేదా? అంటూ ఉపాధ్యాయులపై మండిపడ్డారు. మెనూ ప్రకారం బీరకాయ పప్పు వడ్డించాల్సి ఉండగా, అది సాంబారును తలపించేలా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. వంకాయలు కుళ్లిపోయి ఉండటం, కొత్తిమీర ఎండిపోయి పురుగులు ఉండటం గమనించి మీరేమి చేస్తున్నారంటూ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. కుళ్లిపోయి, పురుగులు పట్టిన కూరగాయలనే వండి విద్యార్థులకు వడ్డిస్తున్నారా? అంటూ నిర్వాహకులపై మండిపడ్డారు. అన్నం ముద్దగా ఉండటంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి కుళాయిల వద్ద అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి ఇదేమిటంటూ నిలదీశారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండి విద్యనభ్యసించే చిన్నారులకు ఈ విధమైన భోజనం పెడతారా అంటూ నిలదీశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ హెచ్చరించారు. ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, పీఈటీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు

వెంకటాపురం (మోపిదేవి): అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా పక్కా ఇళ్లు మంజూరు చేయనున్నట్లు గృహనిర్మాణశాఖ ఏఈ భాస్కరరావు చెప్పారు. గురువారం వెంకటాపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ గృహనిర్మాణంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రజాసాధికారిత సర్వేలో ఇళ్లు లేని పేదలను గుర్తించి వారందరికీ రాబోయే రెండు సంవత్సరాల్లో పక్కా ఇళ్లు మంజూరు చేయటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో స్వర్ణభారతి, కార్యదర్శి కె.రామకోటేశ్వరరావు, వీఆర్వో మల్లిక్ పాల్గొన్నారు.

అవనిగడ్డ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా 19న

అవనిగడ్డ రూరల్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 19న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సునీతాశర్మ గురువారం తెలిపారు. టెక్ మహేంద్రా, కార్వే, అపోలో హాస్పటల్స్, వీఆర్ ఎంటర్‌ప్రైజెస్, ఎన్ఎస్.అగర్వాల్, మెట్‌లెస్‌తోపాటు 20 కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాను నిర్వహించి అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని చెప్పారు. ఈ నెల 16,17,18 తేదీల్లో డిగ్రీ కళాశాల, ఎస్‌వీఎల్.క్రాంతి డిగ్రీ కళాశాలల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ పథకాలకు రుణాలు అందజేసే విషయంపై సమీక్షించటం జరుగుతుందని ఆమె చెప్పారు.

ఏడాదికే ధ్వంసం!

- ప్రమాదకరంగా వక్కలగడ్డ దళితవాడ రహదారి
- ఇరువైపులా కుంగిన వైనం
- ట్రాక్టర్ దమ్ము చక్రాలతో మరింత అధ్వానం
- వాహనదారుల ఇక్కట్లు
- పటిష్ఠపరచాలని వినతి

మండలంలోని వక్కలగడ్డ దళితవాడలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో నిర్మించిన తారురోడ్డు ప్రమాదక రంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా కుంగిపోయి అక్కడక్కడా గోతులు పడ్డాయి. గోతులు మరింత పెద్దవై ప్రమాదకరంగా మారక ముందే రోడ్డును పటిష్ఠపరచాలని వాహనదారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

(వక్కలగడ్డ-చల్లపల్లి)

వక్కలగడ్డ దళితవాడలో సబ్‌ప్లాన్ నిధులు రూ.60 లక్షలతో 1300 మీటర్ల మేర తారు రోడ్డు, 150 మీటర్ల మేర సీసీ రహదారిని సుమారు ఏడాది క్రితం నిర్మించారు. 2016 జనవరి 6న శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత కొద్దికాలానికి రహదారి నిర్మాణం పూర్తయింది. గతంలో రబ్బీషు రోడ్డుపై ఇబ్బందులు పడిన ప్రజలు తారురోడ్డు నిర్మించటంతో సంతోషపడ్డారు. అంతా బాగానే ఉన్నప్పటికీ దళితవాడ చివరలో పొలాలకు వెళ్లే మార్గంలో కొద్దిదూరం రహదారి దెబ్బతింది. రోడ్డుకు ఇరువైపులా కుంగిపోయి పల్లంగా మారింది. పలుచోట్ల రంధ్రాలు పడటం, గోతులు పడి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. పొలాలకు వెళ్లేందుకు ట్రాక్టర్లు ఇదే మార్గంలో నడుస్తుంటాయి. దమ్ము చక్రాలు తిరగటంతో రోడ్డు ధ్వంసమైంది. ఈ రహదారిపై వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు, సైక్లిస్టులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువలు ఉండటం వల్ల రోడ్డు కుంగిపోయి ఉంటుందని భావిస్తున్నప్పటికీ ఏడాది కాలానికే దెబ్బతినటంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గోతులు మరింత పెద్దవి కాకముందే రహదారిని పటిష్ఠపరచాలని పలువురు కోరుతున్నారు.



ఇరువైపులా కుంగిపోయిన తారురోడ్డు



రోడ్డు మధ్యలో ఏర్పడిన పెద్ద గొయ్యి

రహదారిని పటిష్ఠపరుస్తాం

రామకృష్ణ, పీఆర్ ఏఈ, చల్లపల్లి



రోడ్డుకు ఇరువైపులా మురుగు కాల్వలు ఉండటంతో రోడ్డు దెబ్బతిన్నది. కాంట్రాక్టర్‌కు సమాచారమందించాం. త్వరలో రహదారిని పటిష్ఠపరిచేందుకు కృషిచేస్తాం.



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడాలి

● టీడీపీ నాగాయలంక గ్రామ కమిటీ సమావేశం

నాగాయలంక: పార్టీ సిద్ధాంతాలకు, నియమావళికి కట్టుబడి అందరూ పనిచేయాలని పలువురు టీడీపీ నేతలు పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో గ్రామ తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు తలశిల శివరామకృష్ణ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన గ్రామ, అనుబంధ కమిటీలు పార్టీ సిద్ధాంతాలకనుగుణంగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. మండవ బాలవర్ధిరావు మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరిగి 2019లో అధికారంలోకి తెచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. చిట్టా శ్రీనివాసరావు, పొన్నంపల్లి చిన్న, జుజ్జువరపు సుమతి, లంకె శ్రీనివాసప్రసాద్, సజ్జా వేణు మాట్లాడారు. తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి తలశిల స్వర్ణలత సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

సరైన వ్యక్తులకే రుణాలు ఇవ్వాలి

చల్లపల్లి: స్థానిక మండల కార్యాలయంలో గురువారం బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మారిన నిబంధనల ప్రకారం వ్యాపారం, కుటీర పరిశ్రమ, వృత్తి ఉపాధి యూనిట్‌లు ఏర్పాటు చేసే వారికే రుణాలు మంజూరు చేయాలన్నారు. సెప్టెంబర్ 15 లోపు సుముఖత పత్రాలు జారీ చేసి, నెలాఖరులోపు కార్పొరేషన్‌కు పంపాలని అన్నారు. అక్టోబర్‌లో రుణాలు గ్రౌండింగ్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. థర్డ్‌పార్టీ ఎంక్వైరీ జరిగే అవకాశం ఉన్నందున సరైన వ్యక్తులకే రుణాలు ఇవ్వాలని సూచించారు.

మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులో జాప్యమెందుకు?

- సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- వాడివేడిగా మండల సమావేశం

కోడూరు: కోడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. గురువారం ఎంపీపీ మాచర్ల భీమయ్య అధ్యక్షతన స్థానిక మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు ఎంపీటీసీ సభ్యులు సమస్యలపై అధికారులను నిలదీశారు. మందపాకల ఎంపీటీసీ సభ్యుడు తాతా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ, మందపాకల శివారు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టి నెలలు గడిచినా..... బిల్లులు ఎందుకు మంజూరు చేయటం లేదని ప్రశ్నించారు. స్పందించిన ఇన్‌చార్జ్ ఎంపీడీవో సునీతాశర్మ.. కార్యదర్శి గౌసియాబేగ్‌ను ఇదే విషయాన్ని అడుగగా, బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింకేజీ కాకపోవటంతో కొందరికి బిల్లులు మంజూరు కాకపోవటం వాస్తవమేనన్నారు. త్వరలో అర్హులైన వారికి బిల్లులు మంజూరు చేస్తానని బదులిచ్చారు. ఐదు వేల మంది జనాభా గల మందపాకలలో ప్రభుత్వ పాఠశాల లేదని సభ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎంఈవో రామదాసు.. ఆ గ్రామంలో ఆర్‌సీఎం పాఠశాల ఉందని, ప్రభుత్వ పాఠశాల మంజూరుకు కొంత సమయం పడుతుందని తెలిపారు.

కోడూరు ఎంపీటీసీ-2 సభ్యుడు బెల్లకొండ కూర్మా కోటేశ్వరరావు మాట్లాడుతూ, జూన్ మొదటివారంలో సాగునీరు విడుదల చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రచారాలు చేసి రైతులను తప్పుదారి పట్టించారన్నారు. నేడు సాగునీరు లేక వెదజల్లిన పంటపొలాలు, నారుమళ్లు పూర్తిగా ఎండిపోయాయని, దీనికి అధికారులు ఏం సమాధానం చెబుతారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇరిగేషన్ ఏఈ రాకపోవటంతో ఎండీవో సునీతాశర్మ.. సమస్యను పరిష్కరించేందుకు ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేస్తామన్నారు. ఎంపీటీసీ-1 బడే వీరబాబు మాట్లాడుతూ చిన్నపాటి వర్షాలకు సైతం రహదారులు బురదకయ్యలుగా మారి నడవటానికి వీల్లేకుండా ఉందని, రహదారుల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కోరారు. ఎంపీపీ మాచర్ల భీమయ్య మాట్లాడుతూ, పంచాయతీలకు అధిక నిధులు మంజూరు కావటంతో రహదారుల అభివృద్ధికి సర్పంచ్‌లు కృషి చేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా 816 గృహాలు మంజూరైనట్లు ఏఈ రామ్ నాయక్ తెలుపగా, జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు.. లబ్ధిదారులకు బిల్లులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. వడ్డెరపాలెం కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మహిళలు ఎండీవో దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను ఉన్నతాధికారులకు విన్నవించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఏపీవో రవికుమార్ మాట్లాడుతూ 2016-17 ఆర్థిక సంవత్సరానికి మండల వ్యాప్తంగా రూ.4,36 కోట్ల ఉపాధి పనులు చేయటం జరిగిందని తెలిపారు. 95 శాతం ఉపాధి కూలీలందరికీ వేతనం అందజేయటం జరిగిందని తెలపగా, మరికొందరికీ బ్యాంక్ అకౌంట్లు, ఆధార్‌కార్డులో లోపాల వల్ల వేతనాలు పడలేదన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ కె.శ్రీధర్‌బాబు, డీసీ ఛైర్మన్ పాలేటి జగన్మోహనరావు, ఎంపీటీసీలు తోట వాణి, దేవనబోయిన కనకదుర్గ, తోట పద్మావతి, వేములపల్లి సునీతారాణి, ఉప్పాల పోతురాజు, సర్పంచ్‌లు దాసరి విమల, గుడిసేవ వెంకటేశ్వరమ్మ, కార్యదర్శులు డేగల ఝాన్సీలక్ష్మి, వై.తాతారావు, వై.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏవో శుభహారిక, ఏఈవో సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్ ఏఈ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు శ్రీరామ్మూర్తి

10 గంటలు కరెంట్ ఇవ్వండి

చల్లపల్లి : నారుమళ్లకు 10 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ రైతు నాయకులు తహసీల్దార్ బి.భిక్షారావుకు గురువారం వినతిపత్రం అందించారు. ఖరీఫ్ సాగు ముమ్మరంగా సాగేందుకు విద్యుత్ ఎంతో అవసరమని, పట్టిసీమ నీరు పూర్తిస్థాయిలో కాలువలకు రాని నేపథ్యంలో మోటార్లతో నీరు తోడేందుకు విద్యుత్ సరఫరాకు కృషి చేయాలని కోరారు. అంతరాయాలు లేకుండా 10 గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలని, 4,5 నెంబర్ల పంటకాలువలకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. వక్కలగడ్డ సొసైటీ అధ్యక్షుడు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జి, అట్లూరి వెంకటేశ్వరరావు, సాయిబాబు, వేమూరి గోవర్ధన్‌రావులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్

పోలీస్ బాస్ కార్యాలయం..

అత్యాధునికం

- పూర్తి హంగులతో రూపుదిద్దుకున్న డీజీపీ కార్యాలయం
- ఈ నెల 16న భవన సముదాయ ప్రారంభం
- భవనాన్ని పరిశీలించిన డీజీపీ నండూరి సాంబశివరావు
- ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో సమాలోచన

మంగళగిరి: రాజధాని ప్రాంతమైన మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలంలో రాష్ట్ర డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనం అధునాతన హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 16వ తేదీన ఈ భవన సముదాయాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్ర పోలీసు బాస్ నండూరి సాంబశివరావు గురువారం భవనాన్ని పరిశీలించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. గుంటూరు అర్బన్ ఎస్పీ విజయరావు భద్రతా పరమైన ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నిరంతర పర్యవేక్షణలో..

సుమారు రూ.40 కోట్ల వ్యయంతో లక్షా పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐదు ఫ్లోర్లతో ఈ భవన సముదాయాన్ని నిర్మించారు. గత ఏడాది అక్టోబరులో హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పోలీసు హెడ్క్వార్టర్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను జరిపించి కేవలం పది నెలల్లో భవన నిర్మాణాలను పూర్తిచేయడం విశేషం. డీజీపీ నండూరి సాంబశివరావు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులను దగ్గరుండి జరిపించారు. సీఐడీ విభాగానికి ప్రాధాన్యం ఇస్తూ సుమారు 40 వేల చదరపు అడుగుల నిర్మాణంలో వున్న గ్రౌండ్ ఫ్లోరు, మొదటి అంతస్తులను ఆ విభాగానికి కేటాయించారు. రెండు, మూడు అంతస్తుల్లో పీ అండ్ ఎల్, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, శిక్షణాధిపతి, శాంతి భద్రతల ఏడీజీ, టెక్నికల్ సర్వీసెస్ తదితర ప్రధాన విభాగాలకు చెందిన అధికారుల కార్యాలయాలు వుంటాయి. ఐదో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీతోపాటు కాన్ఫరెన్సు హాలు, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నారు. భవన నిర్మాణంలో సాంకేతికతకు పెద్దపీట వేశారు. కార్యాలయంలో లిఫ్టు మొదలుకుని ఏ గదిలో ప్రవేశించాలన్నా బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాల్సి వుంటుంది. సిబ్బంది కార్యాలయంలోకి ప్రవేశించాలంటే వేలిముద్ర వేస్తేనే తలుపులు తెరుచుకుంటాయి. ఆఫీసర్ల పేషీల్లో అధికారితోపాటు పేషీ సీసీకి మాత్రమే బయోమెట్రిక్ లాక్ తెరిచే అవకాశం వుంటుంది. అన్నింటి కన్నా పైఅంతస్తులో బుల్లెట్ ప్రూఫ్ అద్దాల గదిలో డీజీపీ కార్యాలయం ఏర్పాటు చేశారు. డీజీపీ పేషీకి ఎదురుగా కాన్ఫరెన్స్ హాలు వుంటుంది. కారిడార్ నుంచి డీజీపీ పేషీ వరకు చక్కటి కొటేషన్లతో పలు డిస్ప్లే బోర్డులు అమర్చారు. అలాగే జాతీయ రహదారి నుంచి ప్రధాన ద్వారం లోపల ఎకరం స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయానికి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు మధ్యలో పూలమొక్కలు, గడ్డితో చక్కని పార్కును తీర్చిదిద్దుతున్నారు. మొత్తంగా రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో సకల సదుపాయలతో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



అధికారులతో మాట్లాడుతున్న డీజీపీ సాంబశివరావు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు


రాజధాని రైతులకు నేడు విల్లాల కేటాయింపు

తుళ్లూరు: రాజధానికి భూములిచ్చిందుకు ప్రతిగా విల్లాలు కోరిన రైతులకు శుక్రవారం తుళ్లూరు సీఆర్‌డీయే కార్యాలయంలో విల్లా ప్లాట్లను కేటాయిస్తున్నట్లు భూవ్యవహారాల డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవరావు ఓ ప్రకటనలో తెలిపారు. లాటరీ ద్వారా విల్లాల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు తుళ్లూరు క్లస్టర్ పరిధిలోని పిచుకలపాలెం, దొండపాడు, తుళ్లూరు గ్రామాల రైతులకు 273 విల్లా ప్లాట్లను, మధ్యాహ్నం 2 గంటలకు రాయపూడి క్లస్టర్ పరిధిలో కొండమరాజుపాలెం, బోరుపాలెం, లింగాయపాలెం, వెలగపూడి, రాయపూడి గ్రామాల రైతులకు 315 విల్లా ప్లాట్లు, సాయంత్రం 4 గంటలకు వెంకటపాలెం క్లస్టర్ పరిధి లోని మందడం, కృష్ణాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మల్కాపురం, వెంకటపాలెం రైతులకు 390 విల్లా ప్లాట్లను లాటరీ ద్వారా కేటాయింపు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల రైతులందరూ పాల్గొనాలని సూచించారు.

అమరావతి కేంద్రంగా మెగా శిల్పారామం

- అరకు కేంద్రంగా కళాగ్రామం
- ప్రతి జిల్లాలో శిల్పారామాలు ఏర్పాటు
- పర్యాటక శాఖ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా

ఆంధ్రజ్యోతి, అమరావతి: అమరావతి వేదికగా ఒక మెగా శిల్పారామం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పర్యాటక శాఖ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. విజయవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన శిల్పారామం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఏపీ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే విధంగా ఉంటుందని తెలిపారు. అరకు కేంద్రంగా కళాగ్రామం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. చేతి వృత్తులు, కళలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శిల్పారామాల నిర్మాణం జరుగుతుందన్నారు. సీఎం ఆకాంక్ష మేరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే అరకులో క్రాఫ్ట్ విలేజ్ నిర్మాణం జరగనుందన్నారు. చేతి వృత్తుల వారు తమ ఉత్పత్తులను, కళాకృతులను నేరుగా విక్రయించుకోగలిగేలా శిల్పారామం పనిచేస్తుందని తెలిపారు. ప్రతి జిల్లాలోనూ ఒక శిల్పారామం అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగానే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖ, తిరుపతి, కడప, పులివెందుల, పుట్టపర్తి, అనంతపురంలో ఆరుచోట్ల శిల్పారామాలు పని చేస్తున్నాయన్నారు. మరోవైపు విజయనగరం, గుంటూరు, కాకినాడలలో శిల్పారామాలు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. శ్రీకాకుళంలో శిల్పారామానికి అవసరమయిన స్థల సేకరణ పూర్తి చేసామని, ఏలూరు, ఒంగోలు, కర్నూలులో స్థలాన్వేషణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ ఎండీ హిమాన్షు శుక్లా, ఇతర ఉన్నతాధికారులు తదితరులుపాల్గొన్నారు.



ఎల్పీఎస్ లేఅవుట్లకు రూ.626.61 కోట్లతో టెండర్లు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని ప్రాంతంలోని జోన్-3 లో చేరి ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్లను అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు రూ.626.61 కోట్ల అంచనాలతో ఏపీసీఆర్డీయే టెండర్లను పిలిచింది. ఈ జోన్‌లో కొంత కొంత చేరి ఉన్న నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి లేఅవుట్లను నిర్దేశిత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ఆసక్తి ఉన్న సంస్థలు వచ్చే నెల 22వ తేదీలోగా తమ బిడ్లను దాఖలు చేయాల్సిందిగా సీఆర్డీయే కోరింది. ఈ నిధులతో పైన పేర్కొన్న ఎల్పీఎస్ లేఅవుట్లలో అత్యాధునిక రహదారులు, మురుగుకాల్వలు, నీటి సరఫరా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పునరుపయోగానికి ఉద్దేశించిన నీరు ఇత్యాది వాటికి సంబంధించిన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. వీటితోపాటు అమరావతి బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్ లో భాగంగా జలవనరులు, పచ్చదనం పెంపొందిస్తారు. ఎంపికైన సంస్థలు ఈ పనులను ఈపీసీ విధానంలో చేయడమే కాకుండా ఆయా మౌలిక వసతులను 7 సంవత్సరాలపాటు నిర్వహించాల్సి ఉంటుంది. కాగా.. గత 2 వారాల్లో జోన్-1, జోన్-2 ల అభివృద్ధి కోసం సీఆర్డీయే రూ.1331.11 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించిన సంగతి విదితమే. తాజాగా.. జోన్-3తో కలిపి ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సీఆర్డీయే మొత్తంమీద రూ.1957.72 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలిచినట్లవుతోంది. ఇదే కోవలో.. రాజధానిలోని మిగిలిన జోన్లలో ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి కోసం కూడా వెంటవెంటనే టెండర్లు పిలిచేందుకు సీఆర్డీయే సిద్ధమవుతోంది.

రాజధాని రోడ్ల సాంకేతికతపై వర్క్‌షాప్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని నిర్మాణంలో భాగంగా వివిధ రకాల నేలలపై వేయాల్సిన రహదారులకు వాడాల్సిన సాంకేతిక పరిజ్ఞానం, సామగ్రిపై సీఆర్డీయే తన ఇంజినీరింగ్ విభాగాధికారులకు సంబంధిత రంగాల నిపుణులతో అవగాహన సదస్సు నిర్వహించింది. విజయవాడలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం ఈ వర్క్‌షాపు జరిగింది. టెర్రాజైం ప్రతినిధి ఆప్టిమల్ సాయిల్ స్టెబిలైజేషన్ ప్రక్రియ గురించి తెలియజేశారు. చక్కెర తయారీ ప్రక్రియలో ఉత్పత్తి అయ్యే మొలాసిస్‌తో తయారు చేసే టెర్రాజైం లిక్విడ్‌ను ఉపయోగించి, జాతీయ రహదారులు, గ్రామాలకు వెళ్లే రోడ్లు, అంతర్గత రహదారులు, పారిశ్రామిక ప్రాంతాలు ఇత్యాది ప్రదేశాల్లో రోడ్లను నిర్మించే విధానాలను ఆయన వివరించారు. స్ట్రాటావెబ్ జియోసిస్టం విధానంలో హెచ్.డి.పి. పాలిథిన్‌తో తయారు చేసిన వెబ్ జియోసెల్స్‌ను జాలీల మాదిరిగా అమర్చి, వాటిపై మట్టి, కంకర, గ్రావెల్, కాంక్రీట్ లేదా ఫ్లైయాష్‌లలో ఏదో ఒక దానిని నింపి, ఆనక చదును చేస్తే రోడ్లు దృఢంగా ఉంటాయని సంబంధిత సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సదస్సులో సీఆర్డీయే ప్రొక్యూర్‌మెంట్ విభాగం అదనపు డైరెక్టర్ టి.ఆంజనేయులు, సీఈ కె.రాజేంద్రప్రసాద్, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.ఆర్.అరవింద్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.వి.ఆర్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అబ్బురపడేలా అమరావతి

- అమరావతి ఘన చరిత్రకు రైతులే నాంది
- వారే భూమి ఇవ్వకపోతే ఇన్ని సంస్థలు వచ్చేవి కావు
- హెల్త్ హబ్‌గా రాజధానిని తీర్చిదిద్దుతాం..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- బీఆర్ఎస్ మెడిసిటీకి శంకుస్థాపన


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులు


సీఎం చంద్రబాబును సత్కరిస్తున్న రాజధాని రైతులు


సీఎం చంద్రబాబును సత్కరిస్తున్న బీఆర్ శెట్టి


నృత్య కళాకారిణులతో సీఎం చంద్రబాబు, బీఆర్ శెట్టి

తుళ్లూరు: అమరావతి రాజధాని అంతా అబ్బురపడేలా నిర్మితమవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రపంచ స్థాయి రాజధానికి నిర్మాణానికి ఇక్కడి రైతులే నాంది పలికారని కొనియాడారు. తుళ్లూరు మండలం దొండపాడులో గురువారం బీఆర్ఎస్ మెడిసిటీకి ఆయన శంకుస్థాపన చేశారు. బీఆర్ షెట్టి మెడిసిటీ ఏర్పాటు, 13 మెడికల్ కాలేజీల రాకతో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుందన్నారు. వచ్చే విజయదశమి నాడు ప్రభుత్వ శాశ్వత్వ భవనాలు నిర్మించటానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఇదంతా రైతులు భూములివ్వడం వల్లే సాధ్యమవుతోందని సీఎం చెప్పారు. షెట్టి మెడికల్ సిటీ ఏర్పాటుతో 400 వైద్య సీట్లు వస్తాయన్నారు. రాజదాని అమరావతిలో ఈ నెల 16న యూరప్‌కు చెందిన ఇండో -యుకె వైద్య విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఏడు నెలల్లో తాత్కాలిక సచివాలయ భవనాలను నిర్మించామన్నారు. రాజధానిలో నాలుగు వేల ఇళ్లను కడుతున్నట్లు, అందుకు రూ.2 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల క్వార్టర్లు , అధికారుల నివాసాలు ఇందులో ఉంటాయన్నారు. రిటన్‌బుల్ ప్లాట్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజధాని మొదటి పౌరులు రైతులేనన్నారు. నైబర్‌వుడ్ కాన్సెప్ట్‌తో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. 27 టౌన్‌షిప్‌లు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ఐదు నుంచి పది నిమిషాల్లో షాపింగ్ మాల్స్, మార్కెట్లకు వెళ్లే విధంగా రోడ్లు ఉంటాయన్నారు. 9 సిటీలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మెట్ట ప్రాంతమైన తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరంలో మరో రెండు, మూడు సంస్థలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నట్లు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ చెప్పగా.. ఆ ప్రాంతంలో మీడియా సిటీ వస్తుందని చంద్రబాబు అన్నారు.

సీఎంకు రాజధాని రైతుల సత్కారం

ముఖ్యమంత్రి చంద్రబాబును రాజధాని రైతులు గజమాలతో సత్కరించారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి తాము అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు, సభ్యులు పరిటాల రవి, గూడూరు శంకరావు, సరిగల రాములు, బొంతా రామారావు పాల్గొన్నారు. దొండపాడు ఎంపీటీసీ మైనేని గిరిజా సోదరుడు మాజీ సర్పంచ్ నెకుదిటి సుబ్బారావు లక్ష్మీప్రసన్న దంపతులు రాజధాని నిర్మాణానికి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఉదయం 12గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం జరిగే ప్రాంతానికి ఆయన రోడ్డు మార్గంలో వచ్చి వెళ్లారు. సంగీత కళాశాల విద్యార్థులు నృత్యాలను ప్రదర్శించగా వారిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, సీఆర్‌డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్, కలెక్టర్ కోన శశిధర్, జేసీ కృతిక శుక్లా, ల్యాండ్స్ డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవులు, మిసెస్ షెట్టీ, మంగళగిరి మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, జెడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, దొండపాడు ఎంపీటీసీ మైనేని గిరిజా, సర్పంచ్ శివయ్య రాజధాని రైతులు, నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు గ్రేట్ లీడర్



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రేట్ లీడర్. అమరావతి అభివృద్ధికి బీఆర్ శెట్టి గ్రూప్ తోడ్పాటునందిస్తుంది. కాలిఫోర్నియా యూనివర్సిటీ, నాసా వారి మెడికల్ నాలెడ్జి సహకారంతో వందెకరాల్లో మెడిసిటీ నిర్మిస్తాం. మెడి సిటీ ఏర్పాటుతో వెయ్యిమందికి ప్రత్యక్షంగా, మూడు వేల మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. మొత్తం రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.600 కోట్లతో వైద్య పరికరాల తయారు చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ తరహాలో రూ.150 కోట్లతో క్వాంటమ్ కంప్యూటర్ ప్రవేశపెడుతున్నాం. రాజధాని అమరావతిలో ఇంటర్‌నేషనల్ బిజినెస్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రూ.250 కోట్లతో నాలెడ్జి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయ్‌మెంట్(కేపీవో)ను ఏర్పాటు చేస్తున్నాం.

- బీఆర్ శెట్టి


సీఎంతో చర్చిస్తున్న శ్రీధర్
సీఎంతో ప్రత్తిపాటి మాటమంతీ
కలెక్టర్ కోనకు సత్కారం
యాంకరింగ్ చేస్తున్న మృదుల
కార్యక్రమంలో పాల్గొన్న నర్సులు

ఏపీ బ్రాండ్.. చంద్రబాబు



నవ్యాంధ్రకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ బ్రాండ్. జాతీయ, అంతర్జాతీయ సంస్థలను రాజధానికి తీసుకొస్తున్నారు. రాజధానిలో ఒక్కో గ్రామం ఒక్కో సిటీని తలపిస్తోంది. మెట్ట ప్రాంతమైన తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరంలో మరో రెండు, మూడు సంస్థలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

- తెనాలి శ్రావణ్‌కుమార్, తాడికొండ ఎమ్మెల్యే

మరో ముందడుగు..



రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన వైద్య సంస్థ ఏర్పాటు కావటం మంచి పరిణామమన్నారు. జాతీయ, అంర్జాతీయ సంస్థలు అమరావతికి రావడంతో రైతుల భూములకు ధరలు పెరిగి వారికి న్యాయం జరుగుతుంది.

- అజయ్‌జైన్, ప్రిన్సిపల్ సెక్రటరీ



రాజీవ్ సద్భావన జ్యోతి యాత్రను స్వాగతిస్తున్న కాంగ్రెస్ నేతలు

నగరానికి చేరిన రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర

● ఏపీసీసీ కార్యాలయం వద్ద స్వాగతించిన కాంగ్రెస్ నేతలు

విజయవాడ సెంట్రల్ : రాజీవ్ గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటించి ఆదర్శంగా తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు చైర్మన్ ఎస్.ఎస్.ప్రకాశం పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ మృతి చెందిన శ్రీపెరంబదూర్ నుంచి ప్రారంభమైన రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర గురువారం ఉదయం నగరానికి చేరుకుంది. గత 26 సంవత్సరాలుగా ఈ యాత్ర సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌కు జ్యోతి యాత్ర చేరుకోగానే ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అన్వర్ హుస్సేన్‌లు ఆహ్వానించి యాత్ర నిర్వహిస్తున్న ప్రకాశంను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ నియోజకవర్గాల వారిగా యాత్ర సాగుతుందని, ఈ నెల 19న ఢిల్లీ చేరుకుంటుందని పేర్కొన్నారు. మీసాల రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ యాత్రను ప్రజలు అన్ని చోట్ల ఆదరిస్తున్నారని తెలిపారు.

ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఏర్పాట్లు

అధికారులకు కలెక్టర్ లక్ష్మీకాంతం సూచనలు

విజయవాడ (సబ్‌కలెక్టరేట్) : భారతీయ వాయు సేనలో ఎయిర్‌మెన్, కమాండర్ ఉద్యోగ నియామకానికి సెప్టెంబర్ 8 నుంచి 13వ తేదీ వరకు నగరంలో నిర్వహించే ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ తొమ్మిదిన విశాఖ, విజయనగరం, నెల్లూరు, యానాం నుంచి వచ్చిన అభ్యర్థుల ఎంపిక, 11వ తేదీన కృష్ణ, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల అభ్యర్థుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే దేహదారుఢ్య పరీక్షలకు, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో జరిగే రాత పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక సమయంలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ యస్వంత్ సింగ్ పంగాల్, డీసీపీ క్రాంతి రాణాటాటా, డీఆర్వో వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవో ఎస్.హరీష్, డీటీసీ మీరా ప్రసాద్, పలు శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

గుడివాడలో జైకా బృందం



జైకా బృందానికి గుడివాడ మ్యాప్ చూపిస్తున్న సిఐ దుర్గారావు

గుడివాడ టౌన్ : జపాన్‌కు చెందిన జైకా ఇంటర్నేషనల్ కో ఆర్డినేషన్ ఏజెన్సీ ప్రతినిధి, సీఆర్డీఏ ప్రతినిధులు గురువారం పట్టణంలో పర్యటించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎం.వి.దుర్గారావు జైకా ప్రతినిధులకు పట్టణ నైసర్గిక స్వరూపం గురించి వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఆర్డీఏ పరిధిలోని మున్సిపాలిటీల్లో ఈ బృందం పర్యటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వీ అసోసియేట్స్ అడ్వైజర్ ఎంవి శర్మ, మేనేజర్ జగదీష్, జైకో ప్రతినిధి టెకోవిచ్ హీరో, అర్బన్ ప్లానర్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ పల్లెబాట

- నెలకు రెండు కంటే ఎక్కువసార్లు అక్కడే నిద్ర
- పంచాయతీ కార్యాలయం, లేదా పాఠశాలల్లో రాత్రి బస
- ఉదయం గ్రామ ప్రజలతో సమావేశం
- సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధ్యయనం
- 500 మంది మండల స్థాయి అధికారులు సైతం గ్రామాల బాట
- 50 మంది ప్రత్యేక అధికారులు ప్రతి గురువారం పల్లెనిద్ర
- ప్రతి వారం ప్రత్యేకాధికారులతో..
- పక్షం రోజులకు ఒకసారి జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : అనేక అంశాలలో జిల్లాను అగ్రపధాన నిలుపుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం 'పల్లెబాట'ను కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలన్న ఉద్దేశ్యంతో.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 970 గ్రామ పంచాయతీల్లో తనతో పాటు అధికారులు కూడా పల్లె బాట పట్టడంతో పాటు, ఆయా గ్రామాలలోని అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నెలలో రెండు సార్లు కలెక్టర్లు పల్లెబాట పట్టాలని నిర్దేశించినప్పటికీ వీలైనన్ని ఎక్కువ రోజులు గ్రామాల బాట పట్టాలని కలెక్టర్ భావిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా స్థానిక సమస్యలను గుర్తించటంతో పాటు, స్వల్ప వ్యవధిలోనే వాటికి పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి పెన్షన్లు, నిత్యావసరాల పంపిణీ, ఉపాధి హామీ పథకం, రెవెన్యూ సమస్యలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, స్వయం సహాయక సంఘాలకు లింకేజీ రుణాలు, గోరుముద్దలు, అన్న అమృత హస్తం ఇలా అన్ని పథకాల అమలు - వాటి ఫలితాల గురించి ఆయా గ్రామాల వారీగా సమీక్ష చేస్తారు. వీటితో పాటు ఆ గ్రామాలలో పాఠశాల, హాస్టల్ , హాస్పిటల్, మౌలిక సదుపాయాల కల్పన ఏ విధంగా ఉన్నదో సమీక్షిస్తారు. గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అంశాలపై కూడా వారితో చర్చిస్తారు. ఈ నెల నుంచి తక్షణం ప్రత్యేకాధికారులను గ్రామాల బాట పట్టిస్తున్నారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారి ఉన్నారు. మొత్తం 50 మంది ప్రత్యేకాధికారులు ఉన్నారు. ప్రతి ప్రత్యేకాధికారి విధిగా గ్రామాలలో ఎలాగూ తిరగాల్సి ఉంటుంది. వారంలో రెండు రోజుల పాటు ఖచ్చితంగా ఎంపిక చేసుకున్న గ్రామాలలో నిద్రించాల్సి ఉంటుంది. ఆ గ్రామ ప్రజలతో సమావేశమై సమస్యలను గుర్తించాల్సి ఉంటుంది. ఈ సమస్యలన్నింటినీ నోట్ చేసుకుని నివేదికలను తయారు చేయాల్సి ఉంటుంది. ప్రత్యేకాధికారులతో ప్రతివారం కలెక్టర్ సమావేశమవుతారు. ఈ సమావేశంలో ముందుగా 50 మంది ప్రత్యేకాధికారుల చేత మాట్లాడించి సమస్యలను నోట్ చేసుకుంటారు. అప్పటికప్పుడు వాటి పరిష్కారం చేపడతారు. కొన్ని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో సమస్యలు ఉంటే వాటిని జిల్లా స్థాయిలో నిర్వహించే సమావేశాలలో చర్చించి పరిష్కరిస్తారు. ప్రతి మండలంలో సగటున 10 మంది జిల్లా అధికారులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది జిల్లా స్థాయి అధికారులున్నారు. వీరంతా విధిగా గ్రామాలకు వెళ్లేందుకు చర్యలు చేపడుతున్నారు. ఒక్కో అధికారి రెండు గ్రామాలలో నిద్రించినా 1000 గ్రామాల బాట పట్టినట్టు అవుతుంది. జిల్లా అధికారుల ఫీడ్‌బ్యాక్‌ను తెలుసుకునేందుకు కలెక్టర్ ప్రతి పదిహేను రోజులకు ఒకసారి అధికారులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ సమావేశం కొనసాగుతుంది. ఈ సమావేశంలో ఆయా గ్రామాల్లో గుర్తించిన సమస్యలన్నింటినీ నూటికి నూరు శాతం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు.

ప్రతి గురువారం రాత్రి బసచేయండి

అధికారులకు కలెక్టర్ సూచన



హాజరైన అధికారులు

మచిలీపట్నం-టౌన్ : జిల్లా అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని, గురువారం రాత్రి ఒక గ్రామంలో బస చేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం సూచించారు. మచిలీపట్నంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి జిల్లా అధికారి గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, వైద్యశాలలు, హాస్టళ్లు, పశు వైద్యశాలలు, పంచాయతీ కార్యాలయాలు సందర్శించి ప్రభుత్వసంక్షేమ పథకాల అమలుపై ఆరా తీయాలన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, నీరు-ప్రగతి, ఉపాధిహామీ, పింఛన్లు, రేషన్‌షాపులు కార్యక్రమాల అమలుపై గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కల్తీలను అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలన్నారు. సెప్టెంబరు ఒకటి నుంచి పలు పథకాల లబ్ధిదారులు రెండు బ్యాంకు అకౌంట్లు ప్రారంభించాలన్నారు. సెప్టెంబరు 16 నుంచి 30 వరకు లబ్ధిదారుల యూనిట్లు గ్రౌండింగ్ చేయించాలన్నారు. దాతలు, ఎన్ఆర్ఐల సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 మార్కండేయులు, ఇన్‌చార్జి డీఆర్వో ఎం వేణుగోపాలరెడ్డి, డీఎంహెచ్‌వో టివిఎస్ఎన్ శాస్త్రి, ఆర్డీవో సాయిబాబు, జడ్పీ సీఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులపై వివక్ష తగదు

● ఆర్‌సీఎం బిషప్ జోసఫ్ రాజారావు



ర్యాలీలో పాల్గొన్న బిషప్ జోసఫ్ రాజారావు, గోవాడ దైవాశీర్వాదం తదితరులు

లబ్బీపేట : దళిత క్రైస్తవులను ఎస్సీలుగా పరిగణించకుండా కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతోందని ఆర్‌సీఎం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. ఆల్ ఇండియా బ్లాక్‌డే కార్యక్రమంలో భాగంగా గురువారం బిషప్ హజరయ్య పాఠశాల నుంచి క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఈ ర్యాలీని కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, కృష్ణా, గోదావరి డయాసిస్ సీఎస్ఐ బిషప్ గోవాడ దైవాశీర్వాదం, కేథలిక్ డయాసిస్ ఎస్సీ, ఎస్టీ బీసీ కమిషనర్ డైరెక్టర్ ఫాదర్ పొలిమెట్ల జాక్సియేలు ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ 1950 ఆగస్టు 10వ తేదీన వెలువడిన రాజ్యాంగ ఉత్తర్వులపై నాటి రాష్ట్రపతి సంతకం చేశారని ఆ ఉత్తర్వు పేజీ 3ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ హరీష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

సెమీ ఫైనల్స్‌కు ఆలిండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూషనల్ బ్యాడ్మింటన్ పోటీలు

లబ్బీపేట స్పోర్ట్స్ : పన్‌టైమ్స్ క్లబ్‌లో జరుగుతున్న ఆలిండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూనల్ బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు గురువారం సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. పురుషుల సింగిల్స్‌లో కౌశిక్ (ఏఏఐ), భాస్కర్ చక్రవర్తి (ఆర్‌బీఐ), ప్రేమ్‌సింగ్ చౌహాన్ (ఎల్‌ఐసి), జశ్వంత్ దండు (ఏఏఐ), మహిళల సింగిల్స్‌లో వరద (ఎల్‌ఐసి), ఆకర్షి కశ్యప్ (ఏఏఐ), రసికరాజ్ (ఆర్‌బీఐ) ఉత్తేజితరావు (ఏఏఐ) సెమిఫైనల్స్‌కు చేరుకున్నారు.

రేపటి నుంచి దుర్గగుడిలో పవిత్రోత్సవాలు

● ఏర్పాట్లు పూర్తి

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శనివారం నుంచి ప్రారంభం కానున్న పవిత్రోత్సవాల ఏర్పాట్లు పూర్తయినాయని ఆలయ అధికారులు తెలిపారు. 12వ తేదీ తెల్లవారు జాము మూడు గంటలకు ఆలయ శుద్ధి, అమ్మవారి ప్రధాన, ఉపాలయ మూర్తులకు స్నపనాభిషేకాలు, అలంకారము ప్రాతఃకాల అర్చన జరుగుతుందని, అనంతరం ఎనిమిది గంటలకు భక్తులకు సర్వదర్శనం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆ రోజు జరిగే ఖడ్గమాల సేవ నిలుపుదల చేసినట్లు తెలియజేశారు. 13వ తేదీ ఉదయం ఐదు గంటలకు దేవతా మూర్తులకు పవిత్రధారణ జరుగుతుందని పేర్కొన్నారు. 14వ తేదీ 8.30 నుంచి 10.30 గంటల వరకు నిత్య హోమములు, మండప పూజలు ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి కలశోద్వాసన కార్యక్రమములు జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

మొక్క బతుకునిస్తుంది

● పేదల జీవితాల్లో వెలుగు రేఖలు ● జిల్లాలో 970 కిలో మీటర్ల నిడివిలో రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం (ఎన్‌రే) ● మొక్కలు నాటిన మహిళకు నెలకు రూ 7 వేల ఆదాయం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

మొక్క బతికితే ఒక పేద కుటుంబానికి బతుకు నిస్తుంది. అది చెట్టై ఫలాలిస్తే ఆ కుటుంబం బతుకు పండుతుంది. జీవ నాధారం దొరుకుతుంది. ఇంటి వద్దే వుండి రెండు కిలో మీటర్ల నిడివిలో మొక్కలు నాటిన వారికి ప్రభుత్వం నెలకు ఏడు వేల రూపాయల ఆదాయం ఇచ్చే పథకం "ఎన్ రే" అమలు చేస్తోంది. ఇదే పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), వెలుగు ప్రాజెక్టుల సంయుక్త ఆధ్వర్యంలో అమలు జరుగుతోంది. ఈ పథకాన్ని గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ నిర్వహించేది. ఇప్పుడు వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

పేదల కోసం ..

పంచాయతీల్లో రోడ్లకిరువైపులా మొక్కలు నాటడం ఈ పథకం లక్ష్యం. పేద కుటుంబాలకే వర్తిస్తుంది. వారికి నెలకు ఇంత చొప్పున ఆదాయం వచ్చే విధంగా చేయడమే దీని లక్ష్యం. పేదరిక నిర్మూలన సంస్థ, వెలుగు ప్రాజెక్టులు దీనిని అమలు చేస్తున్నాయి. ఈ పథకాన్ని "ఎన్ రే" (రేడియేషన్ నిరోధకత) గా పిలుస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపిక

గ్రామాల్లో స్వయం సహాయక గ్రూపుల్లో నిరుపేద కుటుంబాల్లోని మహిళలను ఎంపిక చేస్తారు. వారికి జాతీయ రహదారులు, పంచాయతీ రహదారుల వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని అప్పగిస్తారు. కిలో మీటరు రహదారిలో రెండువైపులా అటు, ఇటు కనీసం 400 మొక్కలు నాటాలి.

మొక్కలు పెరిగి రెట్టింపయ్యాక

మొక్కలు నాటిన మహిళలు వాటిని పరిరక్షించాలి. పాదు లు చేయడం, కలుపు తీయడం, మొక్కలు ఒక తీరులో ఎదగడానికి కావాల్సిన సదుపాయాలు కల్పించడం, నీరు పోయడం వంటివి చేస్తుండాలి. మొక్కల్లో ఫలసాయం వచ్చేవి ఉంటాయి. ఆ మొక్కలను కాపాడుకుంటే వాటిని నాటిన కుటుంబానికి ఆదాయం వస్తుంది.



ఎలా అంటే ఉదాహరణకు జామ మొక్కలు నాటితే అవి పెరిగాక కాయలు కాస్తాయి ఈ కాయలను అక్కడికక్కడైనా, లేదా సమీపంలోని మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించుకోవచ్చు. దీనికి గాను వెలుగు ప్రాజెక్టు అధికారులు పలు సూచనలు చేస్తారు. మొక్కలు నాటి పోషించినందుకు మొదటి సంవత్సరంలో ఎనిమిది నెలల పాటు, రెండో సంవత్సరంలో 12 నెలల పాటు మూడో సంవత్సరంలో 12 నెలల పాటు మొత్తం 32 నెలలకు నెలకు రూ 7025 చెల్లిస్తారు.

చెట్టు హక్కు ఆమెకే

మొక్కలు నాటిన మహిళకు చెట్టు పట్టా ఇస్తారు. దీంతో ఆమెకే చెట్టు పై హక్కు ఉంటుంది. పండిన పండ్లను ఆమె విక్రయించుకోవచ్చు. ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. మొక్కల్లో 70 శాతం వరకు పండ్లు, కాయలు కాచేవి, 30 శాతం నీడనిచ్చేవి నాటాల్సి ఉంటుంది

970 కిలో మీటర్ల నిడివిలో

జిల్లాలో అన్ని పంచాయతీల్లో కలిపి ఈ పథకం కింద మొత్తం 970 కిలో మీటర్ల నిడివిలో మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చెట్లు పెరగడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడడంతో పాటు పేద కుటుంబాల మహిళలకు ఆదాయ వనరుగా మారుతుందని ప్రభుత్వం భావించి ఈ పథకాన్ని అమలు చేస్తోంది.


ఇది మంచి కార్యక్రమం



ఇది మంచి కార్యక్రమం గ్రామీణ నిరుపేద మహిళల చేత మొక్కలు నాటించడం, అవి పెరిగిన తరువాత వారికే ఫలసాయం చెందడం ఎంతో బృహత్తర ప్రణాళిక, ముఖ్యంగా రహదారుల వెంట మొక్కలు నాటడం ఆషామాషీ కాదు. ఇది చాలా బృహత్తర కార్యక్రమం. పేద మహిళలు శ్రద్ధ చూపిస్తే వారికి ఉపాధి సమకూరుతుంది.

రాజగోపాలరావు
(డ్వామా పీడీ)

ఫోన్ కొట్టు మందు పట్టు



● గ్రామాల్లో బెల్ట్ షాపుల రద్దుతో ఫోన్ చేస్తే ఇంటికే మద్యం
● అదనంగా రూ. 10 నుంచి రూ. 20 వసూలు
● లక్ష్యాన్ని నీరుగారుస్తున్న అక్రమార్కులు

పేరుకు మాత్రం గ్రామాల్లో బెల్టుషాపులు నడపడం లేదు. కానీ ఫోన్ కొడితే మద్యం ఇంటివద్దకు చేరుతోంది. ఇలా సరఫరా చేసినందుకు సీసాకు పది నుంచి ఇరవై రూపాయల వరకు ఎక్కువ తీసుకుంటున్నారు. నామ్‌కే వాస్తేగా బెల్ట్‌షాపులు రద్దు చేశామని చెప్పుకుంటున్నారు కానీ పక్కదారిలో మద్యం సరఫరా జరుగుతోంది. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.

కంచికచర్ల : జిల్లాలో పలు గ్రామాల్లో వాస్తవానికి బెల్టు షాపులు నడవటం లేదు. సీఎం ఆదేశాలతో ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతున్నారు. నిర్వాహకులను ముందుగానే తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయించారు. గతంలో గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులుండేవి. మందుతో పాటు గ్లాసులు, నీళ్లు, చిప్స్ ఉండటం వల్ల మందు బాబులు అక్కడే కూర్చొని తాగేవారు. దీనివల్ల పేదల కుటుంబాలు ఛిద్రమవుతున్నాయి. మహిళల విజ్ఞప్తి మేరకు బెల్టు షాపులను ఎత్తివేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు నూరు శాతం పకడ్బందీగా అమలవుతున్నాయి. ఏ గ్రామంలో కూడా బెల్టు షాపులు నడవటం లేదు. కానీ కొంతమంది అడ్డదారిని ఎంచుకుని మద్యం బాటిళ్లను ఇంటికే సరఫరా చేస్తున్నారు. దీనివల్ల మద్యం అమ్మకాల జోరు ఏమాత్రం తగ్గలేదు. బెల్ట్‌షాపులు రద్దు చేయడంతో అమ్మకాలు తగ్గుతాయని భయపడిన దుకాణాల లైసెన్సుదారులే ఆశ్చర్యపోతున్నారు. కొంత మంది బెల్టు షాపుల నిర్వాహకులు తమ పంథా మార్చారు. ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో కావల్సిన మందు అందిస్తున్నారు. ఎంఆర్‌పీకి మంచి పది నుంచి 20 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులకు మద్యం విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని, లైసెన్సులు రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించటంతో లైసెన్సుదారులు, గతంలో మాదిరిగా అమ్మటం లేదు. ఒకటి రెండు సీసాలు తప్పితే ఎక్కువ ఇవ్వటం లేదు. గ్రామాల్లో అమ్ముకునే వాళ్లు, ముఖ్యంగా ఎక్కువ దుకాణాలు ఉన్న నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల పట్టణాలకు వచ్చి మద్యం కొంటున్నారు. వెంటనే మద్యం సీసాలపై ఉండే లేబుల్స్‌ను తొలగిస్తున్నారు. తెలంగాణ సరిహద్దు గ్రామాలకు చెందిన కొంత మంది ఖమ్మం, నల్లగొండ జిల్లాల నుంచి మద్యం తెప్పించుకుంటున్నారు.

కాపు సారా ప్రవేశం?

గ్రామాల్లో బెల్ట్‌షాపులు రద్దు చేయడంతో కాపు సారా వచ్చే పరిస్థితి ఏర్పడుతోందని ఎక్సైజ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. నవోదయం పేరుతో ఎక్సైజ్ అధికారులు సారాను ఎక్కువ భాగం కట్టడి చేశారు. తెలంగాణ జిల్లాల నుంచి సారా సరఫరా కాకుండా చర్యలు తీసుకున్నారు. పలు గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం మందు దొరకకుండా కట్టడి చేయటం వల్ల మరలా గ్రామాల్లో కాపు సారా రంగ ప్రవేశం చేసే ప్రమాదం లేకపోలేదని ఒక అధికారి అభిప్రాయం వ్యక్తం చేశారు.

చక చకా సమస్యల పరిష్కారం

● నూజివీడులో కలెక్టర్ లక్ష్మీకాంతం పర్యటన

నూజివీడు : కలెక్టర్ లక్ష్మీకాంతం గురువారం నూజివీడులో చకచక పర్యటించి పలు సమస్యలకు పరిష్కారం చూపారు. అలాగే ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరుపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముసునూరు మండలంలో టిష్యూ అరటిలో జరిగిన అవకతవకల పై ఆయన ఫోన్‌లో నూజివీడు నుంచే ఉద్యాన శాఖ అధికారితో మాట్లాడి విచారణకు ఆదేశించారు. అలాగే ముసునూరు, నూజివీడు మండలాల్లో అటవీభూముల ఆక్రమణలపై జిల్లా అటవీశాఖాధికారి బెనర్జీతో ఆక్రమణలపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే మీర్జాపురం వెంకన్న చెరువు ఆక్రమణలపై, మీర్జాపురం హైస్కూల్ భూమిని ఆక్రమించి నివాస గృహాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నూజివీడులో పౌరసరఫరాల గిడ్డంగిని తనిఖీ చేస్తుండగా అక్కడ హమాలీలు గిడ్డంగి వద్ద వీధి దీపాలు లేకపోవడంతో తరచూ పాము కాట్లకు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన స్పందించి నూజివీడు పురపాలక కమిషనర్ మల్లికార్జున్‌రావును సాయంత్రంలోగా వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. టెలిగ్రామ్ యాప్‌లో సదరు వీధి దీపాల ఫొటోలను పంపాలన్నారు. అలాగే హమాలీలు గిడ్డంగిలోకి వెళ్లటానికి ఇనుప నిచ్చనలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



పౌర సరఫరాల గిడ్డంగిలోని హమాలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

● 16 నుంచి ప్రారంభం
● ఎంబీవీకేలో తరగతులు

పటమట : రాఘవయ్య పార్కు వద్ద ఉన్న మాకినేని బవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబీవీకే) లో ఈనెల 16 నుంచి అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంబీవీకే కార్యదర్శి పి. మురళీకృష్ణ తెలిపారు. పటమటలంక లోని కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ (అర్థమెటిక్, రీజనింగ్), ఇంగ్లీషు స్కిల్స్ శిక్షణలో 25 సంవత్సరాల అనుభవం వున్న అధ్యాపకులు ఎస్. లెనిన్ బాబు, ఎస్ఎన్ రావు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 16 నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు తరగతులు వుంటాయని పేర్కొన్నారు. వివరాలకు 9963620308 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఎంబీవీకే ఇన్‌చార్జి బి.ఆర్. తులసీరావు, ఆఫీస్ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆర్గనైజర్ ఉదయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల

బందరులో ఏర్పాటు

మచిలీపట్నం-టౌన్ : బందరు ఆంధ్రజాతీయ విద్యా పరిషత్ ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాల ఆంధ్ర జాతీయ కళాశాల భవనాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో సీడ్ టెక్నాలజీలో డిప్లొమో కోర్సును ప్రారంభించనున్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులకు రెండేళ్ల డిప్లొమో కోర్సును ఇక్కడ ప్రారంభిస్తారు. ప్రప్రథమంగా ఫస్ట్ ఇయర్‌లో 40 సీట్లు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.



ఆంధ్ర జాతీయ కళాశాలలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల

ఉద్యోగావకాశాలు లభిస్తాయి

కోపల్లె హనుమంతరావు కోరిక మేరకు ఈ కళాశాల ఏర్పాటు చేస్తున్నాం. ఈ డిప్లొమో చేసిన వారికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ డిప్లొమో పాసయితే అగ్రికల్చరల్ బీఎస్సీ చేసేందుకు వీలవుతుంది.

-కేఎన్‌వీడీ ప్రసాద్, ఈవో



● ఎలక్ట్రానిక్ పరికరాలకు అతుక్కుపోతున్న చిన్నారులు
● ప్రవర్తనలో ఎన్నో మార్పులు ● చిన్న విషయాలకే ఎంతో కోపం
● తోటి పిల్లలతో నిత్యం గొడవలు
● తగ్గుతున్న వ్యాధి నిరోధకశక్తి

నిద్రకు దూరం

పిల్లల్లో పెరుగుతున్న ఆలస్య నిద్ర



టిఫిన్ చేసేటప్పుడు స్మార్ట్‌ఫోన్‌తో ఆట.. భోజనం చేసేటప్పుడు వీడియో గేమ్స్.. పాఠశాల నుంచి ఇంటికి రాగానే కంప్యూటర్‌లో ఆన్‌లైన్ గేమ్స్.. రాత్రి భోజనమయ్యాక టీవీలో షోలు.. పిల్లలున్న ప్రతి ఇంట్లో కనిపించే దృశ్యాలివి. తల్లిదండ్రులను నిత్యం వేధిస్తున్న సమస్యలూ ఇవే. 'ఈ' యుగం వేగంగా అడుగులు వేయడం మొదలయ్యాక పిల్లల్లో ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయి. చాలామంది పిల్లలు గడియారంలో గంటల ముల్లు పన్నెండు దాటిన తర్వాతే నిద్రకు ఉపక్రమిస్తున్నారు. ట్యాబ్‌లు, స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు వారి నిద్రపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇదంతా పిల్లల మానసిక, శారీర ఎదుగులను దెబ్బ తీస్తోంది. జీవనవిధానంలో వస్తున్న మార్పులతో ప్రతి ఇంట్లోనూ రెండు, మూడు సెల్‌ఫోన్లు ఉంటున్నాయి ఇవి కాకుండా కంప్యూటర్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వాడకం సాధారణమైపోయింది. పాఠశాలల నుంచి వచ్చిన వెంటనే బ్యాగ్‌ను ఓ మూలకు విసిరేసి వీటి ముందు వాలిపోతున్నారు. తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేనంతగా వాటిల్లో నిమగ్నమైపోతున్నారు.

ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్ : తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులైతే, ఆ పిల్లల పరిస్థితి మరీదారుణంగా ఉంటున్నది. పిల్లలు ఎక్కువసేపు మేల్కొని ఉండడం, రాత్రి 12 దాటిన తర్వాత నిద్రపోతుండడంతో ఉదయం పాఠశాలలకు సిద్ధం కాలేని పరిస్థితి. పాఠశాలకు వెళ్లడానికి ఉదయం ఆరు గంటలకే నిద్రలేవడం, తర్వాత మళ్లీ కునుకుపాట్లు పడడం పిల్లల్లో ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తోంది.

నిద్రంతా 6 - 7 గంటలే

జ్ఞాపకశక్తిని కోల్పోవడం, చిన్న విషయానికే చికాకు, తోటి పిల్లలతో చిటికిమాటికి గొడవ పడడం... ఇవన్నీ ఇప్పుడు పిల్లల్లో కనిపిస్తున్న లక్షణాలు. దీనికి ప్రధాన కారణం పిల్లలకు సరిపడినంత నిద్ర లేకపోవడమే. వాస్తవానికి పాఠశాలలకు వెళ్లే చిన్నారులకు, కళాశాలలకు వెళ్లే యువకులకు రోజులో ఎనిమిది నుంచి పన్నెండు గంటల నిద్ర ఉండాలి. పెద్ద పిల్లల్లో ఎనిమిది గంటలకు తగ్గకూడదు. మారిన జీవన విధానంలో పిల్లలు ఆరు, ఏడు గంటలకు మించి నిద్రపోవడం లేదు. దీనితో పిల్లల మానసిక ప్రవర్తనలోనే ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయి. వారిలో చికాకు, కోపం పెరుగుతున్నాయి. ఏకాగ్రతను కోల్పోతున్నారు. నిద్రలేమి వల్ల వ్యాధినిరోధకశక్తిని కోల్పోయి ఇన్‌ఫెక్షన్లకు లోనవుతున్నారు. రాత్రి సమయాల్లో సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, వీడియోగేమ్స్ వంటి వాటికి అతుక్కుపోవడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి తగ్గిపోయి నిద్రాభంగం కలుగుతోంది. నిద్ర సక్రమంగా లేకపోతే గుండెజబ్బులు మధుమేహం, మతిమరుపు, రక్తపోటు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పైగా టీవీలు, స్మార్ట్‌ఫోన్ల నుంచి వెలువడే బ్లూరేస్ కళ్లపై ఒత్తిడి పెంచుతాయి. వీటన్నింటి ప్రభావం వల్ల విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరచలేకపోతున్నారన్నది నిపుణుల అభిప్రాయం.



ఈ జాగ్రత్తలు తీసుకుంటే...

- రాత్రి 8.30 - 9 గంటల లోపు నిద్రపోయేలా వాతావరణం ఉంటే పిల్లలు త్వరగా నిద్ర లేస్తారు.
- హోం వర్క్‌ను త్వరగా పూర్తి చేయించి 7.30 - 8 గంటల లోపు రాత్రి భోజనం చేయించాలి.
- అండ్రాయిడ్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు వారిని దూరంగా ఉంచాలి.
- పాఠశాల నుంచి రాగానే మంచి పోషకాలు ఉన్న అల్పాహారం పెట్టాలి. శారీరక శ్రమ కోసం కాసేపు ఆటలు ఆడుకునే విధంగా ప్రోత్సహించాలి. తర్వాత గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించాలి.
- తేలికగ్గా జీర్ణమయ్యే పదార్థాలు రాత్రి భోజనంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మసాలాలు, అధిక కొవ్వు, పంచదార ఎక్కువగా ఉండే పదార్థాలను పెట్టడం వల్ల జీర్ణం త్వరగా కాక పిల్లలు ఇబ్బంది పడతారు.
- మరీ ఉదయమే కాకుండా 8.30 - 9 గంటల తర్వాత మొదలయ్యే పాఠశాలలను ఎంపిక చేసుకుంటే హడావుడిగా పిల్లలు తయారయ్యే బాధ తప్పుతుంది.



ఇత్తడి అనగానే అందరికీ ముందుగా వెనకటి వంటింటి సామాన్లు, భారీ గంగాళాలు, గుండిగలు, డేగిశాలు.... ఇవే గుర్తుకొస్తాయి. ఏడాదికి ఒకసారైనా వాటిని చింతపండుతో రుద్ది మేలిమి బంగారం మాదిరి మెరిసిపోతున్నాయని మురిసి అటక మీదకు ఎక్కించే సంప్రదాయానికి కాలం చెల్లినా ఇత్తడి వాడకం మాత్రం నేటికీ తరిగిపోలేదు. చూడగానే బంగారమేనా అనిపిస్తుంది. కాదని తెలిసినా బంగారం మాదిరి ఉంది కదా అని ముచ్చట పడుతుంటాం. ఎందుకంటే బంగారం మెరుపంటే మనకు ఎంతో మక్కువ. అందుకే ప్రస్తుతం అంతా ఇంటిని పుత్తడి లాంటి ఇత్తడితో అలంకరించి ఆనందిస్తున్నారు. గృహాలంకరణకు వినియోగించే యాంటిక్ ఫర్నిచర్‌లో భాగంగా ఇత్తడిని వాడటం నగరంలో నానాటికీ పెరుగుతోంది. వంటింట్లో చిమ్నీలు, వార్డ్‌రోబ్ పిట్టింగ్‌లు, కట్లరీ సెట్‌లు, జగ్‌లు, ఇతరత్రా వంటింటి సామాగ్రిలోనూ ఇత్తడి హవా కొనసాగుతూనే ఉంది.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్



● గృహాలంకరణలో ఇత్తడి ట్రెండ్
● ఫర్నిచర్ మేకింగ్‌లో పెద్దపీట
● ఆధునికత సంతరించుకున్న సంప్రదాయ ఇత్తడి
● రూపం మార్చుకుని నట్టింట్లోకి వచ్చేసింది



అందంలో కంచు...

ఫర్నిచర్‌కు కొత్తందాలు

నాటి సంప్రదాయ ఇత్తడి ఆధునికతను సంతరించుకుని తలుపులు, కిటికీల నాబ్‌లు, బాత్‌రూమ్ కుళాయిల ఫిట్టింగ్‌ల్లో తళతళలాడుతోంది. బకెట్లు పాతకాలం నాటివే అయినా ఇప్పుడు బాత్‌టబ్‌లు కూడా పుత్తడి లాంటి ఇత్తడితో అలరారుతున్నాయి.

కొత్త ఫర్నిచర్ కూడా ఇత్తడితో మెరుస్తోంది. మంచాలు, సోఫాలు, కార్నర్ స్టాండ్‌లు, టీపాయిలతో పాటు టేకు, రోజ్‌వుడ్... కలప సామగ్రి మీద ఇత్తడి రేకుల్ని అతికించి కొత్తందాలను తీసుకొస్తున్నారు.

గృహాలంకరణకు నవీన సొగసులు

ఇత్తడి రేకులతో చెక్కిన కొమ్మల్నీ ఆకుల్నీ ఎంతో అందంగా చెక్కలో అమర్చి చేసే కళాత్మక తర్‌కాషి ఫర్నిచర్ వాడకం కూడా క్రమంగా పెరుగుతోంది. బాల్కనీలు, లివింగ్‌రూమ్‌ల్లో అలంకరించే మొక్కల కుండీల రూపంలోనూ అందంగా మెరుస్తోంది. నీళ్ల పోసి పూలు అలంకరించే ఇత్తడి ఉర్లిలు సైతం గృహాలంకరణకు కొత్త సొబగుల్ని తీసుకొస్తున్నాయి. క్యాండిల్ హోల్డర్లు, షాండ్లియర్లు, ఫ్లవర్‌వేజ్‌లు, టేబుల్ ల్యాంప్‌లు, అద్దాలు, ఫొటోఫ్రేములు... వంటి అలంకరణ వస్తువులల్లోనూ ఇత్తడి చక్కగా ఒదిగిపోతోంది. కళాత్మక వస్తువులకైతే లెక్కేలేదు. ధ్వనిని పుట్టించే గుణం కారణంగా హారన్‌లు, గంటలతో పాటు కార్నెట్, ట్రంపెట్... వంటి సంగీత పరికరాల తయారీలోనూ ఇత్తడిదే పైచేయి. మన పూజాగదులకూ ఇత్తడి గంటలను అలంకరించే సంప్రదాయం పెరిగింది.

పూజగదిలోనూ ఇత్తడిదే హవా

దేవీదేవతల విగ్రహాల తయారీలో ఇత్తడిని మించిన లోహం లేదనేది తెల్సిందే. అందుకే అలనాటి నుంచి నేటి వరకూ బంగారం, వెండి తరువాత విగ్రహాలను ఎక్కువగా ఇత్తడితోనే తయారుచేస్తుంటారు. దీపపు ప్రమిదలు, పెమ్మెలూ పూజకోసం వాడే పళ్లాలు, కూడా ఎక్కువగా ఇత్తడితోనే తయారుచేస్తారు.

ఇత్తడి కళాఖండాల తయారీలో మనదే అగ్రస్థానం

ఇత్తడి కళాఖండాల తయారీలో ప్రపంచంలో మనదే అగ్రస్థానం. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి, మీర్జాపూర్, మొరాదాబాద్‌లతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని పెంబర్తి కూడా ఇత్తడి వస్తువులకు పేరుగాంచింది. లేపాక్షి, వరంగల్లు, రామప్ప గుడుల్లోని కళాఖండాలన్నీ ఇక్కడ తీర్చిదిద్దుకున్నవే. తిరుపతి సైతం ఇత్తడి కళాఖండాలకు పెట్టింది పేరు. దేశంలోకెల్లా ఇత్తడి కళాఖండాలు ఎగుమతి చేయడంలో మొరాదాబాద్‌ను మించింది లేదు. పర్షియా నుంచి వచ్చిన ముస్లిం కుటుంబాలు తమతో పాటు ఈ కళనీ తీసుకురావడంతోనే అక్కడ ఇత్తడి స్థిరపడిపోయింది. అందుకే దీన్ని బ్రాస్ సిటీగా పిలుస్తారు.

తడవకుండా ఉంటే మెరుపు తగ్గదు

ఇత్తడితో చేసే ఏ వస్తువులు ఏవైనా తడవకుండా ఉంటే కేవలం దుస్తులతో తుడిచినా ఎంచక్కా మెరుస్తుంటాయి. ఒకవేళ కాస్త రంగు తగ్గినట్లు అనిపిస్తే బ్రాసోతో పాలిషింగ్ చేస్తే బంగారం మాదిరి తళతళలాడతాయి. వాడుకునే వస్తువులైతే కాస్త చింతపండో నిమ్మకాయో పెట్టి రుద్దితే ఆ మెరుపే వేరు.



మెరుపుకు కారణమిదే..!

రాగి, వెండి, బంగారం.. వంటి లోహాల మాదిరిగా ఇత్తడి ముడి లోహం కాదు. నేరుగా నేలమాళిగల్లో దొరకదు. రాగి, జింక్‌ల సమ్మేళనమే ఇత్తడి. సాధారణంగా వాడే ఇత్తడిలో 70 శాతం కాపర్‌కు, 30 శాతం జింక్. ఒక శాతం టిన్ కూడా కలిపి తయారుచేస్తుంటారు. జింక్‌కు కిలుము పట్టే గుణం ఉండటం వలన వాడే వస్తువుల్ని అనుసరించి జింక్ శాతాన్ని తగ్గించడం పెంచడం చేస్తుంటారు. 75శాతం కాపర్‌కు 25 శాతం మాత్రమే జింక్ కలిపినప్పుడు వచ్చే ఇత్తడి బంగారం మాదిరి మెరుస్తుందట. అందుకే దీన్ని గిల్టు నగల్లో వాడే నకిలీ బంగారంగానూ ప్రిన్సెస్ మెటల్‌గానూ పిలుస్తుంటారు. జింక్ శాతం పెరిగే కొద్దీ ఇత్తడి నాణ్యత, ధర తగ్గుతుంటుంది. మొత్తమ్మీద ఎంత కాలమైనా చెక్కు చెదరకపోవడం ఇత్తడి ప్రత్యేకత.

పాత వాటిని కరిగించి కొత్తవి తయారుచేసుకోగలగడం ఇత్తడితో మరో సౌలభ్యం. అందుకే మరి తరాలు గడిచినా తరగని బంగారం ఇత్తడి సింగారం.









బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక నేడు

విజయవాడ: జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపికలు శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి ఎం.వి.సత్యప్రసాద్ తెలిపారు. నిడమానూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉదయం 11 గంటల నుంచి జరుగుతాయని, ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్ కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన జట్లు ఈ నెల 18 నుంచి 20 వరకు కడప జిల్లాలోని జమ్మలమడుగులో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటాయని తెలిపారు.

మేము సైతం..

స్వచ్ఛ చల్లపల్లిలో చీపుర్లు పట్టి చిన్నారుల శ్రమదానం



1000 రోజులు పూర్తిచేసుకుని స్ఫూర్తివంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం ఎందరిలోనో స్ఫూర్తిని ప్రజ్వలింపచేస్తోంది. ఆనంద ఆదివారం ద్వారా కళాశాల విద్యార్థులు సేవలందిస్తుండగా, చిన్నారులు మేము సైతం.. అంటూ చీపుర్లు చేతబట్టుకుని శ్రమ దానం చేస్తున్న తీరు స్వచ్ఛ స్ఫూర్తిని తెలియజేస్తోంది. గురువారం విజయవాడరోడ్డులోని అపార్ట్‌మెంట్‌ల వద్ద స్వచ్ఛ కార్యకర్తలు సేవలందించారు. రహదారులు ఊడ్చి శుభ్రపరచటం, మురుగుకాల్వల పూడికతీయటం, జంగిల్ క్లియరెన్స్ చేపట్టడం చేశారు. ఇద్దరు చిన్నారులు చీపుర్లు చేతబట్టి రోడ్లు ఊడ్చి శుభ్రపరిచారు. స్వచ్ఛ రథసారధులు డాక్టర్ డిఆర్‌కె.ప్రసాద్..డాక్టర్ పద్మావతి దంపతులు వారిని అభినందించారు. **-చల్లపల్లి**

వాలీబాల్ టోర్నమెంట్ నేటి నుంచి

విజయవాడ: రైల్వే స్టేడియంలో ఈ నెల 11 నుంచి 15 వరకు జరగనున్న 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు చీఫ్ స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు తెలిపారు. విజయవాడ డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ చాంపియన్ షిప్‌లో 14 జట్లు పాల్గొననున్నాయని, ఆయా జట్లలో జాతీయస్థాయి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే ఈ చాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ, ముగింపు వేడుకల్లో రైల్వేశాఖ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

చిత్రలేఖనం, పాటల పోటీలు 24న

విజయవాడ: శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి షష్ట్యబ్ధి వికాస తరంగిణి రజతోత్సవ వేడుకల సందర్భంగా శ్రీభగవద్గీత 7వ అధ్యాయం శ్రీరామానుజ చరిత్రకు సంబంధించిన చిత్రలేఖనం, పాటల పోటీలను స్కూల్ మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నామని వికాసతరంగణి సభ్యురాలు వెంకట్రావమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న స్కూల్ స్థాయి పోటీలు, 28న మండల స్థాయి, సెప్టెంబర్ 1వ తేదీన జిల్లాస్థాయి పాటల పోటీలు జరుగుతాయన్నారు. నగర, జిల్లాస్థాయి పోటీలు ముత్యాలంపాడులోని శ్రీకోదండరామాలయంలో, మండలస్థాయి పోటీలు మండల ముఖ్య కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్కూల్ స్థాయి పోటీల్లో విజేతలు మండలస్థాయి పోటీలకు, అందులో విజేతలు జిల్లాస్థాయి పోటీలకు అర్హత పొందుతారని పేర్కొన్నారు. వివరాలకు 9908922721, 7893905388 నంబర్లను సంప్రదించాలన్నారు.

నాణ్యమైన విద్యనందించండి

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన డీఎల్‌పీవో

కోడూరు: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని డీఎల్‌పీవో జె.సత్యనారాయణ సూచించారు. స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉల్లిపాలెం, హంసలదీవి, కోడూరు గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పాఠశాలల్లో రికార్డులు, మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఆయన వెంట కార్యదర్శి వై.సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

విస్తరణ నుంచి పవిత్ర స్థలాలను

మినహాయించండి

ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ డిమాండ్

విజయవాడ సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ముస్లిం మైనారిటీల మనోభావాలను గౌరవించాలని, మతపరమైన పవిత్ర స్థలాలను రోడ్డు విస్తరణ నుంచి మినహాయింపు ఇవ్వాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నేతలు డిమాండ్ చేశారు. గురువారం గవర్నర్‌పేటలోని స్వర్ణ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఫ్రంట్ అధ్యక్షుడు హబీబుర్ రెహ్మాన్, ఫ్రంట్ నేతలు అబ్దుల్ మతీన్, డాక్టర్ ఎం.ఏ. రహమాన్‌లు మాట్లాడుతూ, మసీదులు, దర్గాలు, ఖబరస్తానులు, చర్చిలు, దేవాలయాలను రోడ్డు విస్తరణ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. విజయవాడ-బందరు రోడ్డు విస్తరణ పనుల్లో బాగంగా ఈడుపుగల్లు వద్ద మసీదును కూల్చివేయడాన్ని ఫ్రంట్ నేతలు తీవ్రంగా ఖండించారు. అధికారులు చేస్తున్న తప్పిదాల వల్ల ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి చెడ్డపేరు వస్తోందని, ఈ విషయంలో చంద్రబాబు జోక్యం చేసుకుని కూల్చివేసిన చోటనే మసీదులు పునర్నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈడుపుగల్లులోని మసీదు ను కూల్చిన అధికారులపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణ నుంచి పవిత్ర స్థలాలను మినహాయింపు ఇవ్వాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నేతలు ఎండీ దావూద్, ఎండీ ముక్తర్‌ఆలీ, వజీద్, షబీర్, మస్తాన్ షరీఫ్, ఫజులుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యా సంస్థల బంద్ సందర్భంగా శారద కళాశాల నుంచి విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

ముందస్తుగానే సెలవు ప్రకటించిన ప్రైవేట్ స్కూళ్లు

విజయవాడ సెంట్రల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం పలు విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌వో విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బెజవాడలో అన్ని విద్యాసంస్థలు మూతపడ్డాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను ఆపాలని, ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలను, స్కాలర్‌షిప్‌లను పెంచాలని సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని శారద కళాశాల వద్ద నుంచి భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఏ. రవిచంద్రలు మాట్లాడుతూ, ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలలను, సంక్షేమ హాస్టల్స్‌ను ప్రభుత్వం రద్దుల జాబితాలో చేర్చిందన్నారు.

మున్సిపల్ స్కూళ్లలో అర్ధంతరంగా తెలుగు మీడియం ఎత్తివేసి పిల్లల్ని బలవంతంగా ఇంగ్లీషు మీడియం తరగతులకు తరలించడం దారుణమన్నారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకే విద్యార్థి లోకం సంఘటితంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. పీడీఎస్‌వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్. రామకృష్ణ, ఏఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు చరణ్, తేజ, ఎస్ఎఫ్ఐ నేతలు కోటి, సుమంత్, దివ్య, ఎన్. అవినాష్, అరవింద్, రాజేష్ పాల్గొన్నారు.

లంకమ్మకు చద్ది నైవేద్యాలు

అవనిగడ్డ: సర్వోపద్రవ శాంతికి విశ్వ శ్రేయస్సుకు స్థానిక లంకమ్మ దేవాలయంలో మూడు పర్యాయాలు అమ్మవారికి చద్ది నైవేద్యాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో కె.వి.గోపాలరావు, చైర్మన్ యాసం శ్రీరాములు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం అమ్మకు చద్ది నైవేద్యా లను భక్తులు సమర్పించారు. ఈ నెల 13, తిరిగి 17న చద్ది నైవేద్యాలను సమర్పించేం దుకు కార్యక్రమాలను రూపొందించారు.



అమ్మకు చద్ది నైవేద్యాలు సమర్పిస్తున్న ఈవో గోపాలరావు, ఆలయ చైర్మన్ శ్రీరాములు

111 పర్యాయాలు పొర్లుదండాలు

స్థానిక మూడో వార్డుకు చెందిన పేర్ల నాంచారమ్మ 111 పర్యాయాలు పొర్లుదండాలు పెట్టారు. గత కొంతకాలంగా ఆమెకు ఆరోగ్యం సరిగా లేకపోవటంతో అమ్మవారికి మొక్కుకున్నారు. గురువారం ఆలయం చుట్టూ 111 పర్యాయాలు పొర్లుదండాలు పెడుతూ మొక్కుబడి తీర్చుకున్నారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు ‘మేసా ఎలిఫెంట్ క్యాంప్’. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో ‘మేసా ఎలిఫెంట్ క్యాంప్’ అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే ‘మేసా ఎలిఫెంట్ క్యాంప్’ ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. ‘చూచార్ట్ కల్మపిజిత్’ అనే పర్యావరణవేత్త ‘మేసా ఎలిఫెంట్ క్యాంప్’ను స్థాపించాడు.



‘మావటి’ కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది ‘మావటి’కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే ‘మేసా క్యాంప్’లో నేర్పించే ‘బేసిక్ మాహౌట్ కోర్సు’లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ ‘ఆర్ట్’ రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ ‘ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ’ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

పదాలు గుర్తించండి



L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు
జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

ఇకపై మీ ఇళ్లు భద్రం

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం

- మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి
- ఊరెళుతున్నప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వండి
- లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంతో నిరంతర నిఘా
- ప్రయోగాత్మకంగా ఏడు పట్టణాల్లో అమలు

మచిలీపట్నం: ఇంటికి తాళం వేసి ఊరెళుతున్నారా..! దొంగలు పడతారేమోననే భయం మిమ్మల్ని వెంటాడుతోందా? ఇకపై అలాంటి భయానికి ఫుల్‌స్టాప్ పెట్టండి. ఊరెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వండి. మీ ఇళ్లు భద్రంగా ఉంటాయి. దొంగల నుంచి రక్షణ కల్పిస్తారు. ఇందు కోసం లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) పనిచేయనుంది. దీనిని ప్రయోగాత్మకంగా ఏడు మునిసిపాలిటీలలో అమలు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి గురువారం విడుదల చేశారు. జిల్లా పోలీసు శాఖ నూతన టెక్నాలజీని అధికంగా వినియోగిస్తోంది. నేరాలను అరికట్టేందుకు ఇప్పటికే ప్రజల్ని భాగస్వామ్యం చేస్తూ సోషల్ మీడియాను ఉపయోగిస్తుండగా, తాజాగా ఇళ్లల్లో జరిగే దొంగతనాలపై దృష్టి సారించారు. నేరాల అదుపు కోసం వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌ల వివరాలు జిల్లా పోలీసుశాఖ అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇళ్లల్లో జరిగే దొంగతనాలను అరికట్టేందుకు ఇప్పుడు సరికొత్త ప్రయోగాన్ని అమలులోకి తెచ్చారు. ఎస్పీ త్రిపాఠి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఇల్లు వదిలి ఊర్లు, యాత్రలకు వెళ్లే వారు ఎల్‌హెచ్‌ఎంఎస్ ద్వారా తమ ఇళ్లకు రక్షణ పొందవచ్చు. తాళాలు వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానాన్ని ప్రయోగాత్మకంగా తొలిసారిగా జిల్లాలోని మచిలీపట్నం, పెడన, గుడివాడ, నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు, తిరువూరు, మునిసిపాలిటీలలో అమలు చేయనున్నారు. ఈ యాప్‌ను చోరీల నివారణకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం APPOL-I-CE పేరిట APPను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో ఉచితంగా లభిస్తుంది. ఈ సేవలు కావాల్సిన వారు తమ పేరు, మొబైల్ నెంబరు, చిరునామా వివరాలను తొలుత రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నమోదు ప్రక్రియ మొబైల్ అప్లికేషన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్టర్ అనంతరం నమోదు సంఖ్య సంబంధిత చిరునామా గల వారికి కేటాయింపు జరుగుతుంది. అలాంటి వారు ఇల్లు వదిలి వెళ్లాల్సి వచ్చినప్పుడు సంబంధిత యాప్‌లో ముందస్తు సమాచారాన్ని పోలీసులకు తెలపాల్సి ఉంటుంది. ఎన్ని రోజుల పాటు ఇంట్లో ఉండరో దానిలో పేర్కొనాల్సి ఉంటుంది. అనంతరం ఆయా ఇళ్లకు పోలీసు సిబ్బంది వెళ్లి వైర్‌లెస్ మోషన్ కెమెరా, మోడెం (వైఫై) ఏర్పాటు చేస్తారు. అప్పటి నుంచి మీ ఇల్లు పోలీసు నిఘాలో ఉంటుంది. కెమెరాలను పోలీసు కంట్రోల్ రూమ్‌కు, ఇంటి యజమాని మొబైల్‌కు అనుసంధానం చేస్తారు. కెమెరా ముందు ఏదైనా కదలికలు జరిగితే వెంటనే ఫొటోలు, వీడియోను రికార్డు చేసి కంట్రోల్ రూమ్‌కు పంపే సౌకర్యం ఉంటుంది. ఆ ఇళ్లల్లో దొంగలు ప్రవేశిస్తే సిస్టంలో నెలకొల్పిన టెక్నాలజీ ద్వారా అలారం మోగుతుంది. దొంగల ఫొటోలు, లైవ్ వీడియోలను పోలీసు కంట్రోల్ రూమ్‌కు చేరవేస్తుంది. ఇదే సమాచారాన్ని దగ్గరలో బీట్‌లో ఉన్న పోలీసు సిబ్బందికి అందుతుంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని దొంగలను స్పాట్‌లో పట్టుకునే అవకాశం ఉంటుంది. తదనంతరం భద్రపర్చిన సీసీ కెమెరా వీడియో చిత్రాలు కోర్టులో సాక్ష్యంగా ఉపయోగపడతాయి.

ప్రస్తుతం నమోదు చేసుకోవడానికి వీలవుతుంది. 15 రోజుల తరువాత సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇళ్లల్లో జరిగే



ఎల్‌హెచ్‌ఎంఎస్ గురించి తెలుపుతున్న ఎస్పీ త్రిపాఠి, టెక్నికల్ పరికరాన్ని చూపిస్తున్న సిబ్బంది



పెడన 14వ వార్డులో మద్యం షాపు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

మద్యం షాపును మూయించిన స్థానికులు

పెడన: పెడన 14వ వార్డులో జగపతి సినిమాహాలు సమీపంలో జనావాసాల మధ్యన ఏర్పాటు చేసిన మద్యం షాపును స్థానికులు మూయించి వేశారు. రెండు రోజుల క్రితం అక్కడ మద్యం షాపును ఏర్పాటు చేశారు. జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడంతో స్థానికుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది.

షాపు ఎదుట నిరసన వ్యక్తం చేసిన స్థానికులు అనంతరం షాపు నిర్వాహకుడిని కలిసి షాపు మూసివేయాలని డిమాండ్ చేశారు. అందుకు నిర్వాహకుడు అంగీకరించాడు. అయితే ఉన్న సరుకు అమ్ముకునేందుకు కొద్ది వ్యవధి ఇవ్వాలని కోరగా, అందుకు స్థానికులు అంగీకరించలేదు. గడువు ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

దీంతో నిర్వాహకుడు మద్యం అమ్మకాలు నిలిపివేసి షాపు మూసివేశాడు. కాగా, షాపును అక్కడ నుంచి తొలగించాలని కోరుతూ స్థానికులు గురువారం మచిలీపట్నంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మండవల్లి(కానుకొల్లు): మండవల్లి మండలం కానుకొల్లు గ్రామంలో ఒక వ్యక్తి అనుమానాస్పదస్థితిలో గురువారం మృతిచెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం, కానుకొల్లు గ్రామానికి చెందిన పాలేపు చిరంజీవి(32), అతడి భార్య మేరి కొద్దిరోజులుగా ఘర్షణ పడుతున్నారు. మనస్థాపానికి గురైన చిరంజీవి బుధవారం మధ్యాహ్నం పురుగుమందు తాగి పడుకున్నాడు. నోటి వెంట నురగ రావటంతో గుడివాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. అయితే తన తమ్ముడి మృతిపై అనుమానాలు ఉన్నయని, విచారణ చేయాలని కోరుతూ సోదరుడు వెంకన్న మండవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.



మృతిచెందిన చిరంజీవి

మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసులు

పెడన: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురిపై పెడన పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఎస్సై గణేష్‌కుమార్ బుధవారం రాత్రి తన సిబ్బందితో కలసి గుడివాడ రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.

తండ్రి మందలించాడని కుమార్తె అదృశ్యం

జగ్గయ్యపేట: తండ్రి మందలించాడని కుమార్తె అలిగి ఇంటినుంచి వెళ్లిపోయింది. స్థానికంగా తాళ్ల షాపులో గుమాస్తాగా పనిచేస్తున్న తండ్రికి, కుమార్తె(19)కు బుధవారం ఉదయం స్వల్ప విషయమై వివాదం జరిగింది. కుమార్తె ఎదురు చెప్పటంతో చేయి చేసుకోవటంతో మధ్యాహ్న సమయంలో ఎవరికి చెప్పకుండా వెళ్లి పోయింది. ఆమె రెండు నెలల క్రితం వరకు మధిరలో మేనమామ వద్ద ఉండేది. ఇటీవల తండ్రి వద్దకు వచ్చింది. బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకీ లేకపోవటంతో తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రియకుమార్ కేసునమోదు చేశారు.

సీఏ విద్యార్థిపై అత్యాచారం కేసు

పెనమలూరు: ఫేస్‌బుక్‌లో పరిచయమైన విద్యార్థినిని ప్రేమించి వశపర్చుకొని పెళ్లి విషయానికి వచ్చేసరికి ముఖం చాటేసిన యువకుడిపై పోలీసులు అత్యాచారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, విజయవాడ కృష్ణలంకకు చెందిన కార్తీకపవన్ సీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కానూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థినిని ఫేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నాడు. పరిచయం ప్రేమగా మారింది. అనంతరం శారీరక వాంఛ తీర్చుకున్నాడు. విద్యార్థిని పెళ్లి చేసుకోమని అడిగితే మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాడు. దీంతో బాధితురాలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల విచారణ ఆలస్యం కావడంతో ఆమె పోలీసు స్టేషన్‌లోనే ఆత్మహత్యాయత్నం చేసింది. పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు. ఆమెను మోసం చేసిన కార్తీకపవన్‌పై అత్యాచారం కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

వేడినీళ్ల కాలువలో పడి వృద్ధురాలి మృతి

ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్ సుందరయ్యకట్ట ప్రాంతంలో గుర్తుతెలియని వృద్ధురాలు(60) గురువారం వేడినీటి కాలువలో పడి మృతిచెందింది. కాలువలో పడిన ఆమె కాపాడాలని కేకలు వేయడంతో ఇద్దరు యువకులు కాపాడే ప్రయత్నం చేయగా పట్టిసీమ నీటి ప్రవాహానికి కొట్టుకు పోయింది. పవిత్ర సంగమం వద్ద యువకులు ఆమె మృతదేహాన్ని బయటకు తీశారు.

గుట్కా, ఖైనీలు విక్రయిస్తే కఠిన చర్యలు

గుడివాడ టౌన్: పొగాకుకు సంబంధించిననిషేధిత ఖైనీ, గుట్కా తదితరమైనవి షాపుల్లోకాని, ఇళల్లో కాని ఉంచితే కఠిన చర్యలు తప్పవని వన్‌టౌన్ సీఐ ఎం.వి.దుర్గారావు హెచ్చరించారు. గురువారం నీలామహల్ సెంటర్‌లో రంబా పూర్ణచంద్రశేఖర్ ఇంటి దగ్గర ఖైనీ ప్యాకెట్లను పట్టుకొని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ వద్దకు తీసుకువచ్చి కాల్చివేశారు. అనంతరం స్టేషన్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం బాగుండాలనేదే అధికారుల ఉద్దేశ్యమన్నారు. హోల్‌సేల్‌గా గాని, రిటైల్‌గాని ఇలాంటి అనారోగ్యకరమైన వస్తువులు అమ్మితే చర్యలు తప్పవన్నారు. చిరు వ్యాపారులపై కేసులు బనాయించడం తమ అభిమతం కాదన్నారు. ఇలాంటి వస్తువులు అమ్మడం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. అసలైన దోషుల వివరాలు చెబితే వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులకు రూ.2 వేలు జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందన్నారు. ఆటోలలో ఓవర్‌లోడ్‌తో ప్రయాణికులను ఎక్కించుకున్నా, లైసెన్స్ లేకుండా ఆటో డ్రైవ్ చే సినా కేసు నమోదు చేసి ఆటో సీజ్ చేస్తామన్నారు. దీనికి సంబంధించి జరిమానాతో పాటు మూడు రోజుల జైలు శిక్ష కూడా విధిస్తారన్నారు. చిరు వ్యాపారులు రూ.50 లాభం కోసం గుట్కా, ఖైనీ వంటివి అమ్మితే ప్రజలు అనారోగ్యం పాలవుతారని, క్యాన్సర్‌లాంటివి సోకుతాయని ఆయన అన్నారు.



ఖైనీ ప్యాకెట్‌లు, పట్టుబడిన నిందితుడితో సీఐ దుర్గారావు

అణగారిన వర్గాలకు అండగా ఉండండి: ఎస్పీ త్రిపాఠి

మచిలీపట్నం-టౌన్: సమాజంలో అణగారిన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో గురువారం నూజివీడు డివిజన్ పరిధిలోని వివిధ అధికారులతో శాంతి భద్రతలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అల్ప సంఖ్యాకులు, నిమ్నజాతులకు చెందిన బాధితులకు పోలీసులు ఆత్మస్థైర్యం కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో వెంటనే సంఘటన స్థలానికి వెళితే ప్రాణాలను కాపాడేందుకు వీలవుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు, మైలవరం, తిరువూరు, నూజివీడు, హనుమాన్ జంక్షన్ ఎస్సైలు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

జగ్గయ్యపేట: పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో బుధవారం రాత్రి పాదచారిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు. చిల్లకల్లు రోడ్డులో ఓ ఫంక్షన్‌కు వెళ్లి వస్తున్న తొర్రగుంటపాలెంకు చెందిన షేక్ మైసూర్(48)ను వాహనం ఢీకొంది. అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏఎస్సై కృష్ణ కేసు నమోదు చేశారు.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
1) b	5) b	10) e	16) e	22) b	28) e
2) a	6) a	11) d	17) e	23) b	29) d
3) a	7) a	12) a	18) d	24) b	30) a
4) b	8) e	13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** **13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** **13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఎను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి పైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎథైల్ ఆల్కహాల్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రాఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బోరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజెన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) ఫాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) పాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	24) ఎ	33) ఎ	42) సి
2) బి	9) సి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
3) సి	10) బి	17) సి	26) డి	35) సి	44) డి
4) బి	11) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
5) ఎ	12) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
6) డి	13) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
7) సి	14) బి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
		22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్తీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్తీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

ఆంధ్రజ్యోతి

మచిలీపట్నం

17

కృష్ణా । శుక్రవారం 11 ఆగస్టు 2017

మచిలీపట్నం । మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: ఇదేం దెయ్యం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: నక్షత్రం
వినాయక్	: దర్శకుడు
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: రాజు నేనే మంత్రి నేనే
రామ్‌శాంతి	: గ్రీన్‌కార్డ్
బృందావన్	: శమంతకమణి
రామరాజు	: వాసుకి

పూసల విక్రయంతో జీవనం
షాపుల అరుగులే ఆవాసం

కోనేరు సెంటర్‌లో ఏళ్ల తరబడి సంచార జాతి కుటుంబాల ఆవాసం



కోనేరు సెంటర్‌లో రోడ్డు పక్క పూసలు తదితర వస్తువులు విక్రయిస్తున్న సంచారజాతి మహిళ

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో రద్దీగా ఉండే కోనేరుసెంటర్ వారి నివాసం. రాత్రింబవళ్లు షాపుల అరుగుల పైనే వారి బస. సంచార జాతులకు చెందిన కొందరు కోనేరు సెంటర్‌లో పూసలు, అద్దాలు, దువ్వెనలు అమ్ముకుంటూ జీవిస్తున్నారు. ఎండనక వాననక ఏళ్లతరబడి ఇక్కడే తమ జీవనం గడుపుతున్నారు. వర్షం లేకపోతే కోనేరు సెంటర్‌లో షాపుల మెట్లపై పడుకుంటారు. వర్షం వస్తే అక్కడ ఉన్న మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్థులో తలదాచుకుంటారు. కొద్దిపాటి ఆదాయంతో జీవితాలు గడిపేస్తున్నారు. ఎస్టీలకు చెందిన వీరు శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చారు. వీరికి ఇళ్లు లేవు. స్నానాలు, ఇతర కాలకృత్యాలు ఆర్టీసీ బస్టాండ్‌ల్లోనే. వీరు వంటా వార్పు చేయరు. హోటళ్లలోనే భోజనం చేస్తుంటారు. మగవారు ఇంటింటికీ తిరిగి పూసలు విక్రయిస్తారు. వీరిలో భర్తలు కోల్పోయిన మహిళలు ఉన్నారు. చదువు సంధ్యలు లేకుండా పిల్లలకు కూడా పూసలు అమ్మేపని అప్పగించారు. ట్రాఫిక్ పోలీసులు మందలిస్తే తలమీద గంపలు పెట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ పూసలు, దువ్వెనలు, అద్దాలు అమ్ముతారు.

మాకు ఇళ్లు ఇప్పించండి



వర్షం వచ్చినా, చలి వేసినా కోనేరు సెంటర్‌లోనే తలదాచుకుంటున్నాం. మాకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇప్పించండి. రాత్రి ఇళ్లలో తలదాచుకుని పగలు పూసలమ్ము కుంటాం

\- నక్కల జీవ

పెద్ద మనసు చేసుకోండి



మానవతా దృక్పథంతో మా సమస్యను పరిష్కరించండి. పెద్ద మనసుతో మాకు తలదాచుకునేందుకు ఇల్లు ఇప్పించండి. మా సమస్యను పరిష్కరించండి

\- నక్కల వెంకటేష్



షాపుల అరుగులపైనే కాపురం



ఏజే కళాశాలలో పనులను పరిశీలిస్తున్న ఈవో ప్రసాద్

ఏజే కళాశాలలో అభివృద్ధి పనుల పరిశీలన

మచిలీపట్నం-టౌన్: ఆంధ్ర జాతీయ కళాశాల అభివృద్ధి పనులను గురువారం కళాశాల కరస్పాండెంట్, ఈవో కె.ఎన్.వి.డి. ప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏఈ వి.ఎస్.ఎన్.కుమార్ పరిశీలించారు. కళాశాలలో నూతనంగా భవన నిర్మాణాలు, రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

అనంతరం డిగ్రీ కళాశాల అడ్మిషన్లపై ప్రిన్సిపాల్ శారదాదేవితో ఈవో ప్రసాద్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పోలాటితిప్ప గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్డీవో సూర్యనారాయణ. పక్కన గ్రామ సర్పంచ్ మోకా రాజు

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పోలాటితిప్ప, గోకవరం, శిరివెళ్ళపాలెం గ్రామాల్లో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అర్హులందరికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సాధికారత సర్వే ద్వారా అర్హులను గుర్తించామన్నారు. వీరందరికి హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా గృహ నిర్మాణాలకు అవకాశం కలుగుతుందన్నారు. మంజూరైన గృహాలను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకోవాలన్నారు.

ఈ సభల్లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పోలాటితిప్ప గ్రామ సర్పంచ్ మోకా రాజు, శిరివెళ్ళపాలెం గ్రామ సర్పంచ్ పోసిన సుశీల, గుండుబోయిన వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, గ్రామ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ - పోస్ లేని ఎరువుల షాపుల లైసెన్స్ రద్దు

మచిలీపట్నం - రూరల్: మచిలీపట్నం వ్యవసాయశాఖ పరిధిలో గల ఎరువుల షాపుల్లో ఈ - పోస్ ద్వారా వ్యాపారం నిర్వహించని ఐదు షాపులను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం రద్దు చేసినట్టు మండల వ్యవసాయశాఖ ఏవో గుడిశేవ గీతాదేవి గురువారం తెలిపారు. లక్ష్మీ జనరల్ మర్చంట్స్(సీతారాంపురం), సీతారామ ఫెర్టిలెజర్స్(సీతారాంపురం), సీతారామ ఫెర్టిలెజర్స్, ఫెస్టిసైడ్స్(నెలకుర్రు), తారక పెర్టిలెజర్స్(ఎన్.గొల్లపాలెం), విశ్వాస్(మచిలీపట్నం టౌన్) షాపుల లైసెన్స్‌లు రద్దు చేసినట్టు ఏవో గీతాదేవి తెలిపారు.

నేడు పార్వతీదేవికి సామూహిక కుంకుమపూజలు

గూడూరు: మండల కేంద్రం గూడూరులో గంగాపార్వతీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం సామూహిక కుంకుమపూజలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పార్వతీదేవికి శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

గూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధనతో పాటు క్రీడలలోను విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ చిలుకోటి గోపాలకృష్ణగోఖలే అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వశిక్షాభియాన్ నుంచి మండలానికి మంజూరైన క్రీడా పరికరాలను పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. ఇన్‌చార్జి ఎంఈవో తోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన హెచ్‌ఎంల సమావేశంలో ఏడు ఉన్నత పాఠశాలలకు, 9 ప్రాథమికోన్నత పాఠశాలలకు, 44 ప్రాథమిక పాఠశాలలకు వాలీబాల్స్, నెట్లు, టెన్నీకాయిట్ రింగ్స్, కారమ్‌బోర్డులు తదితర పరికరాలు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి శరత్‌బాబు, ఎమ్డీవో పద్మ పాల్గొన్నారు.



పాఠశాలల హెచ్‌ఎంలకు క్రీడాపరికరాలు అందజేస్తున్న ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ చిలుకోటి గోపాలకృష్ణగోఖలే

ప్రశాంతంగా విద్యాసంస్థల బంద్

మచిలీపట్నం-టౌన్: ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు గురువారం విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎక్కడా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ ఈ బంద్‌కు నాయకత్వం వహించారు. కేయూతో పాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఉన్నత, యూపీ, ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఈ ఆందోళనలో కీర్తి, మనోహర్, గోపి, అయ్యప్ప, ధనుష్, జానీ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా విశ్వవిద్యాలయంలో బంద్ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

నాణ్యతా లోపంతో ధ్వంసమవుతున్న రోడ్లు

మచిలీపట్నం-టౌన్: నాణ్యతా లోపం కారణంగా పట్టణంలో పలుచోట్ల సిమెంటు రోడ్లు ధ్వంసమవుతున్నాయి. రోడ్ల మలుపుల్లో, కల్వర్టుల వద్ద ఎక్కువగా ధ్వంసమవుతున్నాయి. రెండు మూడేళ్ల క్రితం నిర్మించిన సిమెంటు రోడ్లు కూడా దుస్థితిలో ఉన్నాయి. కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ బంగ్లాకు వెళ్లే దారిలో బ్రహ్మపురంలో ఉన్న సిమెంటు బీటలిచ్చింది. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు ఈ రోడ్డుపై వర్షాకాలంలో నీరు నిలిచి ఉంటోంది. రోడ్డుకు మరమ్మతులు చేయించాలని బ్రహ్మపురం ప్రజలు కోరుతున్నారు.



బ్రహ్మపురంలో ధ్వంసమైన సిమెంటు రోడ్డు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	84, 91, 101
చికెన్ విత్ స్కిన్	162
చికెన్ స్కిన్‌లెస్	172

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	79
రిటైల్ ధర	93
చికెన్ విత్ స్కిన్	130
చికెన్ స్కిన్‌లెస్	153

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,98,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,700
వెండి (కిలో)	రూ40,300
వెండి (10 గ్రా)	రూ.403

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.46

చెస్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

గుడివాడ (రాజేంద్రనగర్) : ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలోని స్కూల్స్ చెస్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆగస్టు 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖరరావు గురువారం తెలిపారు. గుడివాడ పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. 14 సంవత్సరాలలోపు, 14 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులకు విడివిడిగా పోటీలు నిర్వహిస్తారన్నారు. విద్యార్థులు సంబంధిత పాఠశాలల నుంచి వయస్సు నిర్ధారణ సర్టిఫికెట్‌లు తీసుకురావాలన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు వారి చెస్ కిట్‌లను, షటిల్ బ్యాట్‌లను వారే తీసుకువాలన్నారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా స్టేడియం కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు 13వ తేదీ ఉదయం 8 గంటలకు రిపోర్టు చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు చెస్‌లో పాల్గొనేవారు సెల్ నెం- 9154664029, షటిల్ బ్యాడ్మింటన్‌లో పాల్గొనే వారు సెల్ నెం- 9642211444, 8142311444 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పూర్తిస్థాయిలో ఉచిత ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

మచిలీపట్నం-టౌన్ : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కలెక్టర్ లక్ష్మీకాంతంకు ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా నాయకులు వినయ్‌కుమార్, పాల్ నెహేమియా, ఎస్ఎస్‌కె పాల్ గురువారం వినతిపత్రం సమర్పించారు. గత ఆరు దశాబ్దాలుగా దళిత క్రైస్తవులు వివక్షతకు గురవుతున్నారన్నారు.

ఎన్ఎంయు జిల్లా అధ్యక్షుడిగా దారం



గుడివాడ టౌన్ : నేషనల్ మజ్దూరు యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా గుడివాడ డిపోకు చెందిన దారం ఏడుకొండలును సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విజయవాడ హనుమంతరాయ గ్రంథా లయంలో ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చల్లా చంద్రయ్య, వై శ్రీనివాసరావుల పర్యవేక్షణలో గురువారం జరిగిన కృష్ణా జిల్లా రీజియన్ మహాసభ సమావేశంలో ఎన్ఎంయు జిల్లా అధ్యక్షుడిగా దారం ఏడుకొండలును, కార్యదర్శిగా రావి సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడివాడ డిపో ఎన్ఎంయు కార్యవర్గం ఏడుకొండలును అభినందించింది.

జగన్‌లో అధికార దాహం పెరిగిపోతోంది



ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు

ముదినేపల్లి : వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి అధికార దాహం మరింత పెరిగిపోయిందని శాసన సభ్యుడు కాగిత వెంకట్రావు విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణా రాష్ట్ర స్పీకర్ మధుసూదనాచారి కుమార్తె వివాహానికి వెళుతూ బంటుమిల్లి రోడ్డు అభివృద్ధి పనులను ముదినేపల్లి మండల ప్రాంతంలో పరిశీలించి కల్వర్టుల నిర్మాణాలలో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పెదగొన్నూరు గ్రామంలో స్థానిక ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో వైసీపీ అధినేత నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఓటమిని ఇప్పటి నుంచే తట్టుకోలేని పరిస్థితి ఆయనలో కనిపిస్తున్నదని అన్నారు. జగన్ తన నోటి దురుసుతనంతోనే తన పార్టీకే చెడ్డపేరు తెచ్చుకుంటున్నారని అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల, తెలుగుదేశం పార్టీ పట్ల జగన్ మర్యాదగా ప్రవర్తిస్తే బాగుంటుందని అన్నారు. వచ్చే అక్టోబర్‌లో పాదయాత్ర చేయడం కూడా జగన్ వల్ల కాదని కాగిత వెంకట్రావు తెలిపారు.

బెల్టు షాపుల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి



పోలవరంలో బెల్టుషాపుల నిర్మూలన పై అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై

చాట్రాయి: బెల్టుషాపుల నిర్మూలనకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని ఎక్సైజ్ ఎస్సై సుభానీ కోరారు. పోలవరం గ్రామంలో గురువారం 'బెల్టుషాపుల రహిత గ్రామం' అనే అంశం పై ప్రజలకు అవగాహన సమావేశం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఆదాయాన్ని వదులుకుని ప్రజల శ్రేయస్సుకోసం బెల్టుషాపు రహిత ఆంధ్రప్రదేశ్ విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ప్రజలు, మహిళలు చైతన్యంతో సహకరించి విజయవంతం చేయా లని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం, సర్పంచ్ సత్యనారాయణరాజు, తెలుగుదేశం నాయకులు మరిడి వెంకటేశ్వరరావు, చాగంటిబుచ్చిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రుణాలిచ్చి సహకరించండి



బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో రాణి

విస్సన్నపేట : మండలంలో కార్పొరేషన్ రుణాలకు సంబంధించి బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో జి.రాణి గురువారం నిర్వహించారు. ఆంధ్రాబ్యాంకు మేనేజరు హనుమంతరావు మొత్తం 10 బ్యాంకుల సిబ్బంది హాజరయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ కింద 107 యూనిట్లు, ఎస్టీ కార్పొరేషన్ కింద 15 యూనిట్లు, బీసీ కార్పొరేషన్ కింద 75 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కింద 100 యూనిట్లు, మైనార్టీ కార్పొరేషన్ కింద రెండు యూనిట్లు మంజూరు చేస్తామని, బ్యాంకర్లు రుణాలు ఇచ్చి సహకరించాలని ఎంపీడీవో రాణి తెలిపారు. రుణాలు తిరిగి చెల్లించటంలో లబ్ధిదారుల వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా అవకాశం ఉన్నంత వరకు రుణాలు మంజూరు చేయాలన్నారు.

హైదరాబాద్ నుంచి తిరుపతికి సైకిల్ యాత్ర



కంచికచర్లరూరల్: ఆదిత్య మోహత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్ఫినిటి రైడ్ కార్యక్రమంలో భాగంగా నలుగురు యువకులు హైదరాబాద్ నుంచి తిరుపతి వరకు సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం వీరు కంచికచర్లకు చేరుకున్నారు. పీడీఎఫ్ సీఆర్‌పీఎఫ్ సీఐ ఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ తదితర శాఖలలో పనిచేస్తున్న వీరు వాహనాలు నడపడటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పొల్యూషన్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఐఏఎస్ డిప్యూటీ కమాండెంట్ రాహుల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

సబ్సిడీ రద్దు సమంజసం కాదు

- అరటి టిష్యూ మొక్కల సబ్సిడీ అవకతవకలపై తూతూ మంత్రంగా విచారణ జరిపారు
- సన్న, చిన్నకారు రైతులకు సబ్సిడీ కొనసాగించాలి : రైతుల ఆవేదన

(నూజివీడు): కొందరు అధికారులు, కొందరు పెద్ద రైతులు కలిసి పేద రైతులకు అందాల్సిన సబ్సిడీలను కైంకర్యం చేస్తుంటే వాటిని అరికట్టాల్సిందిపోయి సబ్సిడీలను రద్దు చేస్తామని హార్టికల్చర్ ఉన్నతాధికారులు ప్రకటించటంపై రైతుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అరటి టిష్యూ మొక్కలకు ఇస్తున్న సబ్సిడీని ముసునూరు మండలంలో రద్దుచేస్తున్నామని ఇటీవల ఉన్నతాధికారి చేసిన ప్రకటనతో ముసునూరు మండల రైతులు మండిపడు తున్నారు. అధికారులు ఇలా వ్యవహరించి, ప్రభుత్వానికి, రైతులకు దూరం పెంచటం సరికాదని రైతులు స్పష్టం చేస్తున్నారు. ముసునూరు మండలంలో వాస్తవంగా సాగయిన అరటి విస్తీర్ణం కన్నా హార్టికల్చర్ కాగితాల్లో ఎక్కువ విస్తీర్ణం సాగు అయినట్లుగా ఉంది. ముసునూరు మండలంలో అరటి టిష్యూ మొక్కలకు ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీల్లో జరిగిన అవకతవకల గురించి ఇటీవల ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చినప్పుడు అధికారులు తూతూ మంత్రంగా విచారణ నిర్వహించి, మమా అనిపించారు. విజిలెన్స్ అధికారులు సైతం చిత్తశుద్ధితో వ్యవహరించలేదు.

వాస్తవానికి ఫీల్డ్‌లోకి వెళ్లి వీఆర్వోని, గ్రామంలోనూ స్వయంగా విచారించి, వాస్తవ నివేదికను ప్రభుత్వానికి ఇవ్వవలసిన విజిలెన్స్ అధికారులు అలా చేయకుండా, సదరు ఆరోపణలు వచ్చిన రైతులను విజయవాడ కార్యాలయానికి పిలిపించి విచారణ అయిందనిపించారు. ఈ విషయం బయటకు రావడంతో ముసునూరు మండలంలో అనేకమంది రైతులు భగ్గుమంటున్నారు.




వాస్తవంగా అరటిపంట వేసిన రైతులకు అన్యాయం చేసి, అసలుపంట వేయని వారికి, ఎకరం, రెండు ఎకరాలు పంట వేసి ఏడు నుంచి పది ఎకరాలు పంట వేసినట్లుగా అధికారుల సహకారంతో రికార్డుల్లో చూపిన వారికి అధికారులు ముందుగా సబ్సిడీ ఇచ్చారని అనేకమంది రైతులు నేటికీ స్పష్టం చేస్తున్నారు.

ముసునూరు మండలంలో 320 హెక్టార్లలో అరటి పంట సాగుచేసినట్లుగా హార్టికల్చర్ రికార్డులు చెప్తున్నాయి. వాస్తవంగా అంత సాగులేదని, మండలంలో ఏ రైతును అడిగినా చెప్తారు. ప్రభుత్వం హెక్టార్‌కు రూ.30,739లు సబ్సిడీ ఇస్తోంది. (మొక్కలు నాటడానికి, ఎరువులు, పురుగుమందులకు కలిపి) ఈ సబ్సిడీలు వాస్తవంగా సన్న, చిన్నకారు రైతులకు అందాల్సి ఉండగా గత ఏడాది, ఈ ఏడాది సబ్సిడీని పెద్దలు గద్దల్లా తన్నుకుపోయారు. అరటి టిష్యూ మొక్కలు సరఫరాచేసిన కంపెనీల ఫోన్ నంబర్లు, ఈ మెయిల్స్ పనిచేయటం లేదని, సాక్షాత్తు విజిలెన్స్ అధికారులు స్వయంగా తెలుసుకున్నా ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదు. రైతులు ఇచ్చిన మొక్కలు కొనుగోలు బిల్లులు ప్రకారమే సబ్సిడీలను మంజూరు చేశామని అధికారులు చెప్తున్నారు. జరిగిన అక్రమాలను కప్పిపుచ్చటానికి అధికారులు సబ్సిడీని రద్దుచేయటానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం నిలువరించి రైతులకు న్యాయంజరిగేలా చర్యలు తీసుకోవాలని ముసునూరు మండల రైతులు కోరుతున్నారు.

వాస్తవాలు బయటకురావాలి

అట్లూరి జానకిరామయ్య
- పాల సొసైటీ అధ్యక్షుడు, ముసునూరు



అరటిపంటపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని రద్దుచేస్తా మని ఉద్యానవనశాఖ కమిషనర్ చెప్పడం దారుణం. అరటిపంట సాగుచేసే రైతులకు సబ్సిడీ అందకపోవడానికి ప్రధాన కారణం అధికారుల అవినీతే. గత ఏడాది వేసిన అరటిమొక్కకు ఇప్పటివరకు నాకు సబ్సిడీ రాలేదు. అసలుపంట వేయనివారికే ముందుగా సబ్సిడీలు రావడం దారుణం. ప్రభుత్వం స్వయంగా జోక్యం చేసుకుని వాస్తవాలు బయటకు వచ్చేలా విచారణ నిర్వహించాలి.

చిన్న రైతుల్ని బలి చేయవద్దు

సుగసానివెంకట నాగేంద్రబాబు, గోగులంపాడు



అరటికి ఇస్తున్న సబ్సీడీ సన్న, చిన్న రైతులకు సక్రమంగా అందక, ఇబ్బం దుల పాలవుతున్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని కొంతమంది రైతులు, అధికారులు చేసిన తప్పుకు చిన్న రైతాంగాన్ని బలిచేయటం సరికాదు. ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి.

నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి

కంచర్ల శ్రీనివాసరావు, చెక్కపల్లి రైతు



అవకతవకలపై విచారణ చేయాల్సిన కమిషనరే కిందిస్థాయి అధికారులను వెనుకేసుకొస్తూ సబ్సీడీని రద్దుచేస్తామని అనటం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. ఈ అవకతవకలపై ప్రభుత్వం నిష్పక్ష పాతంగా దర్యాప్తు చేసి వాస్తవంగా అరటిసాగుచేసిన రైతులకు న్యాయం చేయాలి.

ఆందోళన చేపడతాం

కె.నిరంజన్‌రావు, చెక్కపల్లి



ప్రభుత్వం అరటి మొక్కకు ఇస్తున్న సబ్సిడీ వల్లే చిన్న రైతునైనా ఈ పంట సాగుపట్ల ఆసక్తి చూపుతున్నా. ఇప్పుడు అర్థాంతరంగా స్థానిక అధికారులు, కొందరు రైతులు చేసిన తప్పుకు చిన్న రైతులను బలిచేయటం సరికాదు. అవకతవకలపై విచారణ చేసి నిజమైన రైతుకు సబ్సిడీ అందేలా చేయాలి. సబ్సీడీని రద్దుచేస్తే ఆందోళన చేపడతాం

అవకతవకలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరపండి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

నూజివీడు: టిష్యూ కల్చర్ అరటి సబ్సిడీలో జరిగిన అవకతవకలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, సమగ్ర నివేదికను అందించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. గురువారం నూజివీడు నియోజకవర్గపరిధిలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన జరిపారు. ఈ సందర్భంగా నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గపరిధిలోని ముసు నూరు మండలంలో టిష్యూ కల్చర్ అరటిసాగుకు సంబంధించి సబ్సిడీ మంజూరులో జరిగిన అవకతవకలపై సమగ్రవిచారణకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. నూజివీడు డివిజన్ పరిధిలో అటవీ, రెవెన్యూ సరిహద్దులకు సంబంధించి తక్షణం జాయింట్ సర్వేను నిర్వహించి, అటవీ భూముల ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ బెనర్జీతో ఫోన్‌లో మాట్లాడారు. నిర్ణీతసమయంలో జాయింట్ సర్వే నిర్వహించాలని డివిజనల్ రెవెన్యూ అధికారులను కూడా ఆదేశించారు. జిల్లాలో ఇసుకఅమ్మకాలపై విధివిధానాలను రూపొంది స్తున్నారని, సాఫ్ట్‌వేర్ రూపకల్పన చేయగానే, ఇసుక కొనుగోళ్లు మీసేవా చలానా ద్వారానే చేసుకోవచ్చన్నారు. జిల్లాలో భూగర్భజలాలు పెంపొందించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందుకు ప్రతి గ్రామపంచాయ తీలో ఐదు పంటగుంతలు ఏర్పాటు చేయాలని, లేకపోతే సంబంధిత మండల అధికారులపై చర్యలు తీసుకుంటా మన్నారు. నీరు-చెట్టు పథకం కింద చెరువుల్లో పూడికతీత చేపట్టగా సంబంధిత చెరువుమట్టి తరలిపోతోందనే కథనాలపై ఇరిగేషన్ జేఈ, ఆర్డీవోలతో సంయుక్తంగా విచారణ జరిపిస్తామని కలెక్టర్ విలేఖర్లకు తెలిపారు.

వారానికి మూడు గ్రామాల సందర్శన

జిల్లాలోని ప్రతిశాఖ ఉన్నతాధికారులు వారానికి మూడుగ్రామాలను సందర్శించి ప్రభుత్వపథకాలను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశించారు. ఈ సందర్శనలో భాగంగా వారానికి ఒక గ్రామంలో విధిగా నిద్ర కూడా చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు అన్నఅమృతహస్తం, గోరుముద్దలు, వైద్యఆరోగ్యశాఖ పనితీరు తదితరాలపై దృష్టిసారించి ప్రతిప్రభుత్వ పథకం క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.


ఈ సమావేశంలో నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య, నూజివీడు తహసీల్దార్ డి.వనజాక్షి, ఎంపీడీవో పి.అనురాధ తదితరులు పాల్గొన్నారు.


కాగితరహిత పాలన సాగాలి

నూజివీడు టౌన్: ప్రభుత్వ కార్యాలయాల్లో కాగిత రహిత పాలన సాగాలని కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశించారు. నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ సందర్శించి, అన్నిసెక్షన్‌లలో కలియతిరుగుతూ సిబ్బందిని పలువిషయాలపై ప్రశ్నించారు.

ఈ సందర్భంగా ఏ టేబుల్‌పై చూసినా ఫైళ్లు, కాగితాలు కనిపించటం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పాలన నిర్వహిస్తుంటే ఇంకా టేబుళ్లపై ఫైళ్ళు, కాగితాలు ఏమిటని ప్రశ్నించారు. తప్పనిసరిగా ఈ ఫైళ్ళరూపంలోనే అన్ని పనులు నిర్వహించాలని కార్యాలయపు పరిపాలన అధికారి బి.ఎల్.ఎన్ రాజకుమారిని ఆయన ఆదేశించారు.


అతి వెడల్పైన విగ్రహాన్ని తీర్చిదిద్దుతున్న కళాకారులు


12 అడుగుల గణపతి విగ్రహం


గణపతికి ఇరువైపులా శివపార్వతుల విగ్రహాలు

రూపుదిద్దుకుంటున్న గణనాథులు


మోపిదేవి: వినాయకచవితి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన మోపిదేవిలో రాజస్థానీ కళాకారులచే వివిధ ఆకృతుల్లో గణనాథులు ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. గడిచిన ఆరు సంవత్సరాలుగా రాజస్థాన్‌కు చెందిన కళాకారులు మోపిదేవిలో విగ్రహాలను తయారు చేస్తున్నారు. మోపిదేవిలో అందరికీ అందుబాటులో ఉండేలా మూడు అడుగుల నుంచి 12 అడుగుల ఎత్తువరకు గణనాథుని విగ్రహాలను పది అలంకరణల్లో తయారు చేశారు. వీటిలో ప్రత్యేక ఆకర్షణగా గణపతికి ఇరువైపులా శివుడు, పార్వతీ కలసి ఉండి తయారు చేసిన 12 అడుగుల భారీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అతి వెడల్పుగా 15 విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఇప్పటికే కొన్ని గ్రామాలవారు వచ్చి విగ్రహాలను చూసి ఆర్డర్లు ఇచ్చి వెళ్తున్నారు. చవితి వేడుకలకు కాలం సమీపిస్తుండటంతో విగ్రహాలను 20 మంది కూలీలతో వివిధ రకాల రంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

- డోలా రామ్, నిర్వాహకుడు



రాజస్థాన్ నుంచి వచ్చి ఐదు సంవత్సరాలుగా గణపతి విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నాం. ప్రతీ సంవత్సరం 200 విగ్రహాలను 20 మంది కూలీలను ఏర్పాటు చేసి తయారు చేస్తున్నప్పటికీ కూలీ డబ్బులు కూడా రావటం లేదు. ప్రభుత్వం చేతివృత్తులవారికి ఏ విధమైన ప్రోత్సాహం ఇవ్వకపోవటంతో నష్టాల పాలు కావాల్సివస్తోంది. ప్రభుత్వం గుర్తించి రుణసదుపాయం, రంగులు ఇచ్చి ఆదుకోవాలి.


మూడు అడుగులసైజులో వినాయకుడు

శ్యామలాంబ అమ్మవారికి రజిత ఆభరణం



కైకలూరు: శ్యామలాంబ అమ్మవారు రజిత ఆభరణాల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం కైకలూరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు సమర్పించిన సుమారు 7 కేజీల వెండితో తయారు చేసిన చీర తదితర ఆభరణాలతో అలంకారం చేశారు. ఉదయం అమ్మవారికి సంప్రోక్షణ, విఘ్నేశ్వర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు విశేష పూజలు చేయగా, వందలాది మంది భక్తులు దర్శించుకోగా మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

కార్యాలయ ఆవరణల్లో మొక్కలు నాటండి

మచిలీపట్నం-టౌన్ : ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం పిలుపు నిచ్చారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ లక్ష్మీకాంతం, ఇన్‌చార్జి డీఆర్వో వేణుగోపాలరెడ్డి మొక్కలు నాటారు. బందరు పురపాలక సంఘ అధికారులు తీసుకు వచ్చిన మామిడి, ఉసిరి, నేరేడు మొక్కలను నాటారు. అనంతరం కలెక్టరేట్‌లోని మొక్కలకు నేమ్‌ప్లేట్లు తగిలించే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు, డీఎంహెచ్‌వో శాస్త్రి, కమిషనర్ ఎం.జస్వంతరావు, డీఈ వెంకటేశ్వర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

గాజుల ముత్యాలమ్మ



జగ్గయ్యపేట: పట్టణంలో ముత్యాలమ్మ దేవస్థానంలో జరుగుతున్న శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం సౌభాగ్య ప్రదాయిని అయిన అమ్మవారికి గాజులతో అలంకారం చేశారు. భక్తులు, అలయ కమిటీ సమర్పించిన గాజులతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. దేవస్థానం అర్చకులు మార్తి సాంబశివశాస్త్రి ఆధ్వర్యంలో దేవస్థానం ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ అప్పన మణికుమార్, ఉపాధ్యక్షుడు కొత్తా రమేష్‌కుమార్‌ల పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, నోముల శివకుమార్, అప్పన పిచ్చయ్య తదితరులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లుచేశారు.

ఆంధ్రాను మర్చిపోవద్దు



ముదినేపల్లి : కేంద్ర మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు గతంలోను, ఇప్పుడూ ఎన్నో సేవలు అందించారు. ఉపరాష్ట్రపతిగా కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మరింత సహరించండి అంటూ ఎంపీ మాగంటి బాబు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కోరారు. గురువారం ఆయన ఢిల్లీలో వెంకయ్యనాయుడును కలిసి పుష్పగుచ్చం అందచేసి అభినందించారు. విభజనతో అస్తవ్యస్తమైన ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి జవసత్వాలు చేకూర్చే విధంగా అన్ని విధాల సహకరించాలని మాగంటి బాబు కోరారు.

కమ్యూనిటీ పోలీసు వ్యవస్థ ఏర్పాటు

మచిలీపట్నం-టౌన్ : మంగినపూడి బీచ్‌లో పర్యాటకులకు సేవలందించేందుకు కమ్యూనిటీ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు రూరల్ సీఐ మూర్తి అన్నారు. మంగినపూడి బీచ్‌లో ఆటో డ్రైవర్లు, ఫోటోగ్రాఫర్లతో గురువారం సీఐ సమావేశం నిర్వహించారు. ప్రయాణీకులకు సేవలందించేందుకు పోలీసులకు ఆటో డ్రైవర్లు, ఫోటోగ్రాఫర్లు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పర్యాటకులకు సేవలందించేందుకు విద్యావంతులైన యువకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

నటరాజ్	: ఇదేం దెయ్యం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: నక్షత్రం
వినాయక్	: దర్శకుడు
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: రాజు నేనే మంత్రి నేనే
రామ్‌శాంతి	: గ్రీన్‌కార్డ్
బృందావన్	: శమంతకమణి
రామరాజు	: వాసుకి

పూసల విక్రయంతో జీవనం షాపుల అరుగులే ఆవాసం

కోనేరు సెంటర్‌లో ఏళ్ల తరబడి సంచార జాతి కుటుంబాల ఆవాసం



కోనేరు సెంటర్‌లో రోడ్డు పక్క పూసలు తదితర వస్తువులు విక్రయిస్తున్న సంచారజాతి మహిళ

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణంలో రద్దీగా ఉండే కోనేరుసెంటర్ వారి నివాసం. రాత్రింబవళ్లు షాపుల అరుగుల పైనే వారి బస. సంచార జాతులకు చెందిన కొందరు కోనేరు సెంటర్‌లో పూసలు, అద్దాలు, దువ్వెనలు అమ్ముకుంటూ జీవిస్తున్నారు. ఎండనక వాననక ఏళ్లతరబడి ఇక్కడే తమ జీవనం గడుపుతున్నారు. వర్షం లేకపోతే కోనేరు సెంటర్‌లో షాపుల మెట్లపై పడుకుంటారు. వర్షం వస్తే అక్కడ ఉన్న మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్థులో తలదాచుకుంటారు. కొద్దిపాటి ఆదాయంతో జీవితాలు గడిపేస్తున్నారు. ఎస్టీలకు చెందిన వీరు శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చారు. వీరికి ఇళ్లు లేవు. స్నానాలు, ఇతర కాలకృత్యాలు ఆర్టీసీ బస్టాండ్‌ల్లోనే. వీరు వంటా వార్పు చేయరు. హోటళ్లలోనే భోజనం చేస్తుంటారు. మగవారు ఇంటింటికీ తిరిగి పూసలు విక్రయిస్తారు. వీరిలో భర్తలు కోల్పోయిన మహిళలు ఉన్నారు. చదువు సంధ్యలు లేకుండా పిల్లలకు కూడా పూసలు అమ్మేపని అప్పగించారు. ట్రాఫిక్ పోలీసులు మందలిస్తే తలమీద గంపలు పెట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ పూసలు, దువ్వెనలు, అద్దాలు అమ్ముతారు.

మాకు ఇళ్లు ఇప్పించండి



వర్షం వచ్చినా, చలి వేసినా కోనేరు సెంటర్‌లోనే తలదాచుకుంటున్నాం. మాకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇప్పించండి. రాత్రి ఇళ్లలో తలదాచుకుని పగలు పూసలమ్ము కుంటాం

\- నక్కల జీవ

పెద్ద మనసు చేసుకోండి



మానవతా దృక్పథంతో మా సమస్యను పరిష్కరించండి. పెద్ద మనసుతో మాకు తలదాచుకునేందుకు ఇల్లు ఇప్పించండి. మా సమస్యను పరిష్కరించండి

\- నక్కల వెంకటేష్


షాపుల అరుగులపైనే కాపురం


ఏజే కళాశాలలో పనులను పరిశీలిస్తున్న ఈవో ప్రసాద్

ఏజే కళాశాలలో అభివృద్ధి పనుల పరిశీలన

మచిలీపట్నం-టౌన్: ఆంధ్ర జాతీయ కళాశాల అభివృద్ధి పనులను గురువారం కళాశాల కరస్పాండెంట్, ఈవో కె.ఎన్.వి.డి. ప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏఈ వి.ఎస్.ఎన్.కుమార్ పరిశీలించారు. కళాశాలలో నూతనంగా భవన నిర్మాణాలు, రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

అనంతరం డిగ్రీ కళాశాల అడ్మిషన్లపై ప్రిన్సిపాల్ శారదాదేవితో ఈవో ప్రసాద్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పోలాటితిప్ప గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్డీవో సూర్యనారాయణ. పక్కన గ్రామ సర్పంచ్ మోకా రాజు

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పోలాటితిప్ప, గోకవరం, శిరివెళ్ళపాలెం గ్రామాల్లో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అర్హులందరికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సాధికారత సర్వే ద్వారా అర్హులను గుర్తించామన్నారు. వీరందరికి హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా గృహ నిర్మాణాలకు అవకాశం కలుగుతుందన్నారు. మంజూరైన గృహాలను లబ్ధిదారులు వెంటనే నిర్మించుకోవాలన్నారు.

ఈ సభల్లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పోలాటితిప్ప గ్రామ సర్పంచ్ మోకా రాజు, శిరివెళ్ళపాలెం గ్రామ సర్పంచ్ పోసిన సుశీల, గుండుబోయిన వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, గ్రామ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ - పోస్ లేని ఎరువుల షాపుల లైసెన్స్ రద్దు

మచిలీపట్నం - రూరల్: మచిలీపట్నం వ్యవసాయశాఖ పరిధిలో గల ఎరువుల షాపుల్లో ఈ - పోస్ ద్వారా వ్యాపారం నిర్వహించని ఐదు షాపులను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం రద్దు చేసినట్టు మండల వ్యవసాయశాఖ ఏవో గుడిశేవ గీతాదేవి గురువారం తెలిపారు. లక్ష్మీ జనరల్ మర్చంట్స్(సీతారాంపురం), సీతారామ ఫెర్టిలెజర్స్(సీతారాంపురం), సీతారామ ఫెర్టిలెజర్స్, ఫెస్టిసైడ్స్(నెలకుర్రు), తారక పెర్టిలెజర్స్(ఎన్.గొల్లపాలెం), విశ్వాస్(మచిలీపట్నం టౌన్) షాపుల లైసెన్స్‌లు రద్దు చేసినట్టు ఏవో గీతాదేవి తెలిపారు.

నేడు పార్వతీదేవికి సామూహిక కుంకుమపూజలు

గూడూరు: మండల కేంద్రం గూడూరులో గంగాపార్వతీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం సామూహిక కుంకుమపూజలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పార్వతీదేవికి శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

గూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యాబోధనతో పాటు క్రీడలలోను విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ చిలుకోటి గోపాలకృష్ణగోఖలే అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వశిక్షాభియాన్ నుంచి మండలానికి మంజూరైన క్రీడా పరికరాలను పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. ఇన్‌చార్జి ఎంఈవో తోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన హెచ్‌ఎంల సమావేశంలో ఏడు ఉన్నత పాఠశాలలకు, 9 ప్రాథమికోన్నత పాఠశాలలకు, 44 ప్రాథమిక పాఠశాలలకు వాలీబాల్స్, నెట్లు, టెన్నీకాయిట్ రింగ్స్, కారమ్‌బోర్డులు తదితర పరికరాలు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి శరత్‌బాబు, ఎమ్డీవో పద్మ పాల్గొన్నారు.


పాఠశాలల హెచ్‌ఎంలకు క్రీడాపరికరాలు అందజేస్తున్న, ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ చిలుకోటి గోపాలకృష్ణగోఖలే

ప్రశాంతంగా విద్యాసంస్థల బంద్

మచిలీపట్నం-టౌన్: ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు గురువారం విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎక్కడా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ ఈ బంద్‌కు నాయకత్వం వహించారు. కేయూతో పాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ఉన్నత, యూపీ, ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఈ ఆందోళనలో కీర్తి, మనోహర్, గోపి, అయ్యప్ప, ధనుష్, జానీ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణా విశ్వవిద్యాలయంలో బంద్ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

నాణ్యతా లోపంతో ధ్వంసమవుతున్న రోడ్లు

మచిలీపట్నం-టౌన్: నాణ్యతా లోపం కారణంగా పట్టణంలో పలుచోట్ల సిమెంటు రోడ్లు ధ్వంసమవుతున్నాయి. రోడ్ల మలుపుల్లో, కల్వర్టుల వద్ద ఎక్కువగా ధ్వంసమవుతున్నాయి. రెండు మూడేళ్ల క్రితం నిర్మించిన సిమెంటు రోడ్లు కూడా దుస్థితిలో ఉన్నాయి. కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ బంగ్లాకు వెళ్లే దారిలో బ్రహ్మపురంలో ఉన్న సిమెంటు బీటలిచ్చింది. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు ఈ రోడ్డుపై వర్షాకాలంలో నీరు నిలిచి ఉంటోంది. రోడ్డుకు మరమ్మతులు చేయించాలని బ్రహ్మపురం ప్రజలు కోరుతున్నారు.


బ్రహ్మపురంలో ధ్వంసమైన సిమెంటు రోడ్డు

డీజిల్ దొంగిలించిన మునిసిపల్ ఉద్యోగి

మచిలీపట్నం-టౌన్: తరకటూరు సమ్మర్ స్టోరేజి వద్ద జనరేటర్‌కు ఉపయోగించే డీజిల్‌ను దొంగిలించిన మునిసిపల్ ఉద్యోగిని తాత్కాలికంగా విధులకు రానీయ లేదు. సమ్మర్‌స్టోరేజి వద్ద ఉన్న జనరేటర్‌కు ఉపయో గించే 50 లీటర్ల డీజిల్‌ను ఉద్యోగి బోయిన కృష్ణ బుధ వారం రాత్రి దొంగిలించినట్టు తెలిసింది. గురువారం సమ్మర్‌స్టోరేజికి వెళ్లిన డీఈ వెంకటేశ్వరరాజు, ఏఈ వరప్రసాద్ డీజిల్ మాయమైనట్టుగా గుర్తించారు. ముందుగా కృష్ణ జీతం నుంచి సొమ్ము రికవరీ చేసేం దుకు అధికారులు యోచిస్తున్నారు. దీనిపై కమిషనర్ జస్వంతరావును వివరణ కోరగా, కృష్ణ డీజిల్ దొంగిలిం చినట్టు తేలిందన్నారు. ముందుగా 50 లీటర్ల డీజిల్ సొమ్మును రికవరీ చేస్తున్నామన్నారు. విచారణ అధికా రిని నియమించి కృష్ణపై చర్యలు తీసుకుంటామన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

జడ్పీటీసీ లంకె నారాయణప్రసాద్

మచిలీపట్నం-రూరల్: రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీటీసీ లంకె నారా యణప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కోన గ్రామంలో జరిగిన మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమంలో జడ్పీటీసీ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయంలో భూ సమస్యలు పరిష్కారం కావడానికి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో ప్రభుత్వం క ల్పించే రాయితీలు, ఇన్సూరెన్స్ రుణాలు తదితర విషయాల్లో రైతులకు సమ స్యలు ఏర్పడ్డాయన్నారు. వీటన్నింటిని పరిష్క రించేందుకు రెవెన్యూ అధికారులను ఒక చో టుకు చేర్చి రైతుల సమస్యలను వెంటనే పరి ష్కరించడం జరుగుతోందన్నారు. భూ సమ స్యలు పరిష్కరించటానికి అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. గతంలో అర్జీ చేసుకున్న వారిని పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. గతంలో చేసుకున్న అర్జీలను ఏ విధంగా పరిష్కరించారో అధికారులు గ్రామ సభలో చదివి వినిపించారు. తహసీల్దారు నార దముని, జిల్లా ఆసుపత్రి వర్కింగ్ కమిటీ ప్రెసి డెంట్ తలారి సోమశేఖరరావు, కోమటి వెంకటే శ్వరరావు, రైతులు పాల్గొన్నారు.



కోన గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దారు నారదముని, జడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, తలారి సోమశేఖరరావు తదితరులు



మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వెంకటేశ్వరప్రసాద్

ఎస్టీ కాలనీల్లోని విద్యార్థులకు భోజనాలు పెట్టండి

మచిలీపట్నం-టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎస్టీ కాలనీల్లోని పాఠశాలల విద్యార్థు లకు మధ్యాహ్నం పూట భోజనాలు పెట్టాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్‌కు సంఘ సేవకుడు నిడుమోలు వెంకటేశ్వరప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. గురువారం చైర్మ న్‌ను నిడుమోలు కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. దేవునితోట, అమృతపురం, చింతగుంటపాలెం, నారాయణపురం, యానాదుల కాలనీల్లోని మునిసిపల్ పాఠశాలల్లోని ఎస్టీ విద్యార్థులకు ఆగస్టు 15న మానవతా దృక్పథంతో మధ్యాహ్న భోజనాలు పెట్టాలని కోరారు.

ప్రజాసాధికారిత సర్వేపై గ్రామసభ

బంటుమిల్లి: మండల పరిధిలోని పెదతుమ్మిడి గ్రామంలో హౌసింగ్‌కు సంబంధించి జరిగిన ప్రజాసాధికారిత సర్వేపై ఎమ్మీవో కళావతి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో గృహాలు లేనివారిని గుర్తించి వివరాలు సేకరించారు.

వివాహిత అదృశ్యం

మచిలీపట్నం-టౌన్: బందరు ఈడేపల్లిలో నివసిస్తున్న వివాహిత అదృశ్యమైనట్టు చిలకల పూడి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై గిరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈడేప ల్లిలో నివసిస్తున్న హోటల్ కార్మికుడు బోయిన నాగవెంకట చక్రధరరావు, వెంకట రాజ్యలక్ష్మికి ఎని మిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి పిల్లలు లేరు.

ఇటీవల రాజ్యలక్ష్మి ఇంటి నుంచి వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితులను విచారించినా ఫలితం లేక పోవడంతో చక్రధరరావు ఫిర్యాదు చేయడంతోపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పది మంది పేకాట రాయళ్లు అరెస్టు

మచిలీపట్నం-టౌన్: బందరు గోపాల్‌నగర్‌లో పేకాట ఆడుతున్న 10 మందిని చిలకలపూడి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి 1,670 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో శానిటరీ మేస్త్రీకి గాయాలు

మచిలీపట్నం-టౌన్: పురపాలక సంఘం శానిటరీ మేస్త్రీ నూతక్కి శ్రీనివాస రావు గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చిలకలపూడి పోలీసుల కథనం ప్రకారం, శానిటరీ మేస్త్రీ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మూడుస్తంభాల సెంటర్ వద్ద వాహనం అదుపుతప్పి కిందప డిపోయాడు. గాయపడిన శ్రీనివాసరావును జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీ సులు కేసు నమోదు చేశారు.



పప్పుకూరను పరిశీలిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి, ఉపాధ్యాయులను ప్రశ్నిస్తున్న జయలక్ష్మి

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 10 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 10 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 10 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్‌ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 10 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

టెన్త్ బోర్డు తప్పిదంతో ట్రిపుల్ ఐటీ సీటు కోల్పోయిన విద్యార్థి



రవికిషోర్ యాదవ్

బంటుమిల్లి: స్థానిక సెయింట్ జాన్స్ మోడల్ హైస్కూల్ విద్యార్థి యలవర్తి రవికిషోర్ యాదవ్‌కు పదో తరగతిలో రీ వాల్యుయేషన్ తరువాత 10/10 సాధిం చినట్టు పాఠశాల డైరెక్టర్ సాబూ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది 2016-17లో వచ్చిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థి రీ వాల్యుయేషన్‌కు బోర్డుకు చలానా కట్టాడు. అనంతరం సెకండరీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ వారు నో ఛేంజ్ అని, ప్రశ్నాపత్రం జెరాక్స్ కాపీని పంపారు. పాఠ శాల యాజమాన్యం ప్రశ్నాపత్రాన్ని పరిశీలించి నాలుగు మార్కుల ప్రశ్నకు మార్కులు వేయక పోవడాన్ని గుర్తించారు. దీంతో పాఠశాల యాజమాన్యం బోర్డును ఆశ్రయిం చగా, తప్పును సరిదిద్దుకుని 10/10 వచ్చినట్టుగా మార్కుల లిస్టు పంపారు. అయితే విద్యార్థి ట్రిపుల్ ఐటి సీటు కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. 10/10 వచ్చిన సంతోషం ఉన్నప్ప టికీ ట్రిపుల్ ఐటి సీటు దక్కక పోవడంతో కుటుంబ సభ్యులు, యాజమాన్యం తీవ్రనిరసన వ్యక్తం చేస్తున్నారు.

భూసమస్యల పరిష్కారానికే మీ ఇంటికి - మీ భూమి

గూడూరు: భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం మీ ఇంటికి - మీ భూమి కార్య క్రమాన్ని నిర్వహిస్తోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని కంకటావ, గురిజేపల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అపరిష్కృతంగా ఉన్న భూ సంబంధిత రికా ర్డులను క్రమబద్ధీకరణ చేసి రైతుల పేర్లు ఆన్‌లైన్ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గత మూడు పర్యాయాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా కంకటావ గ్రామంలో 25 అర్జీలు, గురిజేపల్లిలో 4 అర్జీలు రైతులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పి.రోజా, ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గోళ్ళ శేషుకుమారి, ఎంపీటీసీ సభ్యులు వాకా అమ్మాజీ, ఆర్ఐ సత్యనారాయణ, వీఆర్వో బషీర్ తదితరులు పాల్గొన్నారు.

దీనిని భోజనం అంటారా?

- ముద్దముద్దగా అన్నం
- సాంబారు కన్నా పలుచగా పప్పుకూర
- కుళ్లి, పురుగులు పట్టిన కూరగాయలు
- నిర్వాహకులు, ఉపాధ్యాయులపై ఎంపీపీ ఆగ్రహం

మోపిదేవి: స్థానిక బీసీ బాలుర గురుకుల పాఠశాలను ఎంపీపీ మోర్ల జయలక్ష్మి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆమె వంటగదిని పరిశీలించి భోజనం తయారీ సమయంలో వార్డెన్ గాని, ఉపాధ్యాయులు ఏ ఒక్కరూ లేకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో 414 మంది విద్యార్థులుండగా, వారికి మధ్యాహ్న భోజనం తయారు చేసే సమయంలో కనీస పర్యవేక్షణ ఉండాల్సిన బాధ్యత లేదా? అంటూ ఉపాధ్యా యులపై మండిపడ్డారు. మెనూ ప్రకారం బీర కాయ పప్పు వడ్డించాల్సి ఉండగా, అది సాంబారును తలపించేలా ఉండటంపై అస హనం వ్యక్తం చేశారు. వంకాయలు కుళ్లి పోయి ఉండటం, కొత్తిమీర ఎండిపోయి పురు గులు ఉండటం గమనించి మీరేమి చేస్తున్నా రంటూ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. కుళ్లి పోయి, పురుగులు పట్టిన కూరగాయలనే వండి విద్యార్థులకు వడ్డిస్తున్నారా? అంటూ నిర్వాహకులపై మండిప డ్డారు. అన్నం ముద్దగా ఉండటంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంచినీటి కుళాయిల వద్ద అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి ఇదే మీటంటూ నిలదీ శారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండి విద్యనభ్యసించే చిన్నారులకు ఈ విధమైన భోజనం పెడతారా అంటూ నిలదీశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ హెచ్చరించారు.

10 గంటలు కరెంట్ ఇవ్వండి

చల్లపల్లి : నారుమళ్లకు 10 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ రైతు నాయకులు తహసీల్దారు బి.భిక్షారావుకు గురువారం వినతిపత్రం అందించారు. ఖరీఫ్ సాగు ముమ్మరంగా సాగేందుకు విద్యుత్ ఎంతో అవసరమని, పట్టిసీమ నీరు పూర్తిస్థాయిలో కాలువలకు రాని నేపథ్యంలో మోటార్లతో నీరు తోడేందుకు విద్యుత్ సరఫరాకు కృషి చేయాలని కోరారు.

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనిడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పిరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	24) ఎ	33) ఎ	42) సి
2) బి	9) సి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
3) సి	10) బి	17) సి	26) డి	35) సి	44) డి
4) బి	11) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
5) ఎ	12) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
6) డి	13) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
7) సి	14) బి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
		22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

వర్షంతో రైతుకు ఊరట

గూడూరు: గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు ఊరట చెందారు. ఇటీవల పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు సాగునీటి కాలువల్లో నీటి మట్టాలు తగ్గడంతో సాగునీరందక ఇబ్బందులు పడ్డారు. రెండుమూడు రోజులుగా వర్షాలు పడటంతో చేలల్లో నీరు నిలిచింది. దీంతో ముక్కొల్లు, కంకటావ, తదితర గ్రామాలలో ట్రాక్టర్లతో దమ్ము చేస్తూ రైతులు బిజీగా కనబడ్డారు.


పొలంలో దమ్ము చేస్తున్న ట్రాక్టర్


చెరుకుమిల్లి గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసిన స్పీడ్‌బ్రేకర్, దాని పక్కన అడ్డుగా వేసిన దుంగలు

అనధికార స్పీడ్‌బ్రేకర్లతో అవస్థలు

చెరుకుమిల్లి గ్రామంలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసిన స్థానికులు

కృత్తివెన్ను: వాహనాల వేగాన్ని తగ్గించి, ప్రమాదాలను అరికట్టేందుకు ఏర్పాటు చేస్తున్న స్పీడు బ్రేకర్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో పట్టుమని 500 మీటర్లలోపే 8 స్పీడు బ్రేకర్లు ఉన్నాయి. ఇవన్నీ వాహనదారుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసినవి కావు. కొన్నింటిని స్థానికులు వారి ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్నవే. స్పీడు బ్రేకర్లు నిబంధనలకు విరుద్ధంగా ఎత్తుగా, గోడుగా ఉన్నాయి. స్పీడు బ్రేకర్‌ను వాహనం దాటాలంటే వాహనం కింది భాగంలో తగులుతోంది. కొత్తవారు చూసుకోకుండా వేగంగా వెళ్తే అంతే సంగతులు. ప్రమాదకరంగా ఉన్న స్పీడు బ్రేకర్ పక్కనున్న మార్జిన్ గుండా వాహనదారులు వెళ్దామనుకున్నా కుదరని పరిస్థితి. స్పీడు బ్రేకర్ పక్క మార్జిన్‌లో నుంచి వెళ్లకుండా స్థానికులు పెద్ద పెద్ద రాళ్లు, దుంగలు ఉంచుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ఈ మార్గంలో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా స్థానికులకు పట్టటం లేదు. ఇదే మార్గం గుండా కార్యాలయాలకు వెళ్తున్న అధికారులు సైతం ఇబ్బందులు పడుతున్నా చూసి, చూడనట్లే వ్యవహరించడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనధికార స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



కనకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు

నిస్వార్థంగా పార్టీకి సేవ చేసిన కనకయ్య

సంతాప సభలో ఎమ్మెల్యే కాగిత

కృత్తివెన్ను: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గుడిశేవ కనకయ్యకు సన్మానసభ ఏర్పాటు చేయాల్సిన తరుణంలో సంతాప సభ ఏర్పాటు చేయటం చాలా బాధాకరమని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద కనకయ్య సంతాప సభను పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత వెంకట్రావు మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ఆయన ఆశించిన ఏఎంసీ పదవి దక్కే కొన్ని రోజుల ముందే భగవంతుడు పిలుచుకోవటం బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం కనకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ సత్యనారాయణ, డీసీ నెక్కంటి భాస్కరరావు, వైస్ ఎంపీపీ తమ్ము మురళీకృష్ణ, పార్టీ నాయకులు బొల్లా వెంకన్న, కూనసాని చిన్న, కూనసాని శ్రీనివాసరావు, పిన్నెంటి రత్తయ్య, పుప్పాల చిట్టిబాబు, నడకుదిటి ఆంజనేయులు, అల్లూరి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ నడకుదిటి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడు విద్యాధర్‌కు సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం


ఉమ్మిటి విద్యాధర్

పెడన: పెడన పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఉమ్మిటి విద్యాధర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ విద్యారంగ వార్తాకథన పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రాథమిక విద్యారంగంలో విశేష కథనాలు అందించిన పాత్రికేయులకు సర్వశిక్షాభియాన్ ఏటా ఈ పురస్కారాలు అందిస్తూ వస్తోంది. 2016 సంవత్సరానికి గాను సర్వశిక్షాభియాన్ విద్యాధర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ప్రింట్ మీడియా తెలుగు విభాగంలో మొత్తం 16 మంది పాత్రికేయులు దరఖాస్తు చేసుకోగా, ప్రథమ బహుమతి (రూ.25 వేల రూపాయలు)కు విద్యాధర్ ఎంపికయ్యారు. త్వరలో విజయవాడలో జరిగే కార్యక్రమంలో విద్యాధర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు.

రుణాల ఇంటర్వ్యూలకు 78 మంది హాజరు

బంటుమిల్లి: కార్పొరేషన్ రుణాల కోసం గురువారం 78 మంది హాజరైనట్లు ఎమ్డీవో కళావతి తెలిపారు. బంటుమిల్లి సప్తగిరి గ్రామీణ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంటుమిల్లి పరిధిలో అభ్యర్థులు 78 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు.

సాగు నీరిచ్చి రైతులను ఆదుకోండి

కృత్తివెన్ను: ఖరీఫ్ పంటకు కావాల్సిన సాగు నీరిచ్చి తమను ఆదుకోవాలని రైతులు అధికారులను వేడుకున్నారు. గురువారం మునిపెడ, నీలిపూడి గ్రామాల్లో మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులు గత నాలుగేళ్లుగా పంటలు లేక తమ భూములు బీడులుగా మారిపోతున్నాయని వాపోయారు. ప్రతి సారీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు మోసపోయి, అప్పులు చేసి మరి సాగును ప్రారంభిస్తున్నామని, సాగు ప్రారంభంలో ఉండగానే నీరు అందక ఎండిపోతున్నాయని, దీంతో పెట్టిన పెట్టుబడులు కోల్పోవటంతో పాటు, భూములు బీడులుగా మారిపోతున్నాయని వివరించారు. ఖరీఫ్‌కు కావాల్సిన నీటినైనా ఇవ్వాలని లేకుంటే, నష్ట పరిహారమైనా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం భూసమస్యలపై అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దారు భరత్‌రెడ్డి, సర్పంచ్‌లు పిన్నెంటి సతీష్, పుప్పాల వెంకట సూర్యనర్సింహారావు, ఎంపీటీసీ పిన్నెంటి మహేష్, నాయకులు దాసరి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చేకూరి వెంకట్రావుకు కాగిత పరామర్శ

కృత్తివెన్ను: ఇటీవల పితృవియోగం కలిగిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చేకూరి వెంకట్రావును ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

22,23న రుణాల లబ్ధిదారుల ఎంపిక

కృత్తివెన్ను: కార్పొరేషన్ రుణాలు 2017-18 సంవత్సరానికి అభ్యర్థుల ఎంపికను ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎమ్డీవో రత్నగిరిరావు గురువారం తెలిపారు. కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మండల జన్మభూమి కమిటీ, అధికారులతో పాటు బ్యాంకు అధికారులు ఎంపిక చేస్తారని చెప్పారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దారు సత్యనారాయణ

'మీ ఇంటికి - మీ భూమి'కి హాజరు కాని రైతులు

స్థానిక సమస్యలు పరిష్కరించడం లేదని నిరసన

పెడన-రూరల్: మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమంలో భాగంగా గురువారం చెన్నూరులో తహసీల్దారు ఎం.వి.సత్యనారాయణ రైతులతో సమావేశం నిర్వహించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదంటూ సర్పంచ్ గుడిసేవ లక్ష్మీరాణి సూచన మేరకు రైతులు సభకు డుమ్మా కొట్టారు. అక్రమ చెరువులు, బోర్లు వల్ల సమీప పంట పొలాలు నాశనమవుతున్నాయని, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, ఈ సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నూరి మీనాక్షి, ఆర్ఐ అనీల్‌కుమార్, సర్వేయర్ ఫర్విన్ సుల్తానా, కార్యదర్శి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.


చేవేండ్రలో రోడ్డుపై దమ్ము చక్రాలతో వెళుతున్న ట్రాక్టర్

దమ్ము చక్రాల ట్రాక్టర్లతో రోడ్లు ధ్వంసం

పెడన-రూరల్: వ్యవసాయ పనుల కోసం దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపై తిరుగుతున్నాయి. దీనివల్ల తారు రోడ్లు ధ్వంసమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. చేవేంద్ర ప్రాంతంలో దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరుగుతున్నాయని, అధికారులు దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


పెడన వీరభద్రపురంలో నిర్మించిన కల్యాణ మండపం

రేపు కర్ణోద్భవ కల్యాణ మండపం ప్రారంభం

పెడన: చేనేత వృత్తిదారులైన కర్ణోద్భవ కులస్థులు పట్టణంలోని వీరభద్రపురం (7వ వార్డు)లో నూతనంగా కల్యాణ మండపాన్ని నిర్మించుకున్నారు. ఈ కల్యాణ మండపానికి కర్ణోద్భవ కల్యాణ మండపంగా నామకరణం చేశారు. కల్యాణ మండపాన్ని శనివారం రాత్రి 8.42 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు. ఆదివారం ఉదయం 7.31 గంటల నుంచి వాస్తు హోమం లక్ష్మీగణపతి హోమం, ఉమామహేశ్వరస్వామి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం అన్నసమారాధన జరుగుతుంది.

నూజెళ్ళలో పారిశుధ్య పనులు



మండలంలో పారిశుధ్య పనులకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం నూజెళ్ళ గ్రామంలో వీధుల రెండువైపులా ఎక్స్‌కవేటర్లతో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ డ్రెయిన్లను తవ్వించారు. ఆయన మాట్లాడుతూ నూజెళ్ళ గ్రామం మొత్తం వీధుల వెంట పూడుకుపోయిన డ్రెయిన్లను తొగిస్తున్నామన్నారు. గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా డ్రెయిన్ల మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. **- గుడివాడ రూరల్**

ఖాళీ స్థలాల్లో మురుగు తిష్ట

- ఇబ్బందుల్లో ప్రజలు
- కానరాని యజమానులు

గుడివాడ (రాజేంద్రనగర్) : గుడివాడ పురపాలక సంఘంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో చుట్టుపక్కల మురుగుచేరి స్థానికులను తీవ్ర ఇక్కట్ల పాలుచేస్తుంది. గుడివాడలో రేటు వస్తుందన్న ఉద్దేశ్యంతో కొందరు వ్యక్తులు స్థలాలను కొనుగోలు చేసి వాటిని మెరక చేయకుండా వదిలేశారు. ఈక్రమంలో పట్టణంలోని రాజేంద్రనగర్, శాంతినగర్, టీచర్స్ కాలనీ, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో పూర్వం స్థలాలు తక్కువ రేటు ఉన్నప్పుడు భవిష్యత్‌లో రేటు పెరుగుతుందనే ఉద్దేశ్యంతో కొనుగోలు చేశారు. అయితే నేడు భారీగా రేట్లు పెరిగిన ఆ స్థలాలను మెరక చేయక ఇంకా రేటు పెరుగు తుందనే ఉద్దేశ్యంతో వదిలేశారు. స్థలాలను మెరక చేయకపోవడం వల్ల ఆ స్థలాల్లో మురుగు, వర్షపునీరు చేరి వాటిలో వరాహాలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ స్థలాల్లో జమ్ము భారీగా మొలిచి వాటిలో విషసర్పాలు,



బైపాస్ రోడ్డు పక్కన భారీ చెరువును తలపిస్తున్న ఖాళీ స్థలం



టీచర్స్ కాలనీ అక్షర స్కూల్ వెనుక ఖాళీ స్థలంలో నిలిచిన మురుగు

క్రిములు, కీటకాలు అభివృద్ధి చెందుతున్నాయి. దీనివల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పేరుకుపోయి నిల్వ ఉన్న మురుగులో దోమలు అభివృద్ధి చెంది పట్టపగలే కుట్టి చంపుతున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడతామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఖాళీ స్థలాలు మెరక చేయాలని మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చినా కొందరు స్పందించకపోవడంతో మున్సిపాలిటీలోని చెత్త, వ్యర్థాలను ఖాళీగా ఉన్న స్థలాల్లో అధికారులు దిగుమతి చేస్తున్నారు. అయినా కొందరు స్పందించడంలేదు. మరికొందరికైతే నోటీసులు ఇవ్వడానికి కూడా అందుబాటులో లేరు. పురపాలక సంఘ చట్టం, రెవెన్యూ రికవరీ యాక్ట్‌లాంటివి అమలుచేసి సదరు ఖాళీ స్థలాల యజమానులపై చర్యలు తీసుకోవడంకాని, లేదా స్థలాలను జప్తు చేస్తామని స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తేకాని స్థలాల యజమానులు బయటకు రారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా అధికారులు తక్షణం ఖాళీ స్థలాల యజమానులపై కఠిన చర్యలు తీసుకొని వాటిని మెరక చేయించి ఇరుగు, పొరుగువారి కష్టాలను తీర్చాలని స్థానికులు కోరు తున్నారు.

దోమలతో చస్తున్నాం

మణికంఠ, రాజేంద్రనగర్



ఖాళీ స్థలాల్లో మురుగు చేరడం వల్ల దోమలు అధికంగా ఉన్నాయి. విపరీతమైన దుర్గంధం వల్ల కూడా ఇబ్బందులు పడుతున్నాం. ఖాళీ స్థలాల్లో జమ్ము, ముళ్ళతుప్పలు మొలిచి దోమలు, విష పురుగు నిలయాలుగా మారుతున్నాయి. అధికారులు స్పందించాలి.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

నందివాడ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని బాపట్ల ఈటీసీ శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్‌రెడ్డి అన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు ఆదేశాల మేరకు బాపట్ల యూటీసీ ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్ రెడ్డి నందివాడ గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామంలో పక్కా డ్రెయిన్లు, రక్షిత మంచినీటి పథకం, ఓవర్‌హెడ్ ట్యాంక్, మరుగుదొడ్ల నిర్మాణం పీబ్ల్యుడీ స్కీమ్స్‌ను ఎంపీడీవోతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డిఆర్‌డి నాగిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రూపేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



దొండపాడు దళిత కాలనీలో నీటిపైపులు వేయడానికి పనులు చేయిస్తున్న ఎంపీడీవో జ్యోతి

పైపులైన్ల పనులు ప్రారంభం

గుడివాడ రూరల్ : దొండపాడు దళిత కాలనీలో రక్షిత తాగునీటి పైపులు వేయడానికి పనులు ప్రారంభించామని ఎంపీడీవో కె.జ్యోతి అన్నారు. గురువారం దొండపాడు దళితకాలనీలో రక్షిత తాగునీటి పైపులైను వేయడానికి మట్టి పనులు చేయించారు. ఆమె మాట్లాడుతూ జేసీ గంధం చంద్రుడు ఆదేశాల మేరకు దొండపాడు దళిత కాలనీ వాసులకు పబ్లిక్ కుళాయిలు అందించడానికి పైపులైన్ వేయిస్తున్నా మన్నారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనాన్ని పరిశీలించామని, మరమ్మతులు చేయించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె వెంకట రామాంజనేయులు, కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూతపడిన విద్యా సంస్థలు

గుడివాడ (రాజేంద్రనగర్) : విద్యా సంస్థల, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం శ్రమిస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్.వెంకట్ అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్‌ను పురస్కరించుకొని పట్టణంలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ర్యాలీ నిర్వహించి విద్యా సంస్థలను మూయించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలో ఆంగ్లమాధ్యమం ఒక్కసారిగా ప్రవేశపెట్టడం దారుణమన్నారు. అంచలంచెలుగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలే తప్ప ఒక్కసారిగా ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి తెలుగు మీడియం పుస్తకాలు పంపిణీ చేయకపోవడం బాధాకరమన్నారు.

విద్యాలయాల్లో ఎన్నో సమస్యలున్నాయని, వాట న్నింటిని పరిష్కరించాలన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా ప్రభుత్వ పాఠశాలలకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వెళ్ళి పాఠశాలలను మూయించారు. ఎఎన్‌ఆర్ కళాశాల, కేటీఆర్ కళాశాలలకు, ప్రైవేట్ కళాశాలలకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ర్యాలీగా వెళ్లి కళాశాలలను బంద్‌కు సహకరించాలని కోరడంతో యాజ మాన్యాలు సెలవు ప్రకటించాయి. ఈ కార్యక్రమాల్లో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పవన్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సులువుగా రెవెన్యూ సేవలు : తహసీల్దార్

నందివాడ : రెవెన్యూ సేవలు ప్రజలకు సలుభతరంగా అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని దండిగానపూడి, అనమనపూడి గ్రామాల్లో గురువారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు మంజూరైన పాస్ పుస్తకాలను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాస్‌పుస్తకం పొందాలంటే చాలా సమయం పట్టేదన్నారు. ఇప్పుడు సులభతరంగా రైతులు పాస్‌పుస్తకాలను తీసుకుంటున్నా రన్నారు. ఈకార్యక్రమంలో డీటీ కిషోర్, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ శేషగిరిరావు, సర్పంచ్‌లు సగుర్తి సాయిబాబు, బాయమ్మ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకోవాలి

గుడివాడ రూరల్ : గ్రామాల్లో రైతులందరూ పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు తీసుకోవాలని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. గురువారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం గుంటాకోడూరు, శెరీ గొల్వేపల్లి గ్రామాల్లో జరిగింది. ఆయన మాట్లా డుతూ గ్రామాల్లోని కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులందరికీ గుర్తింపుకార్డులు అందచేస్తామన్నారు. బ్యాంకర్లు కౌలురైతులకు రుణాలు అందచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో గుంటాకోడూరు సర్పంచ్ మేకల సత్యనారాయణ, శెరీగొల్వేపల్లి సర్పంచ్ తేళ్ళ నాగరాజు(నాని), గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మీ ఇంటికి మీ భూమిలో తహసీల్దార్ రెహమాన్

కూరగాయల ధరలు

టమోట	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18					కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		
మిర్చి	26	గోరుచిక్కుడు	26				

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	మరకతమణి
భాస్కర్ 35 ఎంఎం :	వైశాఖం
శ్రీరామ్ :	మాయా మహల్
శ్రీలక్ష్మి :	శమంతకమణి
శ్రీ బ్రహ్మ :	దండుపాళ్యం-2
శ్రీ బాలాజి :	టీమ్-5
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నిన్ను కోరి
మినీ బొమ్మరిల్లు :	పటేల్ సార్

నెరవేరుతున్న పేదల సొంతింటి కల



సమావేశంలో మాట్లాడుతున్న రావి, యలవర్తి

- మున్సిపల్ చైర్మన్ యలవర్తి, మాజీ ఎమ్మెల్యే రావి
- మూడు విడతలుగా 9,500 మందికి ఇళ్ళ ఫ్లాట్లు

గుడివాడ టౌన్ : అద్దె ఇళ్లల్లో ఉంటూ అద్దె చెల్లించలేని పేదలు 12 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తున్నారని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో యలవర్తి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు 3,312 మందికి జిప్లస్-3 కింద బహుళ అంతస్తులు నిర్మించి ప్లాట్లు కేటాయించనున్నామన్నారు. ఇప్పటికే మొదటి విభాగంలో లబ్ధిదారులు రూ. 500, రెండవ విభాగంలో రూ. 12,500, మూడవ విభాగంలో రూ. 25 వేల డీడీలను మున్సిపల్ కమిషన ర్ గుడివాడ పేరున అందజేస్తున్నారన్నారు. అత్యధిక శాతం మంది మూడవ విభాగంలోని రూ. 25 వేలను ఎంచుకోవడం అభినందనీయమన్నారు. అదే విధంగా సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ. 2.50 లక్షలు బ్యాంక్ రుణాలు అందచే సే కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీన ప్రారంభిస్తామన్నారు. అర్హులైన వారు అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. మరో 6 వేల ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తోందని, రెండవ విడతలో 2,100 ఇళ్ళు మంజూరయ్యాయని, మూడవ విడతలో భాగంగా 3,500కు డీపీఆర్ ప్రతిపాదనలు పంపామన్నారు. మొత్తం పట్టణంలో 9,500 మందికి పూర్తి స్థాయిలో ఇళ్ళు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 500 మంది డీడీలు ఇచ్చారని, ఇళ్ళ నిర్మాణం ఒక యజ్ఞంలా ప్రారంభిస్తున్నామన్నారు. మున్సిపల్ స్కూల్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, ఆరోగ్యమైన సమాజం నిర్మించుకుందామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ ప్రమోద్‌కుమార్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలిచిన ఉక్కు కతారి

- రూ. 35 లక్షలతో నిర్మించే కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన



కమ్యూనిటీహాల్‌కు శంకుస్థాపన చేస్తున్న యలవర్తి, రావి, నుగలాపు, గుత్తా తదితరులు

గుడివాడ టౌన్ : పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఉక్కు కఠారి విశేషంగా కృషి చేశారని, ఆయన పేరు మీద కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం ఆనందంగా ఉందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. 9వ వార్డులోని కఠారి రంగనాయకమ్మ వీధిలో రూ. 35 లక్షలతో మాజీ ఎమ్మెల్యే కఠారి సత్యనారాయణరావు, రత్నాబాయమ్మ, మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గురు వారం వారు భూమిపూజ చేసి మాట్లాడారు. ఒకసారి మున్సిపల్ చైర్మన్‌గా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన కఠారి సత్యనారాయణరావు పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. ఆయన పేరుమీద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఉక్కు కఠారి తనయుడు కఠారి ఈశ్వరకుమార్ మంత్రిగా కూడా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కఠారి రామ్‌కుమార్, కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, వెంపల హైమావతి, పొట్లూరి వెంకటకృష్ణారావు, గొర్ల శ్రీను, మెరుగుమాల మేరి సంతోషం, తదితరులు పాల్గొన్నారు.

'హౌసింగ్ ఫర్ ఆల్ స్కీం'పై బ్యాంకర్స్‌తో సమావేశం



బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

గుడివాడ టౌన్ : పట్టణంలో నిర్మించనున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన హౌస్‌ఫర్ ఆల్ స్కీంలో ఎంపిక చేసిన 3,312 గృహ సముదాయాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ఇప్పటికే పూర్తయిన సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో 19 మంది బ్యాంకర్లతో గురువారం సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ ఒక్కో బ్యాంక్‌కు 140 మంది లబ్ధిదారులను ప్రభుత్వం కేటా యించిందన్నారు. వారికి బ్యాంక్ ద్వారా రుణ మంజూరు చేయాలన్నారు. గృహ సముదాయాలకు బ్యాంకర్లు అందించిన రుణాలకు సంబంధించి రికవరీకి ఆరుగురితో టీమ్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఎంఆర్‌వో, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ కమిషనర్ తదితరులు టీమ్‌లో ఉంటారన్నారు. గృహ సముదాయాలు పూర్తయిన తరువాత లబ్ధిదారులకు ఇళ్ళు కేటాయించిన అనంతరం వాయిదాల పద్ధతిలో బ్యాంక్‌కు చెల్లించాల్సిన రుణాలను ఈ టీమ్ రివకరి చేస్తుందన్నారు.

కార్పొరేషన్ రుణాలు సకాలంలో అందించాలి

ప్రభుత్వం 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాపు కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు అందించే రుణాలు సకాలంలో ఇవ్వాలని సమావేశంలో బ్యాంకర్లను కోరారు. సెప్టెంబర్ 15లోపు లబ్ధిదారుల ఎంపిక జరగాలని తదనంతరం ఆయా కార్పొరేషన్‌లకు లబ్ధిదారులు లిస్టు కమిషనర్ లాగిన్ ద్వారా పంపాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో అర్బన్ హౌసింగ్ ఈఈ చిన్నోడు, బ్యాంకర్లు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు మార్కెట్ యార్డుకు వచ్చిన మొక్కలను చూపుతున్న వెలుగు సిబ్బంది

మండలంలో 8 వేల మొక్కలు నాటేందుకు సిద్ధం

గుడ్లవల్లేరు : ప్రతి గ్రామంలో రోడ్ల వెంబడి ఫలాలనిచ్చే, నీడనిచ్చే మొక్కలునాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రభుత్వం చేపట్టిందని, వెలుగు ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్యనారాయణ చెప్పారు. గుడ్లవల్లేరు మండలంలో ఎవెన్యూ ప్లాంటేషన్ ద్వారా 22 గ్రామ పంచాయతీలకు 8,800 మొక్కలను పంపిణీచేసి మొక్కలు నాటించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో కడియం నుంచి దిగుమతి చేసుకున్న మొక్కలను గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసే కార్యక్రమంలో సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామానికి 320 పండ్లనిచ్చే మొక్కలు, 80 నీడనిచ్చే మొక్కలను ఇస్తున్నట్లు చెప్పారు. వీటిలో కొబ్బరి, నేరేడు, మామిడి ఫలలానిచ్చే మొక్కలు, వేప, కబందం, అశోక, శకోడి, మద్ది చెట్లు ఉన్నాయని, సంవత్సరంన్నర వయస్సు ఉన్న ఈ మొక్కలను కడియం నర్సరీల నుంచి సరఫరా చేశారని ఆయన చెప్పారు. తొలి విడతగా 6 వేల మొక్కలు వచ్చాయని, వీటిని 16 గ్రామ పంచాయతీలకు పంపిణీ చేస్తున్నామన్నారు.

మెరుగైన విద్యనందించాలి

నందివాడ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను ఉపాధ్యాయలు బోధించాలని మండల స్పెషలాఫీసర్ శ్రీమన్నారాయణ అన్నారు. స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి గురువారం గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ పాఠ శాలలపై చిన్న చూపుతో చాలామంది పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారన్నారు. దీనివలన ప్రభుత్వ పాఠశాలల సంఖ్య ప్రతి ఏడాది తరిగిపోతూ వస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని రేషన్‌షాపు, అంగన్‌వాడీలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సగుర్తి సాయిబాబు, వీఆర్వో వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



చంద్రయ్య డ్రెయిన్‌పై అక్రమ కట్టడాల నిర్మాణాలను వీడియో తీయిస్తున్న ఏఈ లక్ష్మీనారాయణ

స్థలాలను ఆక్రమిస్తే చర్యలు

నందివాడ : మండలంలోని చంద్రయ్య డ్రెయిన్ కరకట్ట అమ్మకాలపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు 3వ రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గుడివాడ నుంచి పోలుకొండ వరకు డ్రెయిన్ కరకట్టపై ఉన్న నివాసాలు, ఖాళీ స్థలాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, డ్రైనేజీ ఏఈ లక్ష్మీనారాయణలు దగ్గరుండి మరీ వీడియో తీయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ వెంబడి ఖాళీగా ఉన్న స్థలాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. చంద్రయ్య డ్రెయిన్ కరకట్ట ఖాళీ ప్రదేశాలను అటవీ శాఖ అధికారులకు అప్పగిస్తున్నామన్నారు. స్థలాలను ఎవరైనా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డ్రైనేజీ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టగుంట పాఠశాలకు ఓఎన్‌జీసీ నిధులు

నందివాడ : మండలంలోని పుట్టగుంట జడ్పీ పాఠశాలకు ఓఎన్‌జీసీ నిధులు రూ.1.80 లక్షలు ఇచ్చినట్లు ఉపాధ్యాయుడు మారుతీకుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు చదివే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఓన్‌జీసీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పుట్టగుంట జడ్పీ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు మారుతీకుమార్ అన్నారు. మండలంలోని పుట్టగుంట జడ్పీ పాఠశాలకు ఓన్‌జిసి ఫర్నీచర్ కొనుగోలు నిమిత్తం ఇచ్చిన రూ. 1.80 లక్షల చెక్కును ఓన్‌జీసీ ప్రతినిధుల నుంచి రాజమండ్రిలో మారుతీకుమార్ గురువారం అందుకున్నారు. ఓఎన్‌జీసీ వారు ఇచ్చిన నిధులతో కుర్చీలు, టేబుల్స్, బీరువాలు కొనుగోలు చేస్తామన్నారు.



మొండి కాల్వ పూడికతీత పనులను పరిశీలిస్తున్న రావి, గుత్తా, కొసరాజు తదితరులు

కాల్వ పూడికతీత పరిశీలన

గుడ్లవల్లేరు : గత రెండు సంవత్సరాలుగా మొండి కాల్వ కింద సాగు చేస్తున్న రైతులకు సకాలంలో నీరందక వ్యవసాయం సాగు చేయని పరిస్థితి చూశాం. ఈ ఏడాది ఎట్టి పరిస్థితులలో నీరందక ఒక్క ఎకరా కూడా సాగు ఆగడానికి వీలులేకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మొండి కాల్వ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొండి కాల్వ పూడుకుపోయి ఉండడం వల్ల సాగునీరు అందడంలేదని, లంక కాల్వ నుంచి ఈ కాల్వకు నీరు అందకపోవడంతో ఇక్కడ పరిస్థితులను కొసరాజు వెంకటాద్రిచౌదరి తన దృష్టికి, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) దృష్టికి తీసుకొచ్చారని ఆయన చెప్పారు. అనంతరం యుద్ధప్రాతిపదికన పూడికతీత పనులు నిర్వహించారు. ఈ పూడికతీత పనులను గుత్తా శివరామకృష్ణ(చంటి), ఏఎంసీ మాజీ చైర్మన్ కొసరాజు వెంకటాద్రిచౌదరి, కుచికాయలపూడి సర్పంచ్ కొడాలి రామరాజు, పోలిమెట్ల మాజీ సర్పంచ్ అట్లూరి శ్రీరామచంద్రప్రసాద్, అడుసుమిల్లి ఈశ్వరరావు, అంగలూరు శివ తదితరులు పాల్గొన్నారు.

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఎను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రొలక్టమ్ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రానియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) ఫాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యూరిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) సాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గాని రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సినిమాలు

కైకలూరు

వెంకటరమణ : లై
విజయలక్ష్మి : జై జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి

పూర్ణిమ : గౌతమ్‌నంద

మానవాళి మనుగడకు మొక్కలు దోహదం


నరసాయిపాలెంలో మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ విజయలక్ష్మి, ఎంపీపీ సత్యవతి


భైరవపట్నం శివారు శోభనాద్రిపుర అగ్రహారంలో మొక్క నాటుతున్న ప్రత్యేకాధికారి నాగలింగాచారి

కైకలూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తేనే భావితరాలకు మెరుగైన సమాజాన్ని అందించవచ్చని జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి అన్నారు. ఆదివారం నరసాయిపాలెం గ్రామంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఫలాలను అందించే కొబ్బరి, మామిడి రకాల 400 మొక్కలను ఎంపీపీ బండి సత్యవతితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటా మూడు మొక్కలను నాటితే అవి మహావృక్షాలుగా పెరుగుతాయని, పండ్లజాతికి చెందిన వాటిని పెంచడం వలన వాటి ద్వారా వచ్చే ఫలాలతో కుటుంబ ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీడీవో ఆర్. దివాకర్, ఈవోపీఆర్‌డీ జి. అరుణ్‌కుమార్, ఎంఈవో రామారావు, సర్పంచ్ పటాకుల దశరథరామయ్య, ఏరియా కోఆర్డినేటర్ విజేత, ఏపీఎం సుబ్బారావు, ఐకెపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి..

మండవల్లి(శోభనాద్రిపుర అగ్రహారం): మొక్కల పెంపకం పర్యావరణానికి, మనవాళి మనుగడకు దోహదపడుతుందని మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఫిషరీస్ అధికారి నాగలింగాచారి పేర్కొన్నారు. స్మార్ట్ విలేజ్‌ల పర్యటనలో భాగంగా భైరవపట్నం పంచాయతీ పరిధిలోని శోభనాద్రిపురఅగ్రహారంలో గురువారం మొక్కలను నాటారు. మొక్కలపెంపకం యువతకు స్ఫూర్తిదాకంగా మారాలన్నారు. మండలంలో 5 ప్యాక్టరీలకు 100 మొక్కల చొప్పన పంపిణీ చేశామని చెప్పారు. ఎంపీపీ సాకే జెసింత, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సత్యనారాయణ, కార్యదర్శులు శ్యామ్, . దర్మయ్య, పడమటి గణేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భైరవపట్నంలో మొక్కలను నాటారు. ఆనంతరం ఎంఈవో రామారావుతో కలిసి కానుకొల్లు హైస్కూల్‌లో మధ్యహ్నభోజనానికి ప్రభుత్వం కేటాయించిన వంటసామాగ్రిని నాగలింగాచారి పంపిణీ చేశారు. కానుకొల్లు సర్పంచ్ గూడవల్లి కోటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కలిదిండి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కలిదిండి మార్కెట్ యార్డు చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి అన్నారు. గురువారం వెంకటాపురంలో ఉపాధి హామీలో భాగంగా రహదారి వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ, రహదారి వెంబడి రెండు కిలోమీటర్ల మేర 800 మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యత ఉపాధి కూలీలపై ఉందన్నారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కర్రేటి శ్రీహరి, గ్రంథాలయ అధికారి ఇంటి రాము, ఏపీఎం ఆదినారాయణ, ఏపీవో చరణ్‌కుమార్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి


● ఎంఈవోకు ఏపీటీఎఫ్ నాయకుల వినతి

ముదినేపల్లి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఏపీటీఎఫ్ నాయకులు ఎంఈవో బి. శ్రీనివాస్‌కు మెమోరాండం అందజేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బేతాళ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మండల నాయకులు హరికృష్ణ, జాన్సన్‌బాబు, రెడ్డి శ్రీనివాసరావు, చక్రధర్ తదితరులు.. చైల్డ్‌కేర్ సెలవుకు సంబంధించి ఎస్ఆర్‌లలో నమోదు చేయని అంశాన్ని పరిష్కరించాలని, బడి పిలుస్తోంది కార్యక్రమంలో విధులు నిర్వహించినందుకు సీసీఎల్‌ను మంజూరు చేయాలని, బదిలీలపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ ఎస్ఆర్ ఎంట్రీలను నమోదు చేయాలని ఎంఈవోను కోరారు.

అర్హులందరికీ కార్పొరేషన్ రుణాలు

కైకలూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి కార్పొరేషన్ రుణాలను మంజూరు చేస్తామని ఎంపీడీవో ఆర్. దివాకర్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో రుణాల పంపిణీపై జన్మభూమి కమిటీ, బ్యాంకర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మండలం నుంచి మొత్తం 1407 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ, కాపు కార్పొరేషన్ దరఖాస్తుదారులకు ఈ నెల 16, 18 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, రేషన్‌కార్డు, ఆధార్, విద్యార్హత ధ్రువపత్రాలు, మూడు సెట్లతో హాజరు కావాలన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ఎంపీపీ బండి సత్యవతి, వైస్ ఎంపీపీ ఎంఏ రహీం, జన్మభూమి కమిటీ సభ్యుడు సయ్యపురాజు గుర్రాజు, పన్నాస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేత కృష్ణమూర్తి మృతి


కృష్ణమూర్తి (ఫైల్ ఫొటో)

ముదినేపల్లి: టీడీపీ సీనియర్ నాయకుడు, చేవూరు నీటి సంఘం మాజీ చైర్మన్ పోలవరపు కృష్ణమూర్తి(72) గురువారం మరణించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఉన్నారు. 1982 నుంచి ఆయన మండలంలో పార్టీలో క్రియాశీలక నాయకుడిగా వ్యవహరించారు. చేవూరు లో పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేశారు. నీటి సంఘం అధ్యక్షుడిగా కాలువల అభివృద్ధికి పాటుపడ్డారు. డీసీ చైర్మన్ ఎర్నేని లక్ష్మణ ప్రసాద్, కొత్తూరు విఠల్, చేవూరు సొసైటీ అధ్యక్షుడు రంగారావు, సీతారామాంజనేయులు, చేవూరు సర్పంచ్ హరిబాబు, నీటి సంఘం అధ్యక్షుడు చిట్టిబాబు, నరసింహారావు, రామ్మోహన్‌రావు తదితరులు కృష్ణమూర్తి భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

మాతాశిశు మరణాలు తగ్గించేందుకే 'అన్న అమృతహస్తం'


భుజబలపట్నంలో అంగన్‌వాడీ కేంద్రానికి వంట సామాగ్రి అందజేస్తున్న ఇన్‌చార్జి డీపీవో ఆనందబాబు

కైకలూరు: పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని ఇన్‌చార్జి డీపీవో ఎన్.వి. ఆనందబాబు అన్నారు. గురువారం మండలంలోని భుజబలపట్నం గ్రామంలో అన్న అమృతహస్తం పథకానికి పంచాయతీ సమకూర్చిన రూ. 5 వేల విలువగల వంట సామాగ్రిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆనందరబాబు మాట్లాడుతూ, మాతా శిశుమరణాలను తగ్గించేందుకు అన్న అమృతహస్తం పథకం ప్రవేశపెట్టినట్టు చెప్పారు. ప్రతి గర్భిణీ అంగన్‌వాడీ కేంద్రంలోనే మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా స్థానిక అధికారులు చొరవ చూపాలన్నారు. నరసాయపాలెం, ఆలపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట సామాగ్రిని జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాథ్ రాజు, ఎంపీపీ బండి సత్యవతి, ఎంపీడీవో ఆర్. దివాకర్, ఈవోపీఆర్‌డీ జి. అరుణ్‌కుమార్, సర్పంచ్‌లు, గుజ్జల రామలక్ష్మి, పటాకుల దశరథరామయ్య, సుందరరాధాకృష్ణ, సీడీపీవో హేమలత, కార్యదర్శులు రామరాజు, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'క్లిక్‌పోస్టు' పోస్టర్ల పంపిణీ

కైకలూరు: సమాజంలో అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను పసిగట్టేందుకు పోలీసులు నూతన విధానానికి తెర తీశారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా చట్ట వ్యతిరేకమైన పనులను నిర్మూలించేందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన నెంబర్‌ను ప్రవేశపెట్టినట్లు టౌన్ ఎస్సై షబ్బీర్ అహ్మద్ తెలిపారు. గురువారం కైకలూరులో రైల్వే, బస్‌స్టేషన్, ఇతర బహిరంగ ప్రదేశాల్లో కృష్ణాజిల్లా పోలీస్ పేరిట క్లిక్‌పోస్టు పోస్టర్లను పంపిణీ చేశారు. జిల్లాలో ఎక్కడైన చట్ట వ్యతిరేకమైన సంఘటలను జరిగితే ప్రజలు నేరుగా జిల్లా పోలీస్ ఏర్పాటు చేసిన వాట్స్‌ఆప్ 9182990135 నెంబర్‌కు వీడియో, ఫోటోలు మెసెజ్ ద్వారా పంపించవచ్చని అన్నారు. ప్రమాదాలు జరిగినా ఆ నెంబర్‌కు సమాచారం ఇచ్చినట్లు అయితే తక్షణమే సిబ్బంది అక్కడకు చేరుకుంటారన్నారు.

సీసీ రోడ్ల అభివృద్ధికి నిధులు


పల్లెవాడలో భూమి పూజ చేస్తున్న సర్పంచ్ మోహనరావు

కైకలూరు: గ్రామాల్లో సీసీ రోడ్ల అభివృద్ధికి లక్షలాది రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు సర్పంచ్ దుట్టా మోహనరావు తెలిపారు. గురువారం పల్లెవాడలో రూ. 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రహదారిని సీసీ రోడ్లుగా నిర్మించడమే కాక, మురుగునీరు పారుదలకు ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు మత్తె వెంకటేశ్వరరావు, కార్యదర్శి రవికిరణ్, రాధాకృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రైతు విత్తనోత్పత్తితో అధిక దిగుబడులు

మండవల్లి(లింగాల):రైతులు తమ విత్తనాలను తామే రూపొందించుకుంటే అధికదిగుమడులు సాధించవచ్చునని విజయవాడ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ ఎస్.కవిత పేర్కొన్నారు. లింగాలలో రైతువిత్తనోత్పత్తి పథకం అనే ఆంశంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

మండల అగ్నిమాపక అధికారిగా రాంబాబు

మొవ్వ (కూచిపూడి): మొవ్వ మండల అగ్నిమాపక అధికారిగా నాగిరెడ్డి రాంబాబు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బంటుమిల్లి నుంచి పదోన్నతిపై ఈయన మొవ్వకు బదిలీ అయ్యారు. ఇన్‌చార్జ్ అధికారి యోగానంద్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.



అగ్నిమాపక అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రాంబాబు

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి

పామర్రు : గ్రామాల్లో పారిశుధ్యంపై అన్ని శాఖాధికారులు శ్రద్ధ వహించాలని, వారానికి ఒక గ్రామ పంచాయతీను ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో పర్యటిస్తుండాలని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ డీపీవో ఎ. నాగరాజువర్మ అన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు ఆదేశాల ప్రకారం జిల్లాలోని పలు పంచాయతీలను పరిశీలించే కార్యక్రమంలో భాగంగా కురుమద్దాలి పంచాయతీని గురువారం ఆయన సందర్శించారు. గ్రామంలోని రోడ్లను, డ్రయినేజీలను పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో పారిశుధ్యం ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ జిల్లా, డివిజనల్ అధికార్లు, ఎంపీడీవోలు, విస్తరణాధికారులు, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఇంజనీర్లు వారానికి ఒక గ్రామపంచాయతీని ఎంపిక చేసుకుని, నెలకు నాలుగు పంచాయతీల చొప్పున పర్యటించాలన్నారు. గ్రామాల్లో మురికి కాల్వల నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా నిర్వహణ, వర్మి కంపోస్టు తయారీ, దోమల నివారణ, ఇళ్ల సర్వే కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు. ఇందులో భాగంగా తొలి విడతగా జిల్లాలోని కురుమద్దాలి, కలిదిండి, నందివాడ, పొందుగల, కానూరు, లంకపల్లి, అవురుపూడి, చిన్నఅవుటపల్లి, ఈదర పంచాయతీలను పరిశీలిస్తున్నామన్నారు. పరిశీలనా నివేదికల ఆధారంగా ఈ కార్యక్రమాలు మరింత బలోపేతం చేసేందుకు నిర్ణయాలు తీసుకుంటారన్నారు. పంచాయతీ కార్యాలయంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనరాజు స్వప్న, గుడివాడ డీఎల్‌పీవో ఆర్.విక్టర్, ఎంపీడీవో ఎన్.జానకిదేవి, పంచాయతీ విస్తరణాధికారి కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, కొనరాజు రాంబాబు, వేములపల్లి భాస్కరరావు, కనకమేడల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కురుమద్దాలిలో రోడ్లను పరిశీలిస్తున్న నాగరాజువర్మ

ఊపందుకున్న నాట్లు



మొవ్వలో వరినాట్లు వేస్తున్న కూలీలు

కూచిపూడి : గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి నారుమడులు తెప్పరిల్లాయి. పట్టిసీమ నీటికితోడు వర్షాలు సహకరించటంతో నాట్లు ఊపందుకున్నాయి. ఒక్కసారిగా వరినాట్లు ఊపందుకోవటంతో కూలీల కొరత ఏర్పడింది. దివిసీమ, రేపల్లె, గూడూరు తదితర ప్రాంతాల నుంచి కూలీలు తరలివస్తున్నారు. ఈ ఏడాది చివరి భూములతోపాటు అన్ని ప్రాంతాల్లో సకాలంలో వరినాట్లు పూర్తయ్యే అవకాశముంది. మండలంలో 11,207 హెక్టార్లలో సాగుభూమి ఉండగా, ఇప్పటివరకు మూడువంతులకుపైగా 9,546 హెక్టార్లలో రైతులు బీపీటీ 5204, ఎంటీయూ 1061, ఎంటీయూ 2077 రకాలకు చెందిన వంగడాలతో నాట్లు వేశారు.

ఉపాధ్యాయుల పని తీరు మరువలేం



బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు): వల్లూరుపాలెం జడ్పీ హైస్కూల్‌కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావటంలో తోటి ఉపాధ్యాయుల పనితీరు ఎంతో ఉందని ప్రధానోపాధ్యాయుడు వై.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వల్లూరుపాలెం జడ్పీ హైస్కూల్లో పనిచేస్తు బదిలీ అయిన ఉపాధ్యాయులు యు.టైటస్ పాల్, కె.కోటయ్య, ఎం.కమలారాణి, కె.వి.కామేశ్వరి, బి.లీలారమణిలకు గురువారం ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. హైస్కూల్లో పదో తరగతి ఫలితాల్లో హ్యాట్రిక్ సాధించటంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని శ్రీనివాస్ అన్నారు. అలాగే కొత్తగా హైస్కూల్‌కు వచ్చిన పివిఎస్ఎ శర్మ, పి.నాగశ్రీదేవి, ఆర్.రామారావు, బి.వి.డి.ప్రసాద్, జె.నాగమల్లేశ్వరి, ఎస్.రత్నకుమారిలకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పెద్దు పిచ్చియ్య, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఈడే వాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు వద్దు... అభివృద్ధికి సలహాలివ్వండి : టీడీపీ నేతలు

పామర్రు : అసత్య ఆరోపణలు వద్దు, నియోజకవర్గ అభివృద్ధికి మంచి సలహాలిస్తే స్వీకరిస్తామని టీడీపీ నాయకులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ దగ్గుపాటి ఉష, జడ్‌పీటీసీ సభ్యురాలు పొట్లూరి శశి, విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఉనికి కోసం ఉద్దేశ పూర్వకంగా అసత్యాలను ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వైసీపీ నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గ ఎల్లలు తెలియని దిగుమతి నాయకులు, పామర్రు నియోజకవర్గ ఆడపడుచు, 20 సంవత్సరాల నుంచి రాజకీయాలు, సేవా రంగంలో చురుగ్గా పాల్గొంటున్న ఎమ్మెల్యే కల్పనను విమర్శించడం హేయమన్నారు. సీఎం సహాయ నిధి నుంచి సుమారు రూ. 15 కోట్లు ఇటీవల కాలంలో నియోజకవర్గానికి మంజూరయ్యాయని తెలుసుకోవాలన్నారు. సమావేశంలో టీడీపీ మండల, టౌన్ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, పాండురంగారావు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ పరుచూరి లాల్‌కిషోర్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ జోగి శ్రీనివాసరావు, పరసా సుబ్రహ్మణ్యం, బిసి జిల్లా కార్యదర్శి అనగాని మురళీకృష్ణ, జన్ను శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉష, జడ్‌పీటీసీ సభ్యురాలు శశి

వాలీబాల్, కబడ్డీ రన్నింగ్ ట్రాక్ నిర్మాణం



ఆట స్థలాలకు మట్టిని తవ్వుతున్న కూలీలు

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు) : మండలంలోని వల్లూరుపాలెంలో జడ్పీ హైస్కూల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ 5లక్షలతో చేపట్టిన 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణ పనులను గురువారం మొదలు పెట్టారు. రన్నింగ్ ట్రాక్ నిర్మాణానికి ఉపాధి కూలీలు మట్టిని తవ్వుతున్నారు. విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దేందుకు ఆట స్థలాల అభివృద్ధి దోహదపడుతుందని పీఈటీ సాయికుమార్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కార్యకర్తను నియమించండి

- హనుమంతపురం అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త పోస్టు ఖాళీ
- తగ్గుతున్న పిల్లల హాజరు శాతం

హనుమంతపురం (పమిడిముక్కల): పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ అకాల మృతి చెందారు. నెలలు గడుస్తున్నా కొత్త వారి నియామకం జరగలేదు. ప్రక్క సెంటర్ నుంచి అప్పుడప్పుడు వచ్చే కార్యకర్త వలన ప్రయోజనం లేదని పిల్లల్ని మాన్పిస్తున్న తల్లులు. సగానికి పైగా మానివేసిన పిల్లలు. వెంటనే స్పందించకుంటే మానివేతకు గురయ్యే ప్రమాదం ఉంది. మా అంగన్‌వాడీ కేంద్రానికి కార్యకర్తను నియమించాలంటూ పలువురు పేరెంట్స్ ఐసీడీఎస్ అధికారులను కోరుతున్నారు. ఇదీ హనుమంతపురం అంగన్‌వాడీ కేంద్ర పరిస్థితి. వివరాల్లోకెళితే...హనుమంతపురం అంగన్‌వాడీ కేంద్రంలో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త భవాని గత ఎనిమిది నెలల క్రితం మరణించారు. అప్పటి నుంచి అంగన్‌వాడీ కార్యకర్త కార్యకర్త పోస్టు ఖాళీగా ఉంది. మరొకరి నియామకం చేపట్టకపోవటంతో పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆయానే అన్నీ చూసుకోవాల్సి వస్తోంది. ఇన్‌చార్జిగా వేసిన అంగన్‌వాడీ కార్యకర్త అప్పుడప్పుడు వచ్చి పోతున్నారు. దాంతో కొందరు తమ పిల్లల్ని కాన్వెంట్‌లలో చేర్పిస్తున్నారు. మరి కొందరు సెంటర్‌కు పంపటం లేదు.



హనుమంతపురం అంగన్‌వాడీ కేంద్రం

గతంలో ఇక్కడ 40 మందికి పైగా పిల్లలు కేంద్రానికి వస్తుం డగా ఇప్పుడు 18కి వారి సంఖ్య చేరింది. ఇదే రీతిలో అధికారులు పట్టించుకోకుంటే ఉన్న వారు కూడా మానివేసే ప్రమాదం ఉంది. దాంతో అంగన్‌వాడీ కేంద్రం మూతకు గురైనా ఆశ్చర్యం కలగదు. ఐసీడీఎస్ అధికారులు తక్షణమే స్పందించి మరొక అంగన్‌వాడీ కార్యకర్తను నియమించాలని తల్లులు కోరుతున్నారు.

టీచర్ లేకపోవటంతో పిల్లల్ని మాన్పించాం



గతంలో పనిచేసిన భవాని టీచర్ మరణించడంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయాతో కొనసాగిస్తు న్నారు. ఆట, పాటలు చెప్పేవారు, పిల్లలకు అక్ష రాలు నేర్పే పరిస్థితి కానరాకపోవటంతో మా ఇద్దరు పిల్లల్ని మాన్పించాం. ప్రస్తుతం ప్రైవేటు స్కూల్లో చేర్పించాం.

- పరసా దుర్గాభవాని

తప్పని సరి పరిస్థితిలో పంపుతున్నాం



నెలలు గడుస్తున్నా కొత్త టీచర్‌ను నియమించ లేదు. మా వద్ద డబ్బులు లేకపోవటంతో ప్రైవేటు స్కూల్‌కు పంపలేక పోతున్నాం. అప్పుడప్పుడు అంగన్ వాడీ కేంద్రానికి పంపుతున్నాం. ఇప్పటికైనా కొత్త అంగన్‌వాడీ కార్యకర్తను నియమించాలి.

- తుపాకుల లక్ష్మి

రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

మొవ్వ (కూచిపూడి): రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ కిలారపు మంగమ్మ పేర్కొన్నారు. రైతు సేవలో రెవెన్యూ గ్రామసభలు గురువారం మండల కేంద్రమైన మొవ్వలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులను అన్నివిధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ రైతుల నుంచి పెద్దసంఖ్యలో 150 అర్జీలు దాఖలయ్యాయి. గ్రామసర్పంచ్ తాతినేని విచ్చేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏడీఏ శ్రీనివాసరావు, తహసీల్దార్ రామానాయక్, ఎమ్పీడీవో వి.ఆనందరావు, ఏవో శివప్రసాద్, ఎండోమెంట్ ఈవో ఆంజనేయస్వామి, మొవ్వపాలెం సర్పంచ్ ఉచా సుబ్బులు, ఎంపీటీసీ సభ్యులు మురారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎంపీపీ కిలారపు మంగమ్మ

పామర్రులో సినిమాలు

శివరామ: లై
గగన్‌మహల్: నేనే రాజు నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు టమాట 30.00, వంగ 22.00, బెండ 14.00, పచ్చిమిర్చి 27.00, కాకర 15.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 17.00, క్యారెట్ 50.00, దొండ 13.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 28.00, గోరుచిక్కుళ్ళు 24.00, దోస 14.00, సొర 6/5.00, పొట్ల 10/8.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 26.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

రైతు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



పట్టాదారు పాస్‌బుక్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కల్పన



మోపర్రులో ఖాళీగా అధికారుల కుర్చీలు



భద్రిరాజుపాలెంలో తహసీల్దార్ భద్రుకి అర్జీలు అందిస్తున్న రైతులు

పామర్రు : రైతు సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. రెవెన్యూ రికార్డుల్లో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 'మీ ఇంటికి-మీ భూమి' నిర్వహిస్తోందన్నారు. కురుమద్దాలిలో గురువారం నిర్వహించిన మీ ఇంటికి మీ భూమిలో ఆమె మాట్లాడుతూ రెవెన్యూ శాఖ రైతుల వద్దకే వచ్చి సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. ఇప్పటివరకు రెండు విడతలు జరిగిన ఈ కార్యక్రమంలో భూములకు సంబంధించి అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. తహసీల్దార్ పద్మాకుమారి మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి అడంగళ్లలో తేడాలుంటే సరైన ఆధారాలు చూపి సరిచేయించుకోవాలన్నారు. కొందరు రైతులనుంచి 9 అభ్యంతరాలు స్వీకరించారు. పాస్‌బుక్ కమ్ టైటిల్ డీడ్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జానకిదేవి, సర్పంచ్ కొసరాజు స్వప్న, సూపరింటెండెంట్ నాగభూషణం, ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు కానుకొల్లు రామారావు, సరోజిని, శివ, రాంబాబు, సురేష్, స్థానిక ప్రముఖుడు కొసరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● **పెదపారుపూడి :** రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించడం కోసం ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడితే కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా కార్యక్రమానికి తూట్లు పొడుస్తున్నారు. సభలకు 9 గంటలకల్లా అధికారులు హాజరు కావలసి ఉండగా 11 గంటల వరకు కార్యక్రమానికి రాకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మోపర్రు, వింజరంపాడు గ్రామాల్లో గురువారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు, గ్రామస్థులు 9 గంటలకే గ్రామ సభలకు రాగా అధికారులు మాత్రం 11 గంటల వరకు గ్రామాలకు చేరుకోలేదు. గ్రామ సభలో ఒక వీఆర్వో తప్ప తహసీల్దార్‌తో సహా మిగతా అధికారులందరూ సమయపాలన పాటించకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం మోపర్రులో 19, వింజరంపాడులో 10 దరఖాస్తులు చేసుకున్నారని తహసీల్దార్ ఆదిల్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వరి, ఎఎస్‌వో బొజ్జమ్మ, వీఆర్వోలు సావిత్రి, బాషా, వీఆర్ఏలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● **భద్రిరాజుపాలెం(తోట్లవల్లూరు) :** మండలంలోని భద్రిరాజుపాలెం కమ్యూనిటీ హాలులో గురువారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ నిర్వహించారు.

గ్రామ సభలో రైతులు ఎంతో కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తహసీల్దార్ జి. భద్రుకి పలువురు రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. తహసీల్దార్ భద్రు మాట్లాడుతూ అర్జీలు అందించిన రైతులు ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ వల్లూరు విమలమ్మ, ఎక్సైజ్ సీఐ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ ఏడుకొండలు, వీఆర్వోలు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం నుంచి పాములలంకలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ పాముల శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యం నిర్దేశించి చదివితేనే ఉన్నత స్థితి

కేసీపీ సీవోవో వెంకటేశ్వరరావు



విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేస్తున్న వెంకటేశ్వరరావు, సంపత్‌కుమార్, రామ్మోహన్‌రెడ్డి, కోటిరెడ్డి

దేవరపల్లి (తోట్లవల్లూరు) : క్రమశిక్షణ కలిగి ఒక లక్ష్యం నిర్దేశించుకొని చదివిన విద్యార్థులు ఉన్నతస్థితికి చేరటం ఖాయమని కేసీపీ సీవోవో, ఉయ్యూరు రోటరీ క్లబ్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని దేవరపల్లి జడ్పీ హైస్కూల్లో రోటరీక్లబ్ తరపున గురువారం రూ. 10వేల విలువ గల నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ లేని విద్యార్థులు చదువులో రాణించలేరన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు ఎస్.సంపత్‌కుమార్, సీహెచ్.కొండలు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఇ.కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, రైతులు జె.వెంకటరెడ్డి, చంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం



కోసూరులో మొక్కలు నాటుతున్న ఏడీఏ, ఎంపీపీ తదితరులు

కోసూరు (కూచిపూడి) : వాతావరణ సమతుల్యానికి, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని మొవ్వ మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పంపిణీ చేసిన మొక్కలను కోసూరులో రోడ్లకిరువైపులా ప్రజాప్రతినిధులు, అధికారులు నాటారు. మొక్కలను పెంచటమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని ఈ సందర్భంగా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చిందా నాగేశ్వరరాజు, ఎంపీపీ కిలారపు మంగమ్మ, ఎమ్డీవో ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రతపై డీఎల్‌పీవో ఆగ్రహం

పామర్రు : స్థానిక బస్టాండ్ ఎదురుగా పుల్లేరు గట్టుపై నెలకొన్ని అపరిశుభ్ర పరిస్థితులపై గుడివాడ డీఎల్‌పీవో ఆర్.విక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పామర్రు మీదుగా కురుమద్దాలి గురువారం వెళుతున్న విక్టర్ బస్టాండ్ ఎదురుగా అపరిశుభ్ర పరిస్థితులను గమనించి, అక్కడ ఆగారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ గూండ్ల శ్రీరంగంను ఫోన్ ద్వారా పిలిచి, అక్కడ సిబ్బందితో శుభ్రపరచాల్సిందిగా ఆదేశించారు. సిబ్బంది పనులు ప్రారంభించేవరకు ఉండి, పరిశీలించారు. బస్టాండ్ ఎదురుగా వేలాది ఖాళీ కొబ్బరిబొండాలను నిల్వ ఉంచడంపై ఆగ్రహం చెందారు.



సిబ్బందితో శుభ్రం చేయిస్తున్న డీఎల్‌పీవో విక్టర్

బ్యాంక్‌ల విలీన పథకాలను నిషేధించాలి

పామర్రు : బ్యాంక్‌లు విలీన పథకాలను నిషేధించాలని కోరుతూ ఎస్‌బీఐ పామర్రు శాఖ ఉద్యోగులు గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కార్యాలయం వెలుపల నినాదాలు చేసి, నిరసన వ్యక్తం చేశారు. స్టాఫ్ సెక్రటరీ బి. కోటిరెడ్డి మాట్లాడుతూ బ్యాంక్‌ల్లో ప్రజా వ్యతిరేక విధానాల అమలును నివారించాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌ల ప్రైవేటీకరణను ఆపాలని, బ్యాంక్ రుణాలను చెల్లించని కార్పొరేట్ ఎగవేతదార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉద్దేశపూర్వక ఎగవేతదార్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఎగవేసిన రుణాలను రద్దు చేయకుండా తిరిగి వసూలు చేయాలని, వినియోగదార్లపై రకరకాల సర్వీసు ఛార్జీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. 9 బ్యాంక్‌లతో కూడిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 22న బ్యాంక్ సమ్మె పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఉద్యోగులు కెవిఎమ్‌వి. కుమార్, వంశీ, అనిత పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కల్పించాలి

గురజాడ (పమిడిముక్కల): ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించి తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కల్పించాలని సర్పంచి రాజులపాటి వెంకటరమణ తెలిపారు. గురువారం గురజాడలో పిల్లలకు ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను స్థానిక సర్పంచ్ వెంకటరమణ పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పామర్రు : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, అనేక మందికి సీఎం సహాయనిధి నుంచి సహాయం లభించడమే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు, అనుమతి పత్రాలు రూ. 2.78 లక్షలను పలువురికి స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక మందికి సీఎం సహాయ నిధినుంచి ఆర్థిక సహాయం లభించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దగ్గుపాటి ఉష, జడ్‌పీటీసీ సభ్యురాలు పొట్లూరి శశి, విజయవాడ కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పామర్తి విజయశేఖర్, టీడీపీ మండల, టౌన్ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, కోటి పాండురంగారావు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ పరుచూరి లాల్‌కిషోర్, జన్ను శోభన్‌బాబు, పరసా సుబ్రహ్మణ్యం, జోగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'అన్న అమృతహస్తం' సక్రమంగా అమలు చేయాలి

పెదపారుపూడి : అన్న అమృతహస్తం పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని తహసీల్దార్ ఎండిఎంఎ ఆదిల్ అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. మండలంలోని మోపర్రులో గురువారం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. పిల్లల హాజరు శాతం తక్కువ కాకుండా చూడాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మహాలక్ష్మికి కుంకుమ పూజ

మంటాడ (పమిడిముక్కల): మంటాడలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు మహిళా భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పిరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టొరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

నూజెళ్ళలో పారిశుధ్య పనులు



మండలంలో పారిశుధ్య పనులకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం నూజెళ్ళ గ్రామంలో వీధుల రెండువైపులా ఎక్స్‌కవేటర్లతో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ డ్రెయిన్లను తవ్వించారు. ఆయన మాట్లాడుతూ నూజెళ్ళ గ్రామం మొత్తం వీధుల వెంట పూడుకుపోయిన డ్రెయిన్లను తొగిస్తున్నామన్నారు. గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా డ్రెయిన్ల మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. **- గుడివాడ రూరల్**

ఖాళీ స్థలాల్లో మురుగు తిష్ట

- ఇబ్బందుల్లో ప్రజలు
- కానరాని యజమానులు

గుడివాడ (రాజేంద్రనగర్) : గుడివాడ పురపాలక సంఘంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో చుట్టుపక్కల మురుగుచేరి స్థానికులను తీవ్ర ఇక్కట్ల పాలుచేస్తుంది. గుడివాడలో రేటు వస్తుందన్న ఉద్దేశ్యంతో కొందరు వ్యక్తులు స్థలాలను కొనుగోలు చేసి వాటిని మెరక చేయకుండా వదిలేశారు. ఈక్రమంలో పట్టణంలోని రాజేంద్రనగర్, శాంతినగర్, టీచర్స్ కాలనీ, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో పూర్వం స్థలాలు తక్కువ రేటు ఉన్నప్పుడు భవిష్యత్‌లో రేటు పెరుగుతుందనే ఉద్దేశ్యంతో కొనుగోలు చేశారు. అయితే నేడు భారీగా రేట్లు పెరిగిన ఆ స్థలాలను మెరక చేయక ఇంకా రేటు పెరుగు తుందనే ఉద్దేశ్యంతో వదిలేశారు. స్థలాలను మెరక చేయకపోవడం వల్ల ఆ స్థలాల్లో మురుగు, వర్షపునీరు చేరి వాటిలో వరాహాలు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ స్థలాల్లో జమ్ము భారీగా మొలిచి వాటిలో విషసర్పాలు,



బైపాస్ రోడ్డు పక్కన భారీ చెరువును తలపిస్తున్న ఖాళీ స్థలం



టీచర్స్ కాలనీ అక్షర స్కూల్ వెనుక ఖాళీ స్థలంలో నిలిచిన మురుగు

క్రిములు, కీటకాలు అభివృద్ధి చెందుతున్నాయి. దీనివల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పేరుకుపోయి నిల్వ ఉన్న మురుగులో దోమలు అభివృద్ధి చెంది పట్టపగలే కుట్టి చంపుతున్నాయి. దీంతో వ్యాధుల బారిన పడతామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఖాళీ స్థలాలు మెరక చేయాలని మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చినా కొందరు స్పం దించకపోవడంతో మున్సిపాలిటీలోని చెత్త, వ్యర్థాలను ఖాళీగా ఉన్న స్థలాల్లో అధికారులు దిగుమతి చేస్తున్నారు. అయినా కొందరు స్పందించడంలేదు. మరికొందరికైతే నోటీసులు ఇవ్వడానికి కూడా అందుబాటులో లేరు. పురపాలక సంఘ చట్టం, రెవెన్యూ రికవరీ యాక్ట్‌లాంటివి అమలుచేసి సదరు ఖాళీ స్థలాల యజమానులపై చర్యలు తీసుకోవడంకాని, లేదా స్థలాలను జప్తు చేస్తామని స్థలాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తేకాని స్థలాల యజమానులు బయటకు రారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదిఏమైనా అధికారులు తక్షణం ఖాళీ స్థలాల యజమానులపై కఠిన చర్యలు తీసుకొని వాటిని మెరక చేయించి ఇరుగు, పొరుగువారి కష్టాలను తీర్చాలని స్థానికులు కోరు తున్నారు.

దోమలతో చస్తున్నాం

మణికంఠ, రాజేంద్రనగర్



ఖాళీ స్థలాల్లో మురుగు చేరడం వల్ల దోమలు అధికంగా ఉన్నాయి. విపరీతమైన దుర్గంధం వల్ల కూడా ఇబ్బందులు పడుతున్నాం. ఖాళీ స్థలాల్లో జమ్ము, ముళ్ళతుప్పలు మొలిచి దోమలు, విష పురుగు నిలయాలుగా మారుతున్నాయి. అధికారులు స్పందించాలి.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

నందివాడ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని బాపట్ల ఈటీసీ శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్‌రెడ్డి అన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ రామాంజనేయులు ఆదేశాల మేరకు బాపట్ల యూటీసీ ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్ రెడ్డి నందివాడ గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామంలో పక్కా డ్రెయిన్లు, రక్షిత మంచినీటి పథకం, ఓవర్‌హెడ్ ట్యాంక్ , మరుగుదొడ్ల నిర్మాణం పీబ్ల్యుడీ స్కీమ్స్‌ను ఎంపీడీవోతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డిఆర్‌డి నాగిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రూపేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



దొండపాడు దళిత కాలనీలో నీటిపైపులు వేయడానికి పనులు చేయిస్తున్న ఎంపీడీవో జ్యోతి

పైపులైన్ల పనులు ప్రారంభం

గుడివాడ రూరల్ : దొండపాడు దళిత కాలనీలో రక్షిత తాగునీటి పైపులు వేయడానికి పనులు ప్రారంభించామని ఎంపీడీవో కె.జ్యోతి అన్నారు. గురువారం దొండపాడు దళితకాలనీలో రక్షిత తాగునీటి పైపులైను వేయడానికి మట్టి పనులు చేయించారు. ఆమె మాట్లాడుతూ జేసీ గందం చంద్రుడు ఆదేశాల మేరకు దొండపాడు దళిత కాలనీ వాసులకు పబ్లిక్ కుళాయిలు అందించడానికి పైపులైన్ వేయిస్తున్నామన్నారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనాన్ని పరిశీలించామని, మరమ్మతులు చేయించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె వెంకట రామాంజనేయులు, కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూతపడిన విద్యా సంస్థలు

గుడివాడ (రాజేంద్రనగర్) : విద్యా సంస్థల, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం శ్రమిస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్.వెంకట్ అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్‌ను పురస్కరించుకొని పట్టణంలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ర్యాలీ నిర్వహించి విద్యా సంస్థలను మూయించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలో ఆంగ్లమాధ్యమం ఒక్కసారిగా ప్రవేశపెట్టడం దారుణమన్నారు. అంచలంచెలుగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలే తప్ప ఒక్కసారిగా ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి తెలుగు మీడియం పుస్తకాలు పంపిణీ చేయకపోవడం బాధాకరమన్నారు.

విద్యాలయాల్లో ఎన్నో సమస్యలున్నాయని, వాట న్నింటిని పరిష్కరించాలన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా ప్రభుత్వ పాఠశాలలకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వెళ్ళి పాఠశాలలను మూయించారు. ఎఎన్‌ఆర్ కళాశాల, కేటీఆర్ కళాశాలలకు, ప్రైవేట్ కళాశాలలకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ర్యాలీగా వెళ్లి కళాశాలలను బంద్‌కు సహకరించాలని కోరడంతో యాజ మాన్యాలు సెలవు ప్రకటించాయి. ఈ కార్యక్రమాల్లో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పవన్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సులువుగా రెవెన్యూ సేవలు : తహసీల్దార్

నందివాడ : రెవెన్యూ సేవలు ప్రజలకు సలుభతరంగా అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని దండిగానపూడి, అనమనపూడి గ్రామాల్లో గురువారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు మంజూరైన పాస్ పుస్తకాలను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాస్‌పుస్తకం పొందాలంటే చాలా సమయం పట్టేదన్నారు. ఇప్పుడు సులభతరంగా రైతులు పాస్‌పుస్తకాలను తీసుకుంటున్నా రన్నారు. ఈకార్యక్రమంలో డీటీ కిషోర్, ఆర్‌ఐ ప్రసాద్, సర్వేయర్ శేషగిరిరావు, సర్పంచ్‌లు సగుర్తి సాయిబాబు, బాయమ్మ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకోవాలి

గుడివాడ రూరల్ : గ్రామాల్లో రైతులందరూ పట్టాదారు పాస్ పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు తీసుకోవాలని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. గురువారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం గుంటాకోడూరు, శెరీ గొల్వేపల్లి గ్రామాల్లో జరిగింది. ఆయన మాట్లా డుతూ గ్రామాల్లోని కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులందరికీ గుర్తింపుకార్డులు అందచేస్తామన్నారు. బ్యాంకర్లు కౌలురైతులకు రుణాలు అందచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో గుంటాకోడూరు సర్పంచ్ మేకల సత్యనారాయణ, శెరీగొల్వేపల్లి సర్పంచ్ తేళ్ళ నాగరాజు(నాని), గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మీ ఇంటికి మీ భూమిలో తహసీల్దార్ రెహమాన్

కూరగాయల ధరలు

టమోట	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18					కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		
మిర్చి	26	గోరుచిక్కుడు	26				

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,000 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,306 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

వైశ్య కార్పొరేషన్ త్వరితగతిన ఏర్పాటు చేయాలి

జగ్గయ్యపేట: ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నూకల సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా ఆర్యవైశ్య సంఘాలు పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని ఆరోపించారు. ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చినందున ప్రభుత్వం స్పందించాలని లేకుంటే టీడీపీకి ఓటు బ్యాంకుగా ఉన్న వైశ్యులు వైసీపీ వైపుకు వెళ్తారని అన్నారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించకుంటే పార్టీని వదులుకునేందుకు సిద్ధమేనన్నారు.

పైపులైన్ ధ్వంసం- నిలిచిన సరఫరా

జగ్గయ్యపేట: పట్టణ శివారు పద్మావతినగర్ వద్ద వాటర్‌వర్క్స్ నుంచి పట్టణంలో వివిధ ట్యాంకులను నీటిని పంప్ చేసే పైపులైన్ ధ్వంసం కావటంతో పట్టణంలో వివిధ ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పద్మావతి నగర్ వద్ద భారీ వాహనాల రద్దీతో ఏదో ఒక చోట తరచు పైపులైన్ ధ్వంసమవుతూ వస్తోంది. గురువారం పైపులైన్‌కు జరుగుతున్న మరమ్మతు పనులను ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్, కమిషనర్ వెంకటరమణతో కలిసి పరిశీలించారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని అక్బర్ ఆదేశించారు. కార్యక్రమంలో చలం, ఇంటూరి చిన్నా, ప్రభాకర్, మదార్‌సాహెబ్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

జగ్గయ్యపేట: పలు విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పట్టణంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో ఓ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సును రోడ్డుపై నిలిపి వేయటంతో పోలీసులు విద్యార్థి నేతలు రామకృష్ణ, రాము, ప్రణయ్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు. స్కూల్స్, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు.

ప్రజల ముంగిటకు న్యాయసేవలు

సంచార వాహనంలో గ్రామాలకు తరలిన న్యాయమూర్తి



సంచార వాహనంలో గ్రామాలకు వెళ్తున్న న్యాయమూర్తి జాకబ్

జగ్గయ్యపేట: ప్రజల ముంగిట న్యాయసేవలు అందించేందుకు సంచార న్యాయ సేవా వాహనాలను ఏర్పాటు చేసినట్టు మండల లీగల్ సర్వీసెస్ ఆథారిటీ చైర్మన్ జాకబ్ చెప్పారు. గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో న్యాయ సేవా వాహనం ద్వారా పలు గ్రామాల్లో శిబిరాలు నిర్వహించారు. జగ్గయ్యపేట, చిల్లకల్లు, మక్కపేట, పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు గ్రామాల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు. బాధితులకు ఉచిత సలహాలు ఇవ్వటంతో పాటు అవసరమైన వారి తరపున వాదించేందుకు న్యాయవాదిని ఏర్పాటు చేస్తారని బార్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. కార్యక్రమంలో బార్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

జగ్గయ్యపేటరూరల్: వేదాద్రి, లక్ష్మీనరసింహస్వామివారి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఆళహర తిరుమల గొడవర్తి గోపాలకృష్ణమాచార్యులు, వనజా దంపతులు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారని ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు స్వామివారి శేషవస్త్రం ప్రసాదం అందజేశారు. ఆలయ అర్చకుడు శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



ఈవోకు విరాళం అంద జేస్తున్న దాతలు

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



కేవీఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను ప్రారంభిస్తున్న పాఠశాల విద్యా శాఖ కమిషనర్ సంధ్యారాణి



ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

పెనుగంచిప్రోలు : దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు కాకాని మురళికృష్ణ, వెలిగేటి కరుణ్, శ్రీలక్ష్మీ దంపతుల సౌజన్యంతో స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కె సంధ్యారాణి, పాఠశాలలోని డిజిటల్ తరగతులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఎంతో పెరిగాయన్నారు. దానికితోడు దాతలు కూడా తమ సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు కాకాని మురళికృష్ణ, వెలిగేటి కరుణ్ శ్రీలక్ష్మీ దంపతులను శ్రీరాం రాజగోపాల్, కమిషనర్ సంధ్యారాణిలు, గ్రామస్థులు సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి పాఠశాలలో నాణ్యమైన బోధన కొరకు ఎన్ఆర్ఐల సహకారంతో డిజిటల్ తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు సంధ్యారాణి తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 70 పాఠశాలలో ఎన్ఆర్ఐల సహకారంతో డిజిటల్ తరగతులకు ప్రొజెక్టర్లు, కంప్యూటర్లను ఏర్పాటు చేసినట్లు ఉత్తర అమెరికా ప్రవాసా భారతీయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి కోమటి జయరాం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, జడ్‌పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, ఎంపీపీ వెల్ది జ్యోతి, డీసీ చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య, గ్రామీణాభివృద్ధి సహాయ సంచాలకుడు హరిప్రసాద్, హెచ్ఎం ఆళ్ల రాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ బాడిశ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డీఏవీ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్



వ్యాక్సినేషన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

జగ్గయ్యపేట: పట్టణ పరిధిలో వీఎస్పీ టౌన్‌షిప్‌లోని డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో గురువారం 500 మంది విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఎంఆర్ వ్యాక్సిన్‌లను వేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదనరావు పర్యవేక్షణలో వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్ నిర్వహించింది.

నేడు లిటిల్‌ఏంజిల్స్ హైస్కూల్‌లో....

స్థానిక లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్‌లో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. తమ స్కూల్ పిల్లలతో పాటు ఇప్పటివరకు వ్యాక్సిన్ వేయించుకోని ఇతర పాఠశాలల పిల్లలకు అవకాశం ఉందని, అ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

చత్రపతి శివాజి చిత్రపటానికి క్షీరాభిషేకం

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని షేర్‌మహమ్మద్‌పేట గ్రామంలో చత్రపతి శివాజి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పట్టణంలోని రామాంత పూర్‌లో శివాజి విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు చెప్పులు దండ వేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహానికి చెప్పుల దండ వేసిన వారికి తెలంగాణ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యక్షత్రియ మరాట సామాజిక వర్గాలకు చెందిన ఎల్లోజి జాదవ్ మోరే వినోద్, నరసింహారావు, వెంకటి, సోమరాజు, పూర్ణయ్య, శివాజి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడికి వితరణ

భార్య జ్ఞాపకార్థం క్యూలైన్ ఏర్పాటు

జగ్గయ్యపేట: పట్టణానికి చెందిన ప్రముఖ ఆకౌంటెంట్ చేడే శ్రీరంగం తన భార్య లక్ష్మీ కుమారి జ్ఞాపకార్థం రూ.50 వేలు వెచ్చించి స్థానిక ముత్యాలమ్మ దేవస్థానంలో క్యూలైన్ ఏర్పాటు చేశారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఈ క్యూలైన్‌ను దేవస్థానం కమిటీ భక్తుల సౌకర్యార్థం వినియోగంలోకి తెచ్చింది. అమ్మవారి భక్తుడైన శ్రీరంగం దేవస్థానం కమిటీ విజ్ఞప్తి మేరకు క్యూలైన్‌ను ఏర్పాటు చేయించారు. శ్రీరంగాన్ని కమిటీ చైర్మన్ అప్పన మణికుమార్, ఉపాధ్యక్షుడు కొత్తా రమేష్‌కుమార్, అప్పన పిచ్చయ్య, యర్రా శ్రీను, నోముల శివ తదితరులు అభినందించారు.



ముత్యాలమ్మ గుడిలో ఏర్పాటు చేసిన క్యూలైన్

చట్టం ముందు అందరూ సమానమే

అదనపు న్యాయమూర్తి జాకబ్



అనిగండ్లపాడు న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి జాకబ్

పెనుగంచిప్రోలు: చట్టం ముందు అందరు సమానమేనని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని. జగ్గయ్యపేట మొదటి తరగతి అదనపు న్యాయమూర్తి జాకబ్ పేర్కొన్నారు. మండలంలోని అనిగండ్ల పాడు గ్రామంలో జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామయ్య అధ్యక్షతన గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి జాకబ్ మాట్లాడుతూ ప్రతి చిన్న విషయాలకు కోర్టుల దాక రాకుండా గ్రామాల్లోని పెద్దల సమక్షంలో శాంతి యుతంగా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. గ్రామాల్లో అక్షరాస్యత పెరిగేందుకు గ్రామ ప్రముఖులు తగిన చొరవ తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏజీపీ కొల్లి స్టాలిన్, గ్రామ ప్రముఖులు అత్తలూరి అచ్యుతరావు, కనకపూడి భాస్కరరావు, పొందూరి శ్రీనివాసరావు, ఎస్సై అవినాష్, గ్రామప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	7.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	8.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	9.8.17 వరకు	08654 - 225666	9848824365

పాలేటి వరదకు తెగిన కట్ట

● పునరుద్ధరిస్తున్న అధికారులు ● పనులను పరిశీలించిన ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణానికి తాగు నీరందించే మంచినీటి పథకానికి ప్రధాన నీటి వనరుగా ఉన్న పాలేటిలో పురపాలకసంఘం ఇన్‌ఫిల్టరేషన్ వెల్స్‌లోకి నీటిని మళ్లించేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక కట్ట ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదతో ధ్వంసమైంది. ఇసుక బస్తాలతో వేసిన కట్ట వర్షాలకు తెగిపోవటంతో నీరు కృష్ణానదిలోకి పోతోంది. రానున్న కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు పాలేటిలో నీరు నదిలోకి వెళ్లకుండా తిరిగి కట్టను పునరుద్ధరిస్తున్నారు. పనులను గురువారం ఇన్‌చార్జి చైర్మన్ మహ్మద్ అక్బర్, మాజీచైర్మన్ ముత్యాల వెంకటచలం, కమిషనర్ వెంకటరమణ, కౌన్సిలర్ ఇంటూరి చిన్నా, డీఈ శశిధర్, ఏఈ హనుమంతురావు, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మదార్‌సాహెబ్, టి.ప్రభాకర్ పరిశీలించారు. పాలేటిలో వరద నీరు తగ్గుముఖం పట్టటంతో వాటర్ వర్క్స్‌లో నీటి మట్టం తగ్గుతుందని, నీటిని మళ్లించటం ద్వారా నీటిమట్టాన్ని పెంచాలని ప్రయత్నిస్తున్నట్టు కమిషనర్ తెలిపారు. రెండు రోజుల కట్ట పునరుద్ధరణ పనులు పూర్తవుతాయని చైర్మన్‌కు వివరించారు.



పాలేటిలో కట్ట పనులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ చైర్మన్ అక్బర్, కమిషనర్ వెంకటరమణ తదితరులు

వరినాట్లకు ముందుగా పెసర పంట వేసుకుంటే అదనపు ఆదాయం

జగ్గయ్యపేటరూరల్: గరికపాడు కేవీకే ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రతా కార్యక్రమంలో భాగంగా అనుమంచిపల్లి గ్రామంలో పెసర పైరు ప్రదక్షిణ క్షేత్రాన్ని రైతులతో కలిసి శాస్త్రవేత్తలు పరిశీలించారు. పెసర రకం (డబ్లుజీజీ 42) పల్లాకు తెగులు తట్టుకుంటుందని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రాజశ్రీ తెలిపారు. రుతుపవనాల కదలిక ఆలస్యమైనప్పుడు వరినాట్లకు ముందుగా పెసర పంట వేసుకుంటే అదనపు ఆదాయం లభించడంతోపాటు పచ్చిరొట్టగా కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు జ్యోతి, కాసవరం సప్లయిచానల్ చైర్మన్ యానాల గోపి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కాచవరం సప్లయి చానల్ చైర్మన్ యానాల గోపి



పెసర పైరును రైతులకు చూపిస్తున్న శాస్త్రవేత్తలు

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 31, వంగ 20, వంగ (గుండ్రం)18, బెండ 14, పచ్చిమిర్చి 20, బజ్జిమిర్చి 24, కాకర 15, బీర 12, క్యాబేజి 18, క్యారెట్ 48, దొండ 12, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 29, గోరుచిక్కుళ్లు, 18, దోస 12, సొర 6/5, పొట 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 26, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 24, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 48, కాప్సికం 47, బఠాణి కాయలు--, ఆకాకర 100, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 25, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, కాకరస్టార్ ---, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8, కోడిగుడ్డు -1 రూ.3.65

కోర్టు ఆవరణలో ఆటల పోటీలు

ఉత్సాహంగా పాల్గొంటున్న న్యాయవాదులు



కేరమ్స్ ఆడుతున్న సీనియర్ న్యాయవాదులు

జగ్గయ్యపేట: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు సిబ్బందికి, పోలీసు, న్యాయవాదులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. కేరమ్స్, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లలో పోటీలు నిర్వహిస్తున్నారు. నిత్యం కేసులతో బిజీగా ఉండే న్యాయవాదులు ఆటవిడుపుగా పోటీలకు హాజరవుతున్నారు. సీనియర్ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొనటంతో పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి.



బ్యాడ్మింటన్ ఆడుతున్న కోర్టు సిబ్బంది

డిప్యూటీ డీఎం హెచ్‌వో పీహెచ్‌సీ తనిఖీ



వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో సీతమ్మ గురువారం పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మండలంలో జరుగుతున్న వ్యాక్సినేషన్‌పై వైద్యాధికారి అనిల్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రికార్డులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. **-పెనుగంచిప్రోలు**

ఉచిత వైద్య శిబిరం



బండిపాలెం గ్రామంలో విజయవాడ కామినేని హాస్పటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హృద్రోగ నిపుణుడు డాక్టర్ వజ్రరావు బృందం 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంట్యాల లక్ష్మీపూర్ణచంద్రరావు, కార్యదర్శి జగ్గయ్య పాల్గొన్నారు.

- జగ్గయ్యపేటరూరల్

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

పెనుగంచిప్రోలు: మండలంలోని శివాపురం గ్రామంలోని లంబాడీ తండాలో సుమారు పదిలక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు టీడీపీ గ్రామ ప్రముఖులు గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ నుంచి 14వ ఆర్థిక సంఘం నిధులు ఐదు లక్షలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఏలూరి రమేష్, ఏలూరి శివాజి, చెరుకూరి శ్రీనివాసరావు, చెరుకూరి నరసింహారావు, ఏలూరి బాబు, దైదా శ్రీనివాసరావు, దారావత్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ దేవిజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

మండలంలోని మక్కపేట గ్రామానికి చెందిన షేక్ కబీర్ సాహెబ్‌కు 25వేల రూపాయలు, ఆళ్ల శివగోపికి 18వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరయ్యాయి. చెక్కులను గురువారం మండల తెలుగుయువత అధ్యక్షుడు మల్లెల శివ, డాక్టర్ కామినేని భూపాలరావు, లబ్ధిదారులకు అందజేశారు. **- వత్సవాయి**



మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టొరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

ఎస్సీ, ఎస్టీ, బీసీ రుణాలకు బ్యాంకర్లు సహకరించాలి

వీరులపాడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలకు సంబంధించి బ్యాంకర్లు సహకరించాలని ఎంపీడీవో కె. రామకృష్ణ అన్నారు. గురువారం వీరులపాడు మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 2016-17 సంవత్సరానికి సంబంధించి రుణాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ఈ నెల చివరి వారంలో జరుగుతుందన్నారు.

సమావేశంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



చైర్మన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు

నందిగామ: ప్రజలకు వైద్య సేవలందించడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వైద్యులను హెచ్చరించారు. గురువారం ఆమె స్థానిక వైద్యవిధాన పరిషత్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్ద యెత్తున నిధులు వెచ్చిస్తుందని, వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సమయ పాలన పాటించాలని, విధి నిర్వహణలో అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్‌తో మాట్లాడిన ఆమె వైద్యశాలకు కావల్సిన మౌలిక అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. తాను నిత్యం అందుబాటులో ఉంటానని, వైద్యశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని చెప్పారు.



'అంగన్‌వాడీ'ల తనిఖీ

స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం కంచికచర్ల మండలం మున్నలూరు, కునికినపాడు, కంచికచర్ల గ్రామాల్లో ఎంపీడీవో వై.పి.రెడ్డి పర్యటించారు. పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకాన్ని, అన్న అమృత హస్తం పథకాన్ని పరిశీలించారు. భోజన పదార్థాలను రుచి చూసి లబ్ధిదారులకు ఏమేరకు పౌష్టికాహారం అందుతుంది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. **- కంచికచర్ల రూరల్**



విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీవో రామకృష్ణ

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

వీరులపాడు : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని ఎంపీడీవో కె.రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం వీరులపాడు మండలం చెన్నారావుపాలెం గ్రామంలో సర్పంచ్ షేక్ తారాబితో కలసి గ్రామంలోని అంగన్‌వాడీ, ఎంపీయూపీ పాఠశాలలను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణతను సాధించే దిశగా బోధన ఉండాలన్నారు. ప్రభుత్వం విద్య కోసం వేలకోట్ల రూపాయలు కేటాయిస్తుందన్నారు. ఆయనతో పాటు మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యర్రగుంట కృష్ణారావు, నీటి సంఘం అధ్యక్షుడు కోడెల కుటుంబరావు, జుజ్జూరు సొసైటి అధ్యక్షుడు రాయల కోటేశ్వరరావుతోపాటు పలువురు ఉన్నారు.

పైపు లైన్లకు లీకులు

● మంచినీరు వృథా
● పట్టించుకోని అధికారులు

నందిగామ: నందిగామ మునిసిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగం అలసత్వం వల్ల పట్టణంలో మంచినీరు సక్రమంగా సరఫరా అవడం లేదు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్లు లీకులు వస్తున్నా పట్టించుకొనే వారు కరువయ్యారు. పాత బస్టాండ్, అశోక్‌నగర్, డీవీఆర్ కాలనీ, ఎన్‌ఎస్‌పీ కాలనీలలో మంచినీటి పైప్‌లైన్‌లకు పెద్దయెత్తున లీకులు ఏర్పడటంతో మంచినీరు వృథాగా పోతుంది. దీనిపై ఆయా ప్రాంతాల ప్రజలు పలుమార్లు మునిసిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకొనే వారు కరువయ్యారు. కొన్ని చోట్ల మంచినీటి పైప్‌లైన్లు డ్రెయిన్ల పక్కన ఉండడం వల్ల లీకులు అయిన చోట మురుగు మంచినీటిలో కలసి ప్రవహిస్తుంది. దీనివల్ల ప్రజారోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనిపై కొందరు కౌన్సిలర్లు నేరుగా ఇంజనీరింగ్ సిబ్బందికి మొరపెట్టుకున్నా మరమ్మతులు చేపట్టడం లేదు. ఎన్ని ఫిర్యాదుల చేసినా ఆ విభాగం నుంచి సరైన సమాధానం లభించడం లేదని పాలకవర్గ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, కమిషనర్ స్పందించి పట్టణంలో మంచినీటి పైప్ లైన్ల మరమ్మతులపై దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఎన్‌ఎస్‌పీ కాలనీలో వృథాగా పోతున్న మంచినీరు



పాత బస్టాండ్‌లో ...

లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

కంచికచర్లరూరల్: ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా సకాలంలో రుణాలు అందచేయాల్సిందిగా ఎంపీడీవో వై.పి.రెడ్డి, బ్యాంకర్లకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాలకు సం బంధించి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు మేనేజర్లకు, ఎంపిక కమిటీల సభ్యులకు అవగాహన సదస్సు జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి సంబంధించి పలువురు అభ్యర్థులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా రుణాలు అందచేయాలని కోరారు. ఈ సదస్సులో తహసీల్దార్ విజకుమార్‌తో పాటుగా పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

120 మందికి కంటి పరీక్షలు

చందర్లపాడు: కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని కాసరబాద గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరం 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 15 మందిని ఆపరేషన్‌లకు ఎంపిక చేశారు. ఈ వైద్యశిబిరాన్ని సర్పంచ్ కోడెల కృష్ణమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్కిసేవా సమితి అధ్యక్షులు యర్రగొర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలపై ఆందోళన చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నందిగామ: విద్యారంగ సమస్యలపై ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. గురువారం ఏఐఎస్‌ఎఫ్ నాయకుడు పరుచూరి రాజేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి పాఠశాలల బంద్ నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ పిలుపు మేరకు పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలలు మూసివేశారు. రాజేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యాపారంలా మారిందని, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. విద్యా సంస్థల అధినేతలు రాజకీయాలలో చేరి ప్రభుత్వ సహకారంతో దోపిడీ చేస్తున్నారన్నారు. తక్షణమే ఫీజులపై నియంత్రణ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఆవుల గోపీనాద్, ఉప్పుటూరి అరుణ్, సునీల్, నవీన్, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు

నందిగామ: అధికార మదంతో బీజేపీ నాయకులు దేశ వ్యాప్తంగా ఇతర సంస్థలపై దాడులు చేస్తున్నారని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏఐఎస్‌ఎఫ్ నాయకుడు పరుచూరి రాజేంద్ర హెచ్చరించారు. సేవ్ ఇండియా, చేంజ్ ఇండియా పేరుతో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో గుజరాత్‌లో జరుగుతున్న లాంగ్ మార్చ్‌పై బీజేపీ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ, ఇటీవల రాహుల్ గాంధీపై దాడి చేసిన బీజేపీ నాయకులు లాంగ్ మార్చ్‌పై దాడులు చేశారన్నారు. కేంద్రం అండతోనే ఈతరహా దాడులు జరుగుతున్నాయన్నారు. అధికారం శాశ్వతం కాదన్న సంగతి బీజేపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

కారు, బైక్ ఢీ: ముగ్గురికి గాయాలు

కంచికచర్ల: స్థానిక చెరువు కట్ట జాతీయ రహదారిపై గురువారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. మోటారు సైకిల్‌ను, కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో మల్లెల అశోక్, పెరుమాళ్ల స్వామి, ఏపూరి సుబ్బయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం గాయపడినవారిని విజయవాడ తరలించారు.



పాఠశాలలో ఎంఈవో పరిశీలన

మండలంలోని కోనాయపాలెం, బొబ్బిళ్లపాడు, చందర్లపాడు పాఠశాలలను ఎంఈవో ఎల్.చిట్టిబాబు, గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెలవులు పెడుతున్నారన్నారు. ఇక మీదట ముందస్తు సమాచారం ఇవ్వకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పాఠశాలలో బయోమెట్రిక్ హాజరును నమోదు చేయించే బాధ్యత హెచ్‌ఎంలదేనన్నారు. ఈకార్యక్రమంలో సీఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు. **- చందర్లపాడు**

ఎస్సీ, ఎస్టీ, బీసీ రుణాలకు బ్యాంకర్లు సహకరించాలి

వీరులపాడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలకు సంబంధించి బ్యాంకర్లు సహకరించాలని ఎంపీడీవో కె. రామకృష్ణ అన్నారు. గురువారం వీరులపాడు మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 2016-17 సంవత్సరానికి సంబంధించి రుణాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ఈ నెల చివరి వారంలో జరుగుతుందన్నారు.

సమావేశంలో ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



చైర్మన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు

నందిగామ: ప్రజలకు వైద్య సేవలందించడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వైద్యులను హెచ్చరించారు. గురువారం ఆమె స్థానిక వైద్యవిధాన పరిషత్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్ద యెత్తున నిధులు వెచ్చిస్తుందని, వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సమయ పాలన పాటించాలని, విధి నిర్వహణలో అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్‌తో మాట్లాడిన ఆమె వైద్యశాలకు కావల్సిన మౌలిక అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. తాను నిత్యం అందుబాటులో ఉంటానని, వైద్యశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని చెప్పారు.



'అంగన్‌వాడీ'ల తనిఖీ

స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం కంచికచర్ల మండలం మున్నలూరు, కునికినపాడు, కంచికచర్ల గ్రామాల్లో ఎంపీడీవో వై.పి.రెడ్డి పర్యటించారు. పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకాన్ని, అన్న అమృత హస్తం పథకాన్ని పరిశీలించారు. భోజన పదార్థాలను రుచి చూసి లబ్ధిదారులకు ఏమేరకు పౌష్టికాహారం అందుతుంది అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి సుజాత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. **- కంచికచర్ల రూరల్**



విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీవో రామకృష్ణ

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

వీరులపాడు : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని ఎంపీడీవో కె.రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం వీరులపాడు మండలం చెన్నారావుపాలెం గ్రామంలో సర్పంచ్ షేక్ తారాబితో కలసి గ్రామంలోని అంగన్‌వాడీ, ఎంపీయూపీ పాఠశాలలను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణతను సాధించే దిశగా బోధన ఉండాలన్నారు. ప్రభుత్వం విద్య కోసం వేలకోట్ల రూపాయలు కేటాయిస్తుందన్నారు. ఆయనతో పాటు మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యర్రగుంట కృష్ణారావు, నీటి సంఘం అధ్యక్షుడు కోడెల కుటుంబరావు, జుజ్జూరు సొసైటి అధ్యక్షుడు రాయల కోటేశ్వరరావుతోపాటు పలువురు ఉన్నారు.

పైపు లైన్లకు లీకులు

- మంచినీరు వృథా
- పట్టించుకోని అధికారులు

నందిగామ: నందిగామ మునిసిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగం అలసత్వం వల్ల పట్టణంలో మంచినీరు సక్రమంగా సరఫరా అవడం లేదు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్లు లీకులు వస్తున్నా పట్టించుకొనే వారు కరువయ్యారు. పాత బస్టాండ్, అశోక్‌నగర్, డీవీఆర్ కాలనీ, ఎన్ఎస్‌పీ కాలనీలలో మంచినీటి పైప్‌లైన్‌లకు పెద్దయెత్తున లీకులు ఏర్పడటంతో మంచినీరు వృథాగా పోతుంది. దీనిపై ఆయా ప్రాంతాల ప్రజలు పలుమార్లు మునిసిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకొనే వారు కరువయ్యారు. కొన్ని చోట్ల మంచినీటి పైప్‌లైన్లు డ్రెయిన్ల పక్కన ఉండడం వల్ల లీకులు అయిన చోట మురుగు మంచినీటిలో కలసి ప్రవహిస్తుంది. దీనివల్ల ప్రజారోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనిపై కొందరు కౌన్సిలర్లు నేరుగా ఇంజనీరింగ్ సిబ్బందికి మొర పెట్టుకున్నా మరమ్మతులు చేపట్టడం లేదు. ఎన్ని



ఎన్ఎస్‌పీ కాలనీలో వృథాగా పోతున్న మంచినీరు



పాత బస్టాండ్‌లో ...

ఫిర్యాదుల చేసినా ఆ విభాగం నుంచి సరైన సమాధానం లభించడం లేదని పాలకవర్గ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, కమిషనర్ స్పందించి పట్టణంలో మంచినీటి పైప్ లైన్ల మరమ్మతులపై దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

కంచికచర్లరూరల్: ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా సకాలంలో రుణాలు అందచేయాల్సిందిగా ఎంపీడీవో వై.పి.రెడ్డి, బ్యాంకర్లకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాలకు సం బంధించి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు మేనేజర్లకు, ఎంపిక కమిటీల సభ్యులకు అవగాహన సదస్సు జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి సంబంధించి పలువురు అభ్యర్థులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా రుణాలు అందచేయాలని కోరారు. ఈ సదస్సులో తహసీల్దార్ విజకుమార్‌తో పాటుగా పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

120 మందికి కంటి పరీక్షలు

చందర్లపాడు: కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని కాసరబాద గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరం 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 15 మందిని ఆపరేషన్‌లకు ఎంపిక చేశారు. ఈ వైద్యశిబిరాన్ని సర్పంచ్ కోడెల కృష్ణమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్కిసేవా సమితి అధ్యక్షులు యర్రగొర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలపై ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నందిగామ: విద్యారంగ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకుడు పరుచూరి రాజేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి పాఠశాలల బంద్ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ పిలుపు మేరకు పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలలు మూసివేశారు. రాజేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వ్యాపారంలా మారిందని, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. విద్యా సంస్థల అధినేతలు రాజకీయాలలో చేరి ప్రభుత్వ సహకారంతో దోపిడీ చేస్తున్నారన్నారు. తక్షణమే ఫీజులపై నియంత్రణ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవుల గోపీనాద్, ఉప్పుటూరి అరుణ్, సునీల్, నవీన్, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు

నందిగామ: అధికార మదంతో బీజేపీ నాయకులు దేశ వ్యాప్తంగా ఇతర సంస్థలపై దాడులు చేస్తున్నారని, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏఐఎస్ఎఫ్ నాయకుడు పరుచూరి రాజేంద్ర హెచ్చరించారు. సేవ్ ఇండియా, చేంజ్ ఇండియా పేరుతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుజరాత్‌లో జరుగుతున్న లాంగ్ మార్చ్‌పై బీజేపీ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ, ఇటీవల రాహుల్ గాంధీపై దాడి చేసిన బీజేపీ నాయకులు లాంగ్ మార్చ్‌పై దాడులు చేశారన్నారు. కేంద్రం అండతోనే ఈతరహా దాడులు జరుగుతున్నాయన్నారు. అధికారం శాశ్వతం కాదన్న సంగతి బీజేపీ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

కారు, బైక్ ఢీ: ముగ్గురికి గాయాలు

కంచికచర్ల: స్థానిక చెరువు కట్ట జాతీయ రహదారిపై గురువారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. మోటారు సైకిల్‌ను, కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో మల్లెల అశోక్, పెరుమాళ్ల స్వామి, ఏపూరి సుబ్బయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం గాయపడినవారిని విజయవాడ తరలించారు.



పాఠశాలలో ఎంఈవో పరిశీలన

మండలంలోని కోనాయపాలెం, బొబ్బిళ్ల పాడు, చందర్లపాడు పాఠశాలలను ఎంఈవో ఎల్.చిట్టిబాబు, గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెలవులు పెడుతున్నారన్నారు. ఇక మీదట ముందస్తు సమాచారం ఇవ్వకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పాఠశాలలో బయోమెట్రిక్ హాజరును నమోదు చేయించే బాధ్యత హెచ్ఎంలదేనన్నారు. ఈకార్యక్రమంలో సీఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు. **- చందర్లపాడు**

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనే రాజు నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1: నేనే రాజు
స్క్రీన్ 2 : జయ జానకి
శ్రీనివాస ఏసీ : లై

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	9 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	9 వరకు	275238	9848824365

'జీడీఎస్'లను టార్గెట్ల పేరుతో వేధించవద్దు



ఎమ్మెల్యే సౌమ్యకు వినతిపత్రం అందచేస్తున్న తపాలా ఉద్యోగుల యూనియన్ నాయకులు

నందిగామ: గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్)లకు ఎనిమిది గంటల పని కల్పించి, రెగ్యులరైజ్ చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యూ) విజయవాడ డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించటం మానుకోవాలన్నారు. తమ సమస్యలను ఈ నెల 15వ తేదీ లోగా పరిష్కరించని పక్షంలో దేశ వ్యాప్తంగా నిరవధికంగా సమ్మె చేయనున్నట్లు చెప్పారు. తమ సమస్యల పరిష్కారానికి, ఆందోళనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతూ తపాలా ఉద్యోగులు గురువారం ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ విజయవాడ డివిజన్ అధ్యక్షుడు బి.రామారావు, కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, కోశాధికారి డి.రఘుబాబు, ఏపీ డివిజన్ ఉపాధ్యక్షులు ఎం.వెంకట రెడ్డి, సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎన్ఆర్‌జీఎస్ పనుల గుర్తింపు త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీవో రమాదేవి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే గుర్తించాలని, ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయి, దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత, ఫీల్డ్ అసిస్టెంట్‌లదేనన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీపీ జయపాల్, టెక్నికల్ అసిస్టెంట్ మూర్తి, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

- వీరులపాడు

పేదరిక నిర్మూలనే ధ్యేయం

● ఆర్ఆర్‌సీ కోఆర్డినేటర్

వీరులపాడు : పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఆర్ఆర్‌సీ కోఆర్డినేటర్ పార్థసారథి అన్నారు. గురువారం సాయంత్రం వీరులపాడు వెలుగు కార్యాలయంలో చిన్న వర్తకుల సంఘం కిరాణా షాపులపై వర్క్‌షాపు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆర్ఆర్‌సీ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి గ్రామంలోని కిరాణా వర్తకులకు తక్కువ ధరకు సరుకులను పంపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం జిల్లాలోని పలు మండలాల్లో రూరల్ రిటైల్ వర్తక సంఘాలు నడుపుతున్నారని, వాటి ద్వారా పలు గ్రామాల్లో డ్వాక్రా సంఘాల మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. మండలంలోని జుజ్జూరులో ఏర్పాటు చేసిన చిల్లర వర్తక సంఘం దుకాణాన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని పలు మండలాల్లో త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీను, ఆర్ఆర్‌పీ కోఆర్డినేటర్ రామారావు, చందర్లపాడు ఆర్ఆర్‌పీ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఏపీఎం శోభన్‌బాబు, సుబ్రమణ్యంతోపాటు పలువురు పాల్గొన్నారు.

'మీ ఇంటికి మీభూమి'లో అర్జీలు

వీరులపాడు : వీరులపాడు మండలం జయంతిలో గురువారం మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి పలువురు రైతులు తహసీల్దార్ రాజకుమారికి అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గువ్వల సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు కోటేరు శివారెడ్డి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు శెట్టిపల్లి గంగాధర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ చిదిరాల సత్యనారాయణరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

జూదరులకు జైలు, జరిమానా

కంచికచర్లరూరల్: ఆరుగురు జూదరులకు వారం రోజుల జైలు, మూడు వందల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై కె.ఈశ్వరరావు చెప్పారు. కొద్ది రోజుల క్రితం పరిటాలలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి విదితమే. నిందితులను గురువారం నందిగామ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి జైలు, జరిమానా విధించినట్లు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 14 మందిలో పది మందికి ఒక రోజు, ఒకరికి రెండు రోజులు, ఇద్దరికి మూడు రోజుల వంతున మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై చెప్పారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	30	30	ఉల్లిపాయలు	29	28
వంగ	20	22	గోరు చిక్కుళ్ల	18	18
బెండ	14	13	దోస	12	14
పచ్చిమిర్చి	27	27	సొరకాయ	6	6
బజ్జీ మిర్చి	22	22	అరటికాయ	7	8
కాకర	14	15	చామ దుంప	26	26
బీర	12	12	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	18	17	కంద	25	26
క్యాబేజీ	16	15	బీట్‌రూట్	24	25
క్యారెట్	49	49	కీరదోస	18	18
దొండ	12	13	బీన్స్	48	48
బంగాళ దుంప	13	13	కాప్సికం	48	48
			చిలకడ దుంప	22	22

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

నందిగామరూరల్ : వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ప్రజలు ఎన్నడూ మరువరని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాగల్లు దళితవాడ ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ప్రమీలారాణి, శ్యామల, లక్ష్మీలను పాఠశాల ఎస్ఎంసీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులు, తల్లిదండ్రుల మన్ననలు పొందుతారని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఎస్ఎంసీ ఛైర్మన్ డి. సాయి అన్నారు. ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోట కనకయ్య, ఉపాధ్యాయులు చక్రపాణి, రామకృష్ణ, పాల్గొన్నారు.



భూసమస్యలపై రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

గ్రామసభలతో భూసమస్యలు పరిష్కరించుకోవాలి

నందిగామరూరల్: దీర్ఘకాలిక భూసమస్యల పరిష్కారం కోసం రైతులు గ్రామసభల ద్వారా పరిష్కరించుకోవాలని పల్లగిరి సర్పంచ్ వేల్పుల భిక్షాలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పల్లగిరి, సత్యవరం గ్రామాల్లో జరిగిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభల ద్వారా భూ సమస్యలపై 39 అర్జీలు అందజేశారని తహసీల్దార్ శ్రీరామకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాల అందజేత

నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కురాకుల వెంకట్రావు సౌజన్యంతో గురువారం కంచెల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, కోశాధికారి రామినేని రామారావు, రామిరెడ్డి శ్రీధర్, మారం వెంకట సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - నందిగామ రూరల్



ఆందోళన చేస్తున్న ఉమా కాలనీవాసులు

కాలనీవాసుల ఆందోళన

● తమ నివాస స్థలాల్లో అపార్టుమెంట్లు నిర్మించవద్దు

నందిగామ: తమ నివాస స్థలాల్లో ప్రభుత్వం అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేయాలని నిర్ణయించడం సరికాదని పట్టణంలోని ఉమా కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలన్న సంకల్పంతో దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 2,200 దరఖాస్తులు అందడంతో స్థలాభావం వల్ల ఉమా కాలనీ ఖాళీ చేయించి అపార్ట్‌మెంట్ నిర్మాణాలు చేపట్టి పేదలకు ఇళ్లు నిర్మించాలని భావించింది. అందులో ఉమా కాలనీవాసులకు ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంపై మండిపడ్డ ఉమా కాలనీ వాసులు గురువారం ఆందోళన చేపట్టారు. సుదీర్ఘకాలంగా తాము నివాసముంటున్న ప్రాంతాన్ని ఖాళీ చేయించడం సరికాదని, తక్షణమే ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బోరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

ఆంధ్రజ్యోతి
17
జగ్గయ్యపేట
కృష్ణా ● శుక్రవారం 11 ఆగస్టు, 2017
జగ్గయ్యపేట । పెనుగంచిప్రోలు । వత్సవాయి

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,000 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,306 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,500 (కేజీ)

వైశ్య కార్పొరేషన్ త్వరితగతిన ఏర్పాటు చేయాలి

జగ్గయ్యపేట: ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నూకల సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎంతోకాలంగా ఆర్యవైశ్య సంఘాలు పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని ఆరోపించారు. ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చినందున ప్రభుత్వం స్పందించాలని లేకుంటే టీడీపీకి ఓటు బ్యాంకుగా ఉన్న వైశ్యులు వైసీపీ వైపుకు వెళ్తారని అన్నారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించకుంటే పార్టీని వదులుకునేందుకు సిద్ధమేనన్నారు.

పైపులైన్ ధ్వంసం- నిలిచిన సరఫరా

జగ్గయ్యపేట: పట్టణ శివారు పద్మావతినగర్ వద్ద వాటర్‌వర్క్స్ నుంచి పట్టణంలో వివిధ ట్యాంకులను నీటిని పంప్ చేసే పైపులైన్ ధ్వంసం కావటంతో పట్టణంలో వివిధ ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పద్మావతి నగర్ వద్ద భారీ వాహనాల రద్దీతో ఏదో ఒక చోట తరచు పైపులైన్ ధ్వంసమవుతూ వస్తోంది. గురువారం పైపులైన్‌కు జరుగుతున్న మరమ్మతు పనులను ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్, కమిషనర్ వెంకటరమణతో కలిసి పరిశీలించారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి నీటి సరఫరా పునరుద్ధరించాలని అక్బర్ ఆదేశించారు. కార్యక్రమంలో చలం, ఇంటూరి చిన్నా, ప్రభాకర్, మదార్‌సాహెబ్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

జగ్గయ్యపేట: పలు విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పట్టణంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో ఓ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సును రోడ్డుపై నిలిపి వేయటంతో పోలీసులు విద్యార్థి నేతలు రామకృష్ణ, రాము, ప్రణయ్ తదితరులను అదుపులోకి తీసుకున్నారు. స్కూల్స్, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు.

ప్రజల ముంగిటకు న్యాయసేవలు

సంచార వాహనంలో గ్రామాలకు తరలిన న్యాయమూర్తి



సంచార వాహనంలో గ్రామాలకు వెళ్తున్న న్యాయమూర్తి జాకబ్

జగ్గయ్యపేట: ప్రజల ముంగిట న్యాయసేవలు అందించేందుకు సంచార న్యాయ సేవా వాహనాలను ఏర్పాటు చేసినట్లు మండల లీగల్ సర్వీసెస్ ఆథారిటీ చైర్మన్ జాకబ్ చెప్పారు. గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గంలో న్యాయ సేవా వాహనం ద్వారా పలు గ్రామాల్లో శిబిరాలు నిర్వహించారు. జగ్గయ్యపేట, చిల్లకల్లు, ముక్త్యాల, పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు గ్రామాల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు. బాధితులకు ఉచిత సలహాలు ఇవ్వటంతో పాటు అవసరమైన వారి తరపున వాదించేందుకు న్యాయవాదిని ఏర్పాటు చేస్తారని బార్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. కార్యక్రమంలో బార్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

జగ్గయ్యపేటరూరల్: వేదాద్రి, లక్ష్మీనరసింహస్వామివారి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఆళహర తిరుమల గొడవర్తి గోపాలకృష్ణమాచార్యులు, వనజా దంపతులు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారని ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు స్వామివారి శేషవస్త్రం ప్రసాదం అందజేశారు. ఆలయ అర్చకుడు శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



ఈవోకు విరాళం అంద జేస్తున్న దాతలు

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



కేవీఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులను ప్రారంభిస్తున్న పాఠశాల విద్యా శాఖ కమిషనర్ సంధ్యారాణి



ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

పెనుగంచిప్రోలు : దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు కాకాని మురళికృష్ణ, వెలిగేటి కరుణ్, శ్రీలక్ష్మీ దంపతుల సౌజన్యంతో స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదులను పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కె సంధ్యారాణి, పాఠశాలలోని డిజిటల్ తరగతులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఎంతో పెరిగాయన్నారు. దానికితోడు దాతలు కూడా తమ సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు. గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు కాకాని మురళికృష్ణ, వెలిగేటి కరుణ్ శ్రీలక్ష్మీ దంపతులను శ్రీరాం రాజగోపాల్, కమిషనర్ సంధ్యారాణిలు, గ్రామస్థులు సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి పాఠశాలలో నాణ్యమైన బోధన కొరకు ఎన్ఆర్ఐల సహకారంతో డిజిటల్ తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు సంధ్యారాణి తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 70 పాఠశాలలో ఎన్ఆర్ఐల సహకారంతో డిజిటల్ తరగతులకు ప్రొజెక్టర్లు, కంప్యూటర్లను ఏర్పాటు చేసినట్లు ఉత్తర అమెరికా ప్రవాసా భారతీయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి కోమటి జయరాం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, ఎంపీపీ వెల్ది జ్యోతి, డీసీ చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య, గ్రామీణాభివృద్ధి సహాయ సంచాలకుడు హరిప్రసాద్, హెచ్ఎం ఆళ్ల రాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ బాడిశ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డీఏవీ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్



వ్యాక్సినేషన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

జగ్గయ్యపేట: పట్టణ పరిధిలో వీఎస్సీ టౌన్‌షిప్‌లోని డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో గురువారం 500 మంది విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఎంఆర్ వ్యాక్సిన్‌లను వేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదనరావు పర్యవేక్షణలో వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్ నిర్వహించింది.

నేడు లిటిల్‌ఏంజెల్స్ హైస్కూల్‌లో....

స్థానిక లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. తమ స్కూల్ పిల్లలతో పాటు ఇప్పటివరకు వ్యాక్సిన్ వేయించుకోని ఇతర పాఠశాలల పిల్లలకు అవకాశం ఉందని, ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

చత్రపతి శివాజి చిత్రపటానికి క్షీరాభిషేకం

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని షేర్‌మహమ్మద్‌పేట గ్రామంలో చత్రపతి శివాజి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పట్టణంలోని రామాంత పూర్‌లో శివాజి విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు చెప్పుల దండ వేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహానికి చెప్పుల దండ వేసిన వారికి తెలంగాణ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యక్షత్రియ మరాట సామాజిక వర్గాలకు చెందిన ఎల్లోజి జాదవ్ మోరే వినోద్, నరసింహారావు, వెంకటి, సోమరాజు, పూర్ణయ్య, శివాజి తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడికి వితరణ

భార్య జ్ఞాపకార్థం క్యూలైన్ ఏర్పాటు



ముత్యాలమ్మ గుడిలో ఏర్పాటు చేసిన క్యూలైన్

జగ్గయ్యపేట: పట్టణానికి చెందిన ప్రముఖ ఆకౌంటెంట్ చేడే శ్రీరంగం తన భార్య లక్ష్మీ కుమారి జ్ఞాపకార్థం రూ.50 వేలు వెచ్చించి స్థానిక ముత్యాలమ్మ దేవస్థానంలో క్యూలైన్ ఏర్పాటు చేశారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఈ క్యూలైన్‌ను దేవస్థానం కమిటీ భక్తుల సౌకర్యార్థం వినియోగంలోకి తెచ్చింది. అమ్మవారి భక్తుడైన శ్రీరంగం దేవస్థానం కమిటీ విజ్ఞప్తి మేరకు క్యూలైన్‌ను ఏర్పాటు చేయించారు. శ్రీరంగాన్ని కమిటీ చైర్మన్ అప్పన మణికుమార్, ఉపాధ్యక్షుడు కొత్తా రమేష్‌కుమార్, అప్పన పిచ్చయ్య, యర్రా శ్రీను, నోముల శివ తదితరులు అభినందించారు.

చట్టం ముందు అందరూ సమానమే

అదనపు న్యాయమూర్తి జాకబ్



అనిగండ్లపాడు న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి జాకబ్

పెనుగంచిప్రోలు: చట్టం ముందు అందరు సమానమేనని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని. జగ్గయ్యపేట మొదటి తరగతి అదనపు న్యాయమూర్తి జాకబ్ పేర్కొన్నారు. మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామయ్య అధ్యక్షతన గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి జాకబ్ మాట్లాడుతూ ప్రతి చిన్న విషయాలకు కోర్టుల దాక రాకుండా గ్రామాల్లోని పెద్దల సమక్షంలో శాంతి యుతంగా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. గ్రామాల్లో అక్షరాస్యత పెరిగేందుకు గ్రామ ప్రముఖులు తగిన చొరవ తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏజీపీ కొల్లి స్టాలిన్, గ్రామ ప్రముఖులు అత్తలూరి అచ్యుతరావు, కనకపూడి భాస్కరరావు, పొందూరి శ్రీనివాసరావు, ఎస్సై అవినాష్, గ్రామప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 11వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 11వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనే రాజు..నేనే మంత్రి
తిరుమల - లై
సత్యనారాయణ - జయ జానకి నాయక
మినీసత్యనారాయణ - దర్శకుడు

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

నూజివీడు రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ స్థాయి విద్యనందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు మీర్జాపురం జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న క్రీడాప్రాంగణాల అభివృద్ధి పనులను, మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. మరుగుదొడ్లకు నిరంతర నీటిసదుపాయాన్ని కల్పించడంతో పాటు పాఠశాలకు రంగులు వేయించాలని, వంటగది నిర్మాణాన్ని తక్షణమే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పక్కన ఆక్రమణలను తక్షణమే తొలగించాలని తహసీల్దార్‌కు ఆదేశించారు. తాగునీరు సక్రమంగా అందడం లేదని కలెక్టర్ దృష్టికి తీసు కురాగా పంచాయతీ సర్పంచ్ కలపాల నాగమణి, ఎంపీడీవో పి.అనురాధలతో ఆయన మాట్లాడి తక్షణమే పాఠశాలకు పంచాయతీ కుళాయి ప్రత్యేకం గా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్డీవో చెరుకూరి రంగయ్య, మండలప్రత్యేక అధికారి కె.వి.వి సత్యనారాయణ, తహసీల్దార్ డి.వనజాక్షి, ఇరిగేషన్ ఏఈ విజయ్‌కుమార్, ఏపీవో జె.రామారావు పాల్గొన్నారు.



మీర్జాపురం పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ప్రతి గ్రామంలో ఐదు నీటి గుంటలు తవ్వాలి

ప్రతి గ్రామంలో ఐదు నీటి గుంటలు తవ్వడంతో పాటు విధిగా మొక్కలు నాటాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. మీర్జాపురం గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో పి.అనురాధ, డ్వామా ఏపీడీవో కె.ఎమ్.నాధ్, ఏపీవో జె.రామారావులతో మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలు అడిగితెలుసుకున్నారు. మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం గురించి తెలుసుకుని, ఓడీఎఫ్ మండలంగా ఎప్పటిలోగా ప్రకటిస్తారని ఎంపీడీవోను ప్రశ్నించారు. స్త్రీనిధి, డ్వాక్రా మహిళలకు రుణాల మంజూరు, ఎన్టీఆర్ గృహనిర్మాణంపై ఆయన ఆరా తీశారు. ఇకపై వారంలో మూడురోజుల పాటు జిల్లా స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటించడంతో పాటు ఒక రాత్రి ఆ గ్రామంలోనే బస చేసి అక్కడ సమస్యలను తెలుసుకుంటారన్నారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ఆక్రమణలను తక్షణమే తొలగించి తుక్కులూరు బైపాస్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. 'నత్తనడకన బైపాస్‌రోడ్డు నిర్మాణం' శీర్షికన ఆంధ్రజ్యోలో కథనం ప్రచురితమైన నేపథ్యంలో నూజివీడు విచ్చేసిన కలెక్టర్‌కు గ్రామస్థులు అన్నే సురేష్, కారుమంచిరాజు, బడిపాటి ప్రభాకర్‌రావు ఆక్రమణల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పై విధంగా స్పందించారు. రోడ్డు పక్కన గృహాలను తొలగించి త్వరితగతిన బైపాస్‌రోడ్డు నిర్మాణం జరిగేలా చూడాలని ఆర్డీవో చెరుకూరి రంగయ్య, తహసీల్దార్ డి.వనజాక్షిలకు కలెక్టర్ ఆదేశించారు.

పౌరసరఫరాల గోడౌన్ తనిఖీ

నూజివీడు టౌన్ : పౌరసరఫరాల శాఖ గోదాము వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంపై కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. గోడౌన్ లోపలికి వెళ్ళేందుకు కనీసం మెట్లు ఏర్పాటు చేసుకోరా.. అంటూ?సిబ్బందిని ప్రశ్నించారు. నూజివీడులో సుడిగాలి పర్యటన జరిపిన కలెక్టర్ పౌరసరఫరాల గోడౌన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి స్టాకు రికార్డులను పరిశీలించారు. బియ్యం, పంచదార, కందిపప్పు బస్తాలను ఎలక్ట్రానిక్ కాటాపై ఉంచి, స్వయంగా బరువును పరిశీలించారు. డీలర్లందరూ గోడౌన్‌వద్దకు వచ్చి బియ్యం తీసుకువెళ్ళేలా చూడాలని ఆర్డీవోకి సూచించారు. గోడౌన్ ఆవరణలో వీధిలైట్లు లేవని హమాలీలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి తక్షణం వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు.

రుణ లబ్ధిదారుల ఎంపిక 16 నుంచి

నూజివీడు రూరల్ : వివిధ కార్పొరేషన్ రుణాల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ 16వ తేదీ నుంచి చేపడుతున్నట్లు ఎంపీడీవో పి.అనురాధ తెలిపారు. బ్యాంకర్లు, స్క్రీనింగ్ కమిటీ సభ్యులతో గురువారం ఆమె సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో 349 యూనిట్లు లక్ష్యం కాగా, 2,569 మంది లబ్ధిదారులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా 100 యూనిట్లకు 458 అర్జీలు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 15 యూనిట్లకు 350, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 128 యూనిట్లకు 948 మంది, బీసీ కార్పొరేషన్ ద్వారా 100 యూనిట్లకు 670 అర్జీలు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆరు యూనిట్లకు 75మంది అర్జీలు దాఖలు చేశారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించి, బ్యాంకర్లకు లబ్ధిదారుల పేర్లు పంపించడం జరుగుతుం దన్నారు. నూజివీడు ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి కె.వి.వి సత్యనారాయణ, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బాణావతు భద్రు, ఇండియన్ బ్యాంకు మేనేజరు నారాయణ, పలుశాఖల బ్యాంకుమేనేజర్లు, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ

ముసునూరు : వివిధ కార్పొరేషన్ల రుణాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ మల్లిపెద్ది విజయ మధు సూదనరావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి లబ్ధిదారుల ఎంపికపై సమన్వయ కమిటీ సమావేశాన్ని ఎంపీడీవో కె.పార్థసారథి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 280 యూనిట్లకు రుణాలు మంజూరు అయ్యాయని, లబ్ధిదారుల ఎంపికను ప్రజాప్రతినిధులు, అధి కారులు నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. జడ్పీటీసీసభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, ఆయా బ్యాంకుల మేనేజర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు ప్రణాళికాబద్ధ చర్యలు

ముసునూరు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో కె.పార్థసారథి, ఈవోపీఆర్డీ పి.శంకరరావు తెలిపారు. ముసునూరు ప్రధాన రహదారికి ఇరువైపుల ఎక్స్‌కవేటర్‌తో డ్రైనేజిపూడిక తీత పనులను పంచాయతీ సర్పంచ్ రేగులగోపాలకృష్ణ ఆధ్వర్యంలో గురవారం చేపట్టారు. ఈ పనులను ఎంపీడీవో, ఈవోపీఆర్డి పరిశీలించారు. డ్రైనేజీలను అభివృద్ధి చేసేందుకు సర్పంచ్, కార్యదర్శులు సమన్వయంతో చర్యలు తీసుకునేవిధంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా గ్రామాల్లో పంచాయతీ, వైద్యఆరోగ్యశాఖ సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



మొర్సపూడిలో గ్రామసభ, ఆక్రమణల తొలగింపు

మొర్సపూడిలో ఆక్రమణల తొలగింపు

నూజివీడు రూరల్ : మొర్సపూడిలో డొంక రోడ్డు ఆక్రమణలపై ఆంధ్రజ్యోతిలో ఇటీవల కథనం ప్రచరించడంతో తహసీల్దార్ వనజాక్షి స్పందించారు. ఆక్రమణల తొలగింపునకు గురువారం ఆమె చర్యలు చేపట్టారు. డొంకరోడ్డులో కొత్తగా ఆక్రమణలు జరగకుండా ఖాళీస్థలాల్లో మొక్కలు నాటిస్తానన్నారు. మండల సర్వేయర్ రవీంద్ర, వీఆర్వో పాండురంగారావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వనిత, గ్రామస్థులు పాల్గొన్నారు. రూరల్ ఏఎస్సై ఎస్.ఆర్.కె రెడ్డి సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.

మీ ఇంటికి మీ భూమిలో 34 అర్జీలు

నూజివీడు రూరల్ : మొర్సపూడిలో మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని తహసీల్దార్ డి.వనజాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టాదార్‌పాస్ పుస్తకాల కోసం 20 అర్జీలు, అడంగల్ సవరణ కోసం పది అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈనెల 24వ తేదీ ఎమ్ఎన్‌పాలెంలో మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ

ఆగిరిపల్లి : మూడోవిడత మీఇంటికి మీభూమిలో భాగంగా గురువారం సీతారాంపురం, కొత్తఈదర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రెండుగ్రామాల్లో ఆరుగురు రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. కౌలురైతుకు రుణఅర్హత పత్రం అందజేశారు. సీతారాంపురం గ్రామసర్పంచ్ అత్తి మురళీ, కొత్తఈదర గ్రామ ఉప సర్పంచ్ బెక్కం రాజగోపాలరావు, ఎంపీటీసీ సభ్యురాలు సాగిపద్మావతి, ఈవో జోగి రాంబాబు, ఆర్ఐ పి.విజయలక్ష్మి, వీఆర్వో ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్

నూజివీడు రూరల్: దిగవల్లి పీహెచ్‌సీ పరిధిలో ఐదో రోజు ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. డాక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ యనమదల, బత్తులవారిగూడెం, మర్రిబంధం, సీతారాంపురం, ఎంఎన్‌పాలెం గ్రామాల పరిధిలో మొత్తం 1352మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌వేయటం జరిగిందన్నారు. మరో మూడు రోజులు వ్యాక్సినేషన్ వేస్తామన్నారు.

స్మార్ట్ గ్రామాల్లో అధికారుల తనిఖీలు

ఆగిరిపల్లి : మండలంలో గురువారం జరిగిన స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గ్రామప్రత్యేక అధికారులు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పథకాల పని తీరును తనిఖీ చేశారు. ఈదర లో ఎంపీడీవో గౌసియాబేగం స్వచ్ఛాంధ్ర మిషన్ ప్రత్యేక అధికారి ప్రవీణ గ్రామంలో పర్యటించి పారిశుధ్య మెరుగుకు అధికారులకు సూచనలిచ్చారు. ఈవోపీఆర్డి జి. వెంకటరత్నం, సర్పంచ్ వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు రూ.1.04 కోట్లు మంజూరు

ఆగిరిపల్లి : ఆగిరిపల్లి ఎం.వి.ఎన్ అండ్ వై.వి.ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.1.04 కోట్ల ఆర్ఐడీఎఫ్ నిధులు మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేదాంతం వెంకటశివయ్య తెలిపారు. ఈ నిధులతో కళాశాలలో ఎనిమిది అదనపు తరగతి గదుల నిర్మాణం చేస్తామన్నారు. కొత్తభవనంలోకి కళాశాల ల్యాబ్‌లను తరలిస్తామన్నారు. ఇంటర్ అడ్మిషన్‌ల గడువు ఈనెల 16వ తేదీ వరకు పొడిగించామన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ బీసీ అండ్ ఎంటి గ్రూపుల్లో చేరే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

భూసమస్యలు పరిష్కరించుకోండి

చాట్రాయి : భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని చేపట్టిందని, అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం కోరారు. పోలవరంలో గురువారం మీఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. 80మంది రైతులు తమ భూమిరికార్డుల్లో తప్పులు సరిచేయాలని దరఖాస్తులు అందజేశారు. సర్పంచ్ సత్యనారాయణరాజు, టీడీపీ నేత మరిడి వెంకటేశ్వరరావు, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

చనుబండలో స్మార్ట్ విలేజ్

చాట్రాయి : స్మార్ట్‌విలేజ్‌లో భాగంగా చనుబండ మెయిన్ ఎలిమెంటరీ పాఠశా లను గురువారం గ్రామప్రత్యేక అధికారి, ఈవోపీఆర్డీ ప్రభాకర్‌రావు తనిఖీచేశారు. విద్యార్థుల్లోని విషయపరిజ్ఞానాన్ని పరిశీలించి అభినందించారు. పాఠశాలను ఎంతో ఆదర్శవంతంగా నిర్వహిస్తున్న హెచ్ఎం రత్తయ్య, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

చాట్రాయి: పోలవరం పంచాయతీ కార్యాలయం సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగం తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు, అన్న అమృతహస్తం రికార్డులు పరిశీలించి అంగన్‌వాడీ కార్యకర్తకు తగిన సూచనలు చేశారు. వీఆర్వోలు కాంతారావు, సుదర్శనం పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

వంకాయ- రూ.19	చామదుంప - రూ.27
బెండ - రూ.13	ఉల్లిపాయలు - రూ.30
బీర - రూ.12	క్యారెట్ - రూ.51
టమాట - రూ.31	దొండ - రూ.15
పచ్చిమిర్చి - రూ.28	కంద - రూ.28
బంగాళదుంప - రూ.16	కాకర - రూ.16

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్

ముసునూరు: రమణక్కపేట పీహెచ్‌సీ పరిధిలోని పాఠశాలల్లోని విద్యార్థులకు, 15 ఏళ్ల లోపు పిల్లలకు మిజిల్స్ రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రమణక్కపేట పీహెచ్‌సీ వైద్యాధికారిణి అనూష అన్నారు. గురువారం సూరేపల్లి గొల్లగూడెంలోని సబ్‌సెంటర్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ముద్దరబోయిన

పేదల సొంతింటి కల నిజం

ముసునూరు : పేదల సొంతింటి కలను చంద్రబాబు ప్రభుత్వం నెరవేరుస్తోందని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మం డలంలో ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణానికి గురువారం ఆయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ పరిధిలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి 2,200 గృహాలు, 2017 సంవత్సరానికి 1064 గృహాలు మంజూరు కాగా, మిగిలిన 1036 గృహాలకు ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు. ఈ గృహాలు త్వరలోనే మంజూరవుతాయన్నారు. ఎంపీపీ మల్లిపెద్ది విజయ మధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వ రరావు, డీసీ ఛైర్మన్ నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు దేవినేని ఢలరామ్, సొసైటీ అధ్యక్షులు రంగు ఆంజనేయులు, టీడీపీ నాయకులు పిచ్చియ్య, గంగారామ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వేల్పుచర్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ సత్యనారాయణ

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

ముసునూరు : గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మండల ప్రత్యేక అధికారి వి.ఎస్.సత్యనారాయణ అన్నారు. స్మార్ట్‌విలేజ్‌లో భాగంగా వేల్పుచర్లలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను, గ్రామంలో పారిశుధ్య పరిస్థితిని ఎంపీడీవో కె.పార్థసారథితో కలిసి ఆయన పరిశీలించారు. మాతా శిశుమరణాలు పూర్తిస్థాయిలో నివారించే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయవంతానికి కృషి చేయాలన్నారు. మధ్యాహ్నం భోజన పథకం రుచికరంగా అందించడంతో పాటు ఈ పథకంలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు సర్పంచ్, కార్యదర్శులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామప్రత్యేక అధికారి రాంబాబు, సర్పంచ్ మేరుగు తేరేజమ్మ తదితరులు పాల్గొన్నారు.



అన్నఅమృత హస్తం పరిశీలన

నూజివీడు టౌన్ : ప్రతిఒక్కరికి పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీడీపీవో మంగమ్మ ఆదేశించారు. వెలమపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు, అంగన్‌వాడీలో బాలింతలకు అందిస్తున్న భోజనం నాణ్యతను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యంతో చేపట్టిన అన్న అమృతహస్తాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.



ఎస్.ఆర్.ఆర్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా



ముసునూరులో విద్యార్థుల ఆందోళన

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నూజివీడు టౌన్ : నూజివీడు డివిజన్‌లో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు నూజివీడు ఎస్.ఆర్.ఆర్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఆందోళన నిర్వహించారు. జీవో.14 ను రద్దు చేసి మాతృ భాషలోనే విద్యా బోధన జరిగేలా చూడాలని, హాస్టల్ మెస్‌చార్జీలు పెంచాలని, కాస్మోటిక్‌చార్జీలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు అనిల్, శ్రీను, ఎస్ఎఫ్ఐ నాయకులు లెనిన్, కృష్ణంరాజు, నాగేశ్వరరావు, పీడీఎస్‌యు నాయకులు బి. రమేష్, కె.సింధు, డి. రవితేజ తదితరులు పాల్గొన్నారు

ముసునూరులో

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి గరికే అఖిల్ డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య పిలుపు మేరకు గురువారం మండలం లోని జడ్పీ, ఎంపీయూపీ, ఎంపీపీ పాఠశాలతో పాటు ప్రైవేట్‌పాఠశాలలను ఏఐఎస్ఎఫ్ నాయకులు మూసి వేయించారు. స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా సమగ్ర చట్టం చేయాలని, మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే ప్రక్రియను మానుకోవాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెస్ చార్జీలను పెంచే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. నాయ కు లు రవి కుమార్, రాజు, మనోజ్, సతీష్, కల్యాణ్, శివ, వంశీ పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

విద్యారంగం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆగిరిపల్లిలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జడ్పీపాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మూసి వేయించారు. దశల వారీగా ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే చర్యలను నిలిపివేయాలని కోరారు.

విస్సన్నపేటలో..

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వ రరావు తెలిపారు. గురువారం విస్సన్నపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలన్ని మూసి వేయించి బంద్ విజయవంతం చేశామన్నారు.

పాఠశాలల్లో ఖాళీల వివరాలు అందజేయాలి

నూజివీడు టౌన్ : జడ్పీ ఉనత పాఠశాలల్లో ఖాళీల వివరాలను తక్షణం అందించాలని డీవైఈవో రవిసాగర్ ఆదేశించారు. డివిజన్‌లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులతో గురువారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన బదిలీల అనంతరం పాఠశాలల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయనేది సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. తద్వారా ఏ పాఠశాలలోనైనా అదనపు ఉపాధ్యాయులు ఉంటే వారిని డిప్యూటేషన్‌పై ఖాళీలు ఉన్న చోట వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. అదే విధంగా పాఠశాలల్లో 10లక్షల మొక్క లు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. శ్రీకారం పథకం కింద గ్రామాల్లో దాతలను కలిసి పాఠశాల అభివృద్ధికి చర్యలు చేప ట్టాలని, తద్వారా ప్రధానోపాధ్యాయులు పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా మిగులుతారన్నారు. ఇప్పటికే పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి అయిం దని, ఎక్కడైనా పాఠ్యపుస్తకాల కొరత ఉంటే తెలియ జేయాలన్నారు. పాఠశాలల్లో 20శాతం పుస్తకాలు అందాల్సి ఉందని, ప్రధానంగా 7,8 తరగతుల్లో పాఠ్యపుస్తకాల కొరత అధి కంగా ఉందంటూ ప్రధానోపాధ్యాయులు డివిజనల్ విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువచ్చారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీవైఈవో రవిసాగర్

670 మంది స్కూల్ అసిస్టెంట్ల బదిలీ

నూజివీడు డివిజన్ పరిధిలో 670 మంది స్కూల్ అసిస్టెంట్‌ల బదిలీలు నిర్వహిం చిన ట్లు, నూజివీడు డివిజనల్ విద్యాశాఖ అధికారి రవిసాగర్ తెలిపారు. డివిజన్‌లోని మొత్తం 88 ఉన్నత పాఠశాలలకు 900 మంది స్కూల్ అసిస్టెంట్లు ఉండగా, 670 మంది అంతర్గతం గా బదిలీ అయ్యారని, డివిజన్ నుంచి 13 మంది ప్రధానోపాధ్యాయులు ఇతర డివిజన్ లకు బదిలీ కాగా ఇతర డివిజన్ నుంచి 13 మంది ప్రధానోపాధ్యాయులు బదిలీపై నూజి వీడు డివిజన్‌కు వచ్చారన్నారు. పోలవరం, నెమలి, కొండూరు, ఊటుకూరు జడ్పీ ఉన్నతపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

పెట్రోల్ బంకుల తనిఖీ

ముసునూరు : అవకతవకలకు పాల్పడే పెట్రోల్ బంకు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కె.బి.సీతారామ్ హెచ్చరించారు. చెక్కపల్లిలోని రెండు ఆయిల్ బంకులను గురువారం ఆయన తనిఖీ చేశారు. కొలతలను, నాణ్యతను ఆయన పరిశీలించారు. వినియోగదారుల నుండి ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. వీఆర్వో శోభన్‌కుమార్, ఆర్ఐ మరియన్న తదితరులు పాల్గొన్నారు.



పేదల సాగు భూములకు పట్టాలివ్వాలి

ముసునూరు : రమణక్కపేట గ్రామంలో ఎన్నో ఏళ్ళుగా పేదలు సాగుచేసుకుంటున్న అటవీ భూములకు వెంటనే పట్టాలివ్వాలని సీపీఐ (ఎంఎల్) పశ్చిమ కృష్ణా ఏరియా కార్యదర్శి దుర్గం పుల్లారావు మీఇంటికి మీ భూమి గ్రామసభలో గురువారం తహసీల్దార్ కు అర్జీ అందజేశారు. పుల్లారావు మాట్లాడుతూ ఫారెస్ట్-4 నోటిఫికేషన్‌ను పక్కన పెట్టి భూస్వాములకు, గ్రామంలోని పెత్తందారులకు అటవీ భూములకు పట్టాలు ఇస్తున్న రెవెన్యూ అధికారులు అదే భూములను ఎన్నో ఏళ్ళుగా సాగుచేస్తున్న పేద దళితులను రికార్డు చేయకుండా వారికి హక్కులు కల్పించకుండా వివక్షత చూపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రమణక్కపేట లో ఆర్ఎస్‌నంబర్ 1-1లో 522.66 ఎకరాలు, 4-33లో 490.64 ఎకరాలు కలిపి 1013.30 ఎకరాలు భూమి ఉండగా, కేవలం 549 ఎకరాలు మాత్రమే 1967లో ఫారెస్ట్-4 నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. 1950 నుంచి సాగులో వున్న పేదలు ఈ విషయం తెలియక సెటిల్‌మెంట్‌లో అధికారులకు చెప్పుకోలేకపోయారని ఆయన తహసీల్దార్‌కు వివరించారు. ఈ సర్వే నంబర్‌లో భూము లను ధనిక, భూస్వాములు ఆక్రమించి 100 ఎకరాలకు ఫారెస్ట్ అనుమతిలేకుండానే రెవె న్యూ అధికారులు పట్టాలు ఎలా మంజూరు చేశారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే సర్వే నంబర్ 1-1, 4-33, 229 -3 పై ఉన్న నోటిఫికేషన్ రద్దుచేసి 60 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటున్న పేద దళితులకు ఎంజామ్‌మెంట్ సర్వే నిర్వహించి, పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కె.బి సీతారామ్‌ను కోరారు. సమగ్రవిచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తమసీల్దార్ పేర్కొన్నారు. గ్రామసభలో రైతుల నుంచి 102 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు రంగు ఆంజనేయులు, టీడీపీ నాయకులు రంగు వెంకటేశ్వరరావు, బలివే ఆలయ ఈవో కె.నాగసురేష్ తదితరులు పాల్గొన్నారు.

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఐను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిన్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్లలో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బోరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్గీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాప్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం ఫాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వాటిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వాటిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్ఫరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయొడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) పొంపు డి) డిటర్జెంట్స్

సమాధానాలు		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర	- నక్షత్రం
న్యూప్యాలెస్	- నిన్నుకోరి
శ్రీకృష్ణ	- గౌతమ్‌నంద
వెంకట్రామా	- ఫిదా

నెలాఖరుకు నూతన భవనం పూర్తి

కమిషనర్ వెల్లడి

తిరువూరు : మునిసిపల్ నూతన కార్యాలయ భవనాన్ని ఈనెలాఖరుకు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ జి.రఘుకుమార్ తెలిపారు. నిరుపయోగంగా నూతన భవనం - నాలుగేళ్ళయినా పూర్తికాని నగర పంచాయతీ భవనం అంటూ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు ఈ భవనం వినియోగంలోకి తీసుకొచ్చే విషయమై చర్చించారు.

కార్యాలయంలో పబ్లిక్‌హెల్త్ ఏఈ వెంకటేశ్వర రావుతో కలిసి కాంట్రాక్టర్‌తో చర్చించారు. అనంతరం కమిషనర్ విలేకరులతో మాట్లాడుతూ నూతన భవనానికి ఇప్పటి వరకు రూ.44 లక్షలు ఖర్చుచెయ్యటం జరిగిందన్నారు. ప్రసుత్తం భవనం తలుపులు, టైల్స్ ఏర్పాటుకు మరో రూ.5లక్షలు కేటాయించటం జరిగిందన్నారు. పనులు పూర్తి చేసి ఈనెలాఖరుకు భవనం వినియోగంలోకి వచ్చేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో నూతన కార్యాలయంలో పనులు నిర్వహిస్తామన్నారు. పట్టణ ప్రధాన రహదారిలోని డివైడర్‌పై పూర్తిస్థాయిలో వీధిలైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటుగా పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సీఎల్‌ఎఫ్ విద్యుత్ బల్బులు ఏర్పాటు చేస్తామన్నారు.


భవన నిర్మాణం విషయమై చర్చిస్తున్న అధికారులు


పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు

పట్టణంలోని పాత తిరువూరు 13వ వార్డులో, సుందరయ్య కాలనీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కచ్చా డ్రెయిన్లు తీయించడంతో పాటు దోమలమందు పిచికారీ చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, కమిషనర్ జి.రఘుకుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, యండ్రాతి మాధవి, బల్లిపర రమేష్ పర్యవేక్షించారు. ఆయా పంచాయతీలలోని అన్నివార్డుల్లో దోమలమందు పిచికారి చేయించడంతో పాటు పరసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు పలు సూచనలు చేశారు.


ఇ-పాస్‌పుస్తకం అందిస్తున్న తహసీల్దార్ తదితరులు

రైతుల సమస్యల సత్వర పరిష్కారం

తిరువూరు : రైతుల సమస్యలు సత్వర పరిష్కారం కోసం మీఇంటికి-మీభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆంజనేయపురం, రోలుపడి పంచాయతీలలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్‌లో పేర్లు మార్పులు, భూమి సరిహద్దు సమస్యలు పరిష్కరించుకునేందుకు రెవెన్యూగ్రామ సభలు ఉపయోగపడతాయన్నారు. రైతుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. చిన్నచిన్న సమస్యల్ని సభలోనే పరిష్కరించారు. సభల్లో ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు మామిడి కుటుంబరావు, కిలారు రమేష్, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయ బిందు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

తిరువూరు: విద్యార్థుల సమస్యలు పరిష్కారం డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ పట్టణంలో విజయవంతమయ్యింది. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు పూర్తి బంద్ పాటించాయి. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి చెరుకు సత్యనారాయణ మాట్లాడుతూ ఉపకార వేతనాలు వెంటనే విడుదల చెయ్యాలని, హాస్టళ్ల మూసివేత నిర్ణయం విరమించాలని డిమాండ్ చేశాడు. ఎస్ఎఫ్ఐ నాయకులు నాగేశ్వరరావు, లోహిత్, ఖదీర్, రామ్‌భవన్, మోహన్‌కృష్ణ, వెంకటేశ్వరరావులు పర్యవేక్షించారు.

శంకరంబాడి సుందరాచారికి ఘననివాళి

తిరువూరు : మా తెలుగుతల్లికి మల్లెపూదండ గీత రచయిత శంకరంబాడి సుందరాచారి 103వ జయంతిని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. గానుగపాడు మండల పరిషత్ పాఠశాలలో ఆంగ్లభాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సుందరాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సంఘ కన్వీనర్ యం.రాంప్రదీప్, హెచ్‌యం.శేషంరాజు మాట్లాడుతూ తెలుగువారి ఔన్నత్యానికి మా తెలుగుతల్లి గీతం దర్పణం పడుతుందన్నారు. విద్యార్థులకు నీతికథల పోటీ నిర్వహించారు. ఉపాధ్యాయులు డి.రాంబాబు, తిరుమలయ్య, విజయభాస్కర్, బాజీ, తదితరులు పాల్గొన్నారు.


బదిలీపై వెళ్ళిన అనిల్ కుమార్‌ను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

పీఆర్టీయూ అడ్‌హాక్ కమిటీ ఎన్నిక

ఎ.కొండూరు : మండల పీఆర్టీయూ అడ్‌హాక్ కమిటీ ఎంపిక రాష్ట్ర కార్యదర్శి రాజకుమార్ ఆధ్వర్యంలో గురవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా బి.సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా డి.కనకరాజు ఎన్నికయ్యారు. అనంతరం రేపూడితండా పాఠశాలలో సుదీర్ఘకాలం పని చేసి బదిలీపై వెళ్ళిన మండల పీఆర్టీయూ కార్యదర్శి అనిల్‌కుమార్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంఈవో ఎం రాజశేఖర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం, ప్రజల మన్ననలు పొందుతారని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సులభతర విద్యా బోధన అవశ్యం

ఎ.కొండూరు : కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాల ఉపాధ్యాయులకు గురువారం శిక్షణ నిర్వహించారు. గుంటుపల్లి, నందిగామ రిసోర్స్ పర్సన్లు, సైన్స్ విభాగ రిసోర్స్ పర్సన్లు డేవిడ్‌సన్, జయలక్ష్మి శిక్షణ ఇచ్చారు. సులభతర బోధనపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పని చేసి మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. జీసీడీవో రవికుమార్, ఎంఈవో రాజశేఖర్, ఎన్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.


ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాసరెడ్డిలను సత్కరిస్తున్న అనుముల్లంక గ్రామస్థులు

ఉపాధ్యాయులకు అనుముల్లంక గ్రామస్థుల సత్కారం

అనుముల్లంక-గంపలగూడెం: అనుముల్లంక ప్రభుత్వ యూపీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ గంపలగూడెం బదిలీపై వెళ్ళిన చిల్లపల్లి రమేష్, జొన్నవరపు శ్రీనివాసరెడ్డిలను అనుముల్లంక గ్రామస్థులు గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. టీడీపీ నేత గౌరసాని రంగారెడ్డి మాట్లాడుతూ, విద్యాబోధనలో తనదైన శైలిని రమేష్ ప్రదర్శించారన్నారు. సన్మాన గ్రహీత రమేష్ తనకు జరిగిన సన్మానానికి గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు మిరియాల రుక్మిణి, పి.నాగేశ్వరరావు, భీమవరపు రఘురామరెడ్డి, మంపాటి వెంకటరెడ్డి, నాగారపు శ్రీనివాసరావు, గాదె వేణుగోపాలరెడ్డి, గాదె కోటిరెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ భూమిలో 103 అర్జీలు

గంపలగూడెం : రైతుల సమస్యలు పరిష్కరించేందుకే మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకట కృష్ణారావు అన్నారు. పెదకొమెర, పెనుగొలను గ్రామాల్లో గురువారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను నిర్వహించారు. తమ భూములను ఆన్‌లైన్ చేయించుకుంటే ప్రభుత్వం అందిస్తున్న పలు సబ్సిడీ పథకాలకు అర్హులు అవుతారన్నారు. ప్రభుత్వ భూములు, దేవాలయ, అటవీ భూములకు సంబంధించిన సమాచారం గ్రామసభల్లో తెలుసుకోవచ్చన్నారు. మొత్తం 103 ఫిర్యాదులు అందగా అందులో పెదకొమెరలో 28, పెనుగొలనులో 75 అందజేశారు. తహసీల్దార్ ప్రసన్నలక్ష్మి, సర్పంచులు రాజ్యలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తిరువూరు : వామకుంట్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పథకాల అమలు - తీరుతెన్నులు అంశంపై పోటీలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం. వాకా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయురాలు పద్మ పోటీలు పర్యవేక్షించారు.



ఉపాధ్యాయుడికి సత్కారం

తిరువూరు: పట్టణంలోని ఇందిరాకాలనీ మండల పరిషత్ పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయుడు బి.ప్రవీణ్‌కుమార్‌ను గురువారం విద్యార్థులు సత్కరించారు. ఎంఈవో రామకృష్ణ , ఉపాధ్యాయులు శేషగిరి, శాంతి పాల్గొన్నారు. వావిలాల శివారు రాజుగూడెం హరిజనవాడ మండల పరిషత్ స్కూల్‌ను ఎంఈవో సిహెచ్ రామకృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. స్కూల్ రికార్డులు, విద్యార్థుల హాజరుపట్టి, మధ్యాహ్నభోజనం అమలు తీరును పరిశీలించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

గొల్లమందలలో మీ ఇంటికి మీ భూమి

ఎ.కొండూరు : రైతుల సమస్యల పరిష్కరించడానికి మీ ఇంటికి మీ భూమి గ్రామసభలు ఉపయోగపడతాయని ఎంపీపీ వాసం మునియ్య అన్నారు. గొల్లమందలలో గురువారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలనుంచి అర్జీలు స్వీకరించి అవగాహన కల్పించారు. అనంతరం ఇటీవల కొత్తగా మంజూరైన వారికి ఇ-పాస్‌బుక్‌లను అందజేశారు. పీఆర్ఏఈ టి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్, గ్రామ సర్పంచి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.